ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 9 : సంచిక 75 | విజయవాడ, సెప్టెంబరు 15, 1968 ఆదివారం | 8 పేజీలు : 15 పైసలు

File Copy
Dept. of Information & Public Relations

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా తు.పై.	పోస్టు ద్వారా తు.పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

దేశంలో దుర్భిక్షం పునరావృత్తం కాకుండా నిరోధానికి చర్యలు

కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం తీవ్రంగా యోచిస్తున్నట్టు శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

ఉత్తరప్రదేశ్‌లోని క్షామ ప్రాంతాలలో ప్రధాని పర్యటన ప్రారంభం

అలహాబాద్, సెప్టెంబర్ 14 —

దేశంలో దుర్భిక్ష పరిస్థితులు పునరావృత్తం కాకుండా ఏ విధంగా నిరోధించాలన్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు వెల్లడించారు

భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడకు వచ్చారు.

దుర్భిక్షానికి గురైన జకౌసార్ ప్రాంతంలోని కౌంత్రిగామంలో బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని ఈ విషయాన్ని వెల్లడించారు.

బామ్‌రేలి విమానాశ్రయం వద్ద ప్రధాని శ్రీమతి గాంధికి ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ, పలువురు కాంగ్రెసు కార్యకర్తలు ఘనంగా స్వాగతం చెప్పారు.

కేంద్ర ఇగిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు కూడా ప్రధాని వెంట వున్నారు.

విమానాశ్రయం నుంచి నేరుగా ప్రధాని శ్రీమతి గాంధి దుర్భిక్ష పరిస్థితులకు గురైన గ్రామాలకి వెళ్ళారు సగటులో విన్న అంతా వర్షాకాల వాతావరణం ఏర్పడినప్పటికి నేడు ప్రధాని వచ్చే సమయానికి మార్చిలు దాగా ప్రకాశిస్తున్నాడు.

దుర్భిక్షానికి గురైన రైతులనుద్దేశించి ప్రధాని శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలు గడిచినప్పటికి కూడా, వ్యవసాయానికి వర్షాలపై ఆధారపడవలసి రావడం మిక్కిలి శోచనీయమైన విషయమని అన్నారు.

దేశంలోని కొన్ని భాగాలలో విపరీతంగా వర్షాలురిసి వరదలువస్తే మరికొన్ని ప్రాంతాలలో అనావృష్టివల్ల దుర్భిక్ష పరిస్థితులేర్పడుతున్నట్టు ప్రధాని వివరించారు.

ప్రకృతి వైపరీత్యాలను విరోధించి, ప్రజలకు ఇతోధిక సౌకర్యాలు సమకూర్చాలని అమె అన్నారు.

ప్రతా సంక్షేమం విస్తృతం ప్రకృతి వైపరీత్యాలను దుర్భిక్షం, వరదలను ఎదుర్కొనడానికి చర్యలు గైకొనాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ప్రధాని తెలిపారు.

వెనుకబడిన ప్రాంతాలలోని ప్రజలు ముందుకు వచ్చి, అభివృద్ధి కార్యక్రమంలో ప్రభుత్వానికి తోడ్పడాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ఆర్థికాభివృద్ధి విషయంలో కొన్ని ప్రాంతాల ప్రజల పట్ల వివక్ష చూపడం జరగబోదని ప్రధాని స్పష్టం చేశారు.

దుర్భిక్ష ప్రాంతాలలో ప్రజలకు సహాయం

దుర్భిక్షానికి గురైన ప్రాంతం ప్రజలకు ఉపాధి కల్పించడంతోపాటు, వ్యవసాయాభివృద్ధికి కూడా కొన్ని పథకాలను ప్రభుత్వం రూపొందిస్తున్నట్టు ప్రధాని హామీ ఇచ్చారు.

అస్సాం గిరిజన నాయకుల ఉద్యమం నిరవధికంగా వాయిదా

షిల్లాంగ్, సెప్టెంబర్ 14—

ప్రత్యేక గిరిజన రాష్ట్రంకోసం గత పదవ తేదీన తాము ప్రారంభించిన అహింసాయుత ప్రత్యక్ష చర్య ఉద్యమాన్ని నిరవధికంగా వాయిదా వేయాలని అఖిలపక్ష గిరిజన నాయకుల సభ నిర్ణయించింది.

అస్సాం పునర్వ్యవస్థీకరణపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం గైకొన్న దృష్ట్యా, మంగళవారంనాడు మాత్రమే తమ అహింసాయుత ప్రత్యక్ష చర్య ఉద్యమాన్ని సాగించి, బుధవారంనుంచి మూడు రోజుల పాటు తాత్కాలికంగా అఖిలపక్ష గిరిజన నాయకుల సభ వాయిదా వేసింది.

కొత్త రాష్ట్రం ఏర్పాటును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం సూచించిన పథకాన్ని అంగీకరించడమా లేక తిరస్కరించడమా అన్న విషయమై అఖిలపక్ష గిరిజన నాయకుల సభ నాయకత్వం తుది నిర్ణయం గైకొనేంతవరకు తమ ఉద్యమాన్ని విరమిస్తున్నట్టు పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

దేవునిపై హర్తాళ్

హైదరాబాద్, సెప్టెంబరు 14—

దేవునిపై హర్తాళ్ జరపడానికి ప్రజలు సిద్ధంకావాలని మంత్రిగారు అన్నారు.

మన రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు సృష్టించిన ఆ భగవంతునిపై నినేగాని ప్రభుత్వంపై మాత్రం హర్తాళ్ జరుపరాదని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు వివరించారు.

గత రాత్రి అంబర్ పేట సమీపంలోని కృష్ణనగర్‌లో ఒక కమ్యూనిటి హాలును ప్రారంభిస్తూ ఆయన అలా అన్నారు.

ఆకలి సమ్మెలకు, ఆకలి యాత్రలకు, అవసరంలేదని, కారణం ప్రజలకు ఆహార ధాన్యాలను సప్లయి చేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని శ్రీ రాజు పేర్కొన్నారు.

లోకంతీరు

"దిగులు పడకు! వచ్చే ఏడు సారస్వత బహుమతి నీకొస్తుందిలే! నువ్వు బట్టల పద్దు, కిరాణా కొట్టు పద్దు చక్కగా రాస్తావుగా?"

శ్రీ అన్నాదురైకి శస్త్రచికిత్స

సోమవారంనాడు జరగగలదని డాక్టర్ మిల్లర్ ప్రకటన

మద్రాసు సెప్టెంబర్ 14— మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురైకి గొంతులో కాన్సర్‌కు వచ్చే సోమవారం (16 వ తేదీ) ఉదయం నిర్ణీత కార్యక్రమం ప్రకారం శస్త్ర చికిత్స జరుగుతుంది.

శ్రీ అన్నాదురైకు ఇప్పటికే శస్త్రచికిత్స చేయడం జరిగిందని నేటి ఉదయం ఎనిమిది గంటలకు ఆలిండియా రేడియో ప్రసారం చేసిన వార్త నిజం కాదని, న్యూయార్క్‌లోని మెమోరియల్ అనుపత్రికి చెందిన డాక్టర్ మిల్లర్ నుంచి అందిన సమాచారం బట్టి తెలుస్తున్నది. శ్రీ అన్నాదురైకి డాక్టర్ మిల్లర్ శస్త్ర చికిత్సను నిర్వహించనున్నారు.

మెమోరియల్ అనుపత్రిలోని ఆపరేషన్ థియేటర్‌లో విన్న శ్రీ అన్నాదురై ఆరోగ్య విషయమై కొన్ని పరీక్షలు జరిపారు.

ఆ పరీక్షల నివేదిక ప్రకారం శ్రీ అన్నాదురైకి క్యాన్సర్ గొంతులో మాత్రమే వున్నదని, శరీరంలోని ఇతర భాగాలకు ఇంకా వ్యాపించలేదని తెలుస్తున్నది ఇది చాల "హర్షదాయకమైన" విషయంగా డాక్టర్ మిల్లర్ తెలిపారు.

శ్రీ కరుణానిధి ప్రకటన

శ్రీ అన్నాదురై ఆరోగ్య పరిస్థితి బాగా సంతృప్తి కరంగా వున్నట్టు తమకు సమాచారం అందినదని మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కరుణానిధి తెలిపారు, సోమవారంనాడు శస్త్రచికిత్స జరగగలదని చెప్పారు.

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు విదేశ పర్యటన

అక్టోబర్ 22న పోలెండ్ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 —ఇండియా మరికొన్ని నౌకలను కొనుగోలు చేయడానికి ఋణం పొందడానికిగల అవకాశం గురించి పరిశీలించడానికి కేంద్ర రవాణా, నౌకా వాణిజ్య శాఖ మంత్రి అక్టోబర్ 22 నుంచి మూడు వారాలపాటు పోలెండ్, డుమేనియాలో పర్యటిస్తారు.

డాక్టర్ రావు పోలెండ్‌లో ఎనిమిది రోజులు, డుమేనియాలో ఏడు రోజులు వుంటారు. స్వదేశం తిరిగి వస్తూ మాస్కోలో రెండు రోజులు గడుపుతారు.

రాష్ట్రంలో చిన్న తరహా రేవుల అభివృద్ధికి చర్యలు

సత్వరం కేంద్రం చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 15—

చిన్న తరహా ఓడరేవుల అభివృద్ధి, అంతరాష్ట్రీయ పవర్ గ్రిడ్‌ల ఏర్పాటు కేంద్రం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు

దారియ అభివృద్ధి మండలి సమావేశంలోను, కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలోను పాల్గొన్న తరువాత ముఖ్యమంత్రి నేటి మధ్యాహ్నం ఢిల్లీనుంచి ఇక్కడకు తిరిగి వచ్చారు.

నాల్గవ ప్రణాళికకు మార్గదర్శిక సూత్రాలను తయారు చేసేందుకు కాంగ్రెస్ కార్యవర్గం ఉపసంఘాన్ని నియమించిందని ఆయన ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పాడు. ప్రాంతీయ అసమానతలు తొలగింపుకు, అభివృద్ధిచెందని రాష్ట్రాలలో ఎక్కువ ప్రాజెక్టులు ఏర్పాటుచేసే స్థలాలు నిర్ణయించడం. నూతనపరిశ్రమల ఏర్పాటుకు సౌకర్యాలుకల్గించేసమస్య, లైసెన్సింగ్‌విధానం, ఆర్థిక విధానంకు సంబంధించి అసూత్రాలు ఉంటాయి.

వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, పేదరాల విధానం, వనరుల విషయంలో స్పష్టమైన విధానం ఉండాలని కార్యవర్గ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ విషయాలన్నీ దేశంలో అసు గట్టిగా కోరినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

ఉపసంఘంలో ప్రధానమంత్రి ఉపప్రధాన మంత్రి కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్యమంత్రులందరు, అందుకు సంబంధించిన కేంద్ర మంత్రులు ఉన్నారు. ఉపసంఘం అక్టోబరు నెలలో సమావేశం అవుతుంది.

కేబుల్ ఫ్యాక్టరీ సమస్య

హైదరాబాద్‌లో కేంద్రప్రభుత్వం నిర్మిస్తున్న కేబుల్ ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమంలో ఆలస్యం జరిగినందుకు ఆయన నిరసన తెలియజేశారు. శ్రీ డి. సంజీవయ్య కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రిగా ఉండగా ఈ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఆ ఫ్యాక్టరీ నిర్మాణక్రమం విషయంలో

(మిగతా 7 వ పేజీలో)

రైళ్ళ రాకపోకలను నిరోధిస్తే తీవ్ర శిక్షలు

ఉద్యోగులు సమ్మె చేయనున్న దృష్ట్యా కేంద్రంచే కొత్తగా మరొక ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14—

రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగించడానికి జరిపే అన్ని చర్యలు శిక్షార్హమైనవిగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు మరొక ఆర్డినెన్సును జారీచేస్తున్నది.

భారతీయ రైల్వేల చట్టం సవరణకు ఈ ఆర్డినెన్సు ఉద్దేశింపబడింది. కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఈనెల 19 వ తేదీన సమ్మె చేయనున్న దృష్ట్యా, అత్యావశ్యక సర్వీసుల నిర్వహణకు ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నది.

విన్న జారీచేసిన ఆర్డినెన్సు కేవలం ఉద్యోగులు సమ్మె చేయడాన్ని నిషేధించడానికి మాత్రమే ఉద్దేశింపబడింది. రైళ్ళ రాకపోకల నిరోధానికి యత్నిస్తే గైకొనవలసిన చర్యలను ఆ ఆర్డినెన్సులో వివరించలేదు.

కొత్త ఆర్డినెన్సు ఈ లోటును భర్తీ చేస్తుంది. రైళ్ల రాకపోకల నిలిపివేతకు యత్నించడం శిక్షార్హమైన నేరంగా చేయడానికి ఈ ఆర్డినెన్సు అవకాశం కల్పిస్తుంది.

ఈ ఆర్డినెన్సును జారీచేయడానికి మంత్రివర్గ అంతరంగిక వ్యవహారాల సంఘం ఇప్పటికే సమ్మతించినట్టు తెలుస్తున్నది.

కాశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా కాంగ్రెసు అభ్యర్థి ఎన్నిక

శ్రీనగర్, సెప్టెంబర్ 14— జమ్మూ, కాశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా కాంగ్రెసు అభ్యర్థి వ్యాఖ్యాసంసుద్దీన్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆయన కాశ్మీర్ మాజీ ప్రధాని కూడా మరో అభ్యర్థి ఎవరూ లేనందువల్ల శ్రీ షంసుద్దీన్ నోటిటీటులో ఎన్నికైనట్టు ప్రకటించారు.

శ్రీ షంసుద్దీన్ పేరును ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ ప్రతిపాదించగా, రవాణా, ఎక్సైజ్ వర్క్సుమంత్రి శ్రీ రంజిత్ సింగ్ జన్వార్ బలపరిచారు.

ఎన్నికైన తర్వాత స్పీకర్ స్థానంవద్దకు శ్రీ షంసుద్దీన్‌ను శ్రీ జి. ఎం. సాదిక్, జనసంఘం నాయకుడు శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రాలు తీసుకొని వెళ్ళారు.

ఇథియోపియాలో భారత రాయబారిగా నియమితులైన శ్రీ ఓ. వి. అలగేశన్ 12వ తేదీన ఢిల్లీలో ప్రధాన ఇందిరాగాంధితో చర్చలు జరిపారు.







ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు,
కావలి (పోస్టు), నెల్లూరు జిల్లా.
Recognised By the Govt. of A. P.
మెకానికల్, మరియు క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లు కోర్సులకు ప్రవేశ దరఖాస్తులు.
(1) మోటారు మెకానిజం: 1 సం॥ (2) వీవింగు (హ్యాండ్‌లూమ్): 1 సం॥
విద్యార్హతలు: 3 వ ఫారము ప్యాసు అయివుండవలెను. హాస్టల్ సౌకర్యము కలదు. అప్లికేషన్, ప్రాస్పెక్టసు కావలసినవారు 4"×9" కవరుకు 0.20 పై. అంటించి సొంత చిరునామా వ్రాసి పంపవలెను. దరఖాస్తులకు ఆఖరు తేదీ 28-9-68 వరకు పొడిగించడమైనది.
యస్. కృష్ణమూర్తి, కరస్పాండెంటు.

విద్యా పథకాలకు లోడ్పడడంద్వారా
ఈ మహత్తర కృషిలో పాల్గొనండి!
ఉస్మానియా యూనివర్శిటీ
స్వర్ణోత్సవాలు
1968 అక్టోబర్ 5 నుంచి 11 వ తేదీ వరకు
కార్యాలయాలు:
ఆర్ట్స్ కాలేజీ, యూనివర్శిటి కాంపస్, హైదరాబాద్.
ఎగ్జిబిషన్ గ్రౌండ్, ముకరంజాహి రోడ్డు, హైదరాబాద్.



యావత్ భారతదేశం పొగడుచున్న పనామా

ఎంతో నాణ్యమైన సిగరెట్టు!
తృప్తికరమైన రుచి సువాసనగల
బంగారు రంగు వర్జినియా
పొగాకుతో నిండినది
యావద్భారత ప్రియమైనదే
మీ ప్రియమైనది కాదా?

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమ పెద్ద స్వదేశీయ సంస్థ.

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

సమ్మె నిర్ణయం

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు మరొక నాలుగు రోజులే వ్యవధి. సమ్మెను నిషేధిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సు జారీచేసింది. అయినా, సమ్మె జరుగుతుందని ఉద్యోగుల నాయకులు ప్రకటించారు.

లాంఛనప్రాయంగా ఒక రోజు మాత్రమే చేస్తున్నదైనా, ఈ సమ్మె మొత్తం ప్రభుత్వ కార్యకలాపాలన్నిటిని స్తంభింపజేస్తుంది అందుచేత, అది ప్రజలకు తీవ్రంగా ఆందోళన కలిగించగల విషయం.

ఉద్యోగుల ప్రతిధునిలతో హోం మంత్రి శ్రీ చావన్ జరిపిన చర్చలు విఫలమైనాయి ఇది దురదృష్టకరం. ఉద్యోగుల కోర్కెలలో ప్రధానమైనవి. రెండున్నాయి ఒకటి కరవు భత్యాన్ని మూలవేతనంతో కలిపి వేయాలన్నది దీన్ని అవసరమైతే మధ్యవర్తిత్వానికి నివేదించడానికి చావన్ అంగీకరించారు. రెండవది - అవసరాలకు అనుగుణమైన వేతనాలివ్వాలన్నది ఇదే చర్చల ప్రతిష్టంభనకు దారితీసింది దీన్ని కూడామధ్యవర్తిత్వానికి నివేదించాలని ఉద్యోగులు కోరుతున్నారు. కాని, శ్రీ చావన్ ఈ కోర్కెను తిరస్కరించారు

కనీసపు వేతనం నిత్యజీవితావసరాలకు అనుగుణంగా వుండాలన్న కోర్కె న్యాయమేనని ప్రభుత్వం అంగీకరించింది అయితే న్యాయమైన ప్రతి కోర్కెను నెరవేర్చడం సాధ్యమా? కేంద్ర ప్రభుత్వోద్యోగులకు అవసరాల ప్రాతిపదికపై జీతాన్ని నిర్ణయిస్తే ఏడాదికి అదనంగా రెండువందల కోట్ల రూపాయల వ్యయం కాగలదని ఒక అంచనా ఇంత ధనాన్ని ప్రభుత్వం ఎక్కడినుంచి తెస్తుంది? అదనపు పన్నులు వేయాలి వీటిని సమాజం భరించగల స్థితిలో వున్నదా? లేకపోతే కృత్రిమంగా ధనాన్ని సృష్టించాలి. దీనివల్ల తిరిగి ధరలు పెరిగి జీతాలపెంపుదల వృథా అయిపోదా? అదీ కాకపోతే అభివృద్ధి పథకాలను విరమించుకుని ఆ ధనాన్ని ఉద్యోగుల కివ్వాలి. ఈ మూడు పద్ధతులతో దేన్ని అనుసరించినా, ఉద్యోగులు సుఖపడడం మాట అనుమానాస్పదమే కాక, వారి పేరుతో అన్ని వర్గాల ప్రజానీకాన్ని బాధ పెట్టడమే కాదా?

మరొకటి కూడా గమనించాలి; అవసరాలకు తగినజీతం సమస్య కేంద్ర ఉద్యోగులది మాత్రమే కాదు అది జాతీయ సమస్య మొత్తం కార్మికలోకం దృష్టినుంచి పరిశీలించాలి. లేకపోతే అవ్యవస్థ ఏర్పడుతుంది. కేంద్ర ఉద్యోగులకు ఈ సూత్రాన్ని వర్తింపజేయగానే, ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలనుంచి, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నుంచి, స్థానిక సంస్థల ఉద్యోగులనుంచి ఇదే కోర్కెపై ఆందోళన బయలుదేరుతుంది ఆ తర్వాత ప్రయివేట్ రంగానికి చెందిన ఉద్యోగి వర్గాలనుంచి ఆందోళన వస్తుంది అందుచేత దానికొక జాతీయ ప్రాతిపదికను నిర్ణయించాలి ప్రస్తుతం ఈ సమస్యను నేషనల్ లేబర్ కమిషన్ పరిశీలిస్తున్నది దాని నివేదిక వచ్చే సంవత్సరారంభంలో వెలువడుతుంది దాన్ని సానుభూతితో పరిశీలించగలమని అంతవరకు ఈ కోర్కెను వాయిదా వేయవలసిందని శ్రీ చావన్ విజ్ఞప్తి చేశారు కాని, కేంద్ర ఉద్యోగులు దాన్ని తిరస్కరించి, అవసరాలకు తగిన జీతాన్ని, తమకు మాత్రమే నిర్ణయించాలని పట్టుపట్టారు ఇది అనుచితమై ఖరీ అనడంలో సందేహంలేదు

అయితే, ఇందులో ప్రభుత్వం దోషం లేదనడానికి వీలులేదు, ధరలను అదుపు చేయడంలో అది పూర్తిగా విఫలమైంది కనుకనే ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలను పెంచాలని ఆందోళనలు తీవ్రమౌతున్నాయి ఈ కారణం చేతనే ఉద్యోగుల కోర్కెలు న్యాయమైనవి కావని అనడానికి ఎవ్వరు సాహసించలేకపోతున్నారు కాని, అధిక ధరలను ఎదుర్కొనడానికి జీతాల హెచ్చింపు మార్గంకాదు దాని వల్ల సమస్య పరిష్కారం కాదు, ఉద్యోగులు కాని, ఇతర కార్మిక వర్గాలుకాని ఆందోళన చేయవలసింది జీతాల హెచ్చింపు కోసంకాదు; ప్రభుత్వం ధరలను అదుపుచేయడానికి సమర్థమైన చర్యలు గైకొనాలని అట్టి ఆందోళనే దేశ ప్రయోజనాలకు అనుగుణమైనది కాగలదు. ఏమైనా మొత్తం జాతిజీవితాన్ని స్తంభింపజేయగల సమ్మెను వారించడానికి ప్రభుత్వం, ఉద్యోగులు వచ్చే నాలుగురోజులలో మరొక ప్రయత్నం చేయాలి

19న సమ్మెకు కేంద్రం ఉద్యోగుల దృఢనిశ్చయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14— సమ్మెలను నిషేధిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సు జారీచేసినప్పటికి, 19 వ తేదీన సమ్మెలో పాల్గొనాలని పెక్కు రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల నిర్ణయించారు.

ప్రభుత్వ వైఖరిపట్ల ఉద్యోగులు తీవ్ర విరసన వ్యక్తం చేశారు.

శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14—"వార్తా వ్యతిరేక ఉద్యోగులకు సంబంధించిన వేజ్ బోర్డు చేసిన సిఫారసులను అమలు చేయడానికి ఆర్డినెన్సును జారీ చేయలేని ప్రభుత్వం 19న కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను అణచివేయడానికి సిగ్గు, లజ్జా లేకుండా ఈ ఆర్డినెన్సును జారీ చేసినద"ని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కేరళ యునైటెడ్ ఫ్రంట్ సమన్వయ కమిటీ కన్వీనర్ విమర్శ

అత్యవసర సర్వీసులలో సమ్మెలను నిషేధిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు ఉద్యోగుల ప్రజాస్వామిక హక్కులనే "పవర్" వంటిదని కేరళ యునైటెడ్ ఫ్రంట్ సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ అయ్యోడన్ రాఘవన్ నిన్న తీవ్రంగా విమర్శించారు.

"బాధ్యతాయుతమైన ఆందోళన" హక్కును నిషేధవు టుత్త్వంద్వారాగాని, లేదా ఇతర విధానాలద్వారాగాని అణచివేయ జాలరని శ్రీ రాఘవన్ స్పష్టంచేశారు.

"బ్లాక్ లెజిస్లేషన్"గా శ్రీ చంద్రశేఖరన్ వ్యాఖ్య

కొట్టాయం, సెప్టెంబర్ 14 — రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు "బ్లాక్ లెజిస్లేషన్"గా పార్లమెంటు సభ్యులు, కేరళ ఎస్. ఎస్. పి. చైర్మన్ శ్రీ కె. చంద్రశేఖరన్ నిన్న ఒక ప్రకటనలో విమర్శించారు.

అవసర ప్రాతిపదికపై వేతనం వుండాలన్న కేంద్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెను కనీసం ఒక పే కమిషన్ నియామకం ద్వారానైనా పరిష్కారానికి ప్రభుత్వం యత్నించాలని శ్రీ చంద్రశేఖరన్ సూచించారు.

హైదరాబాద్‌లో ఉద్యోగుల ప్రదర్శనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 14— జంటనగరాలలోని కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిన్న ప్రదర్శనలు జరిపారు. 19 వ సమ్మెలో పాల్గొనాలన్న దృఢ నిశ్చయాన్ని వారు పునరుద్ఘాటించారు.

తరువాత జరిగిన బహిరంగ సభలలో పలువురు నాయకులు ప్రసంగించారు. తమ తమ ఆఫీసుల ఎదుట 17వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు జరపవలసిందిగా ఉద్యోగులకు వారు విజ్ఞప్తిచేశారు.

వేతనాల సవరణకుగాని, మొత్తం సమస్యను మధ్యవర్తిత్వానికి నివేదించడానికి గాని కేంద్రప్రభుత్వం విరాకరించినందున, ఉద్యోగులకు సమ్మె చేయడంకంటె వేరే గత్యంతరం లేదని వారు పునరుద్ఘాటించారు

వివిధ కేంద్ర ప్రభుత్వం ఆఫీసులలో పనిచేస్తున్న ఉద్యోగులు నిన్న ఊరేగింపు జరిపారు.

కలకత్తాలో ఆరు యూనియన్‌లచే సమ్మె నోటీసు

కలకత్తా, సెప్టెంబర్ 14— తమ కోర్కెల సాధన నిమిత్తం 19 వ తేదీన సమ్మె చేయనున్నట్టు తెలియజేస్తూ ఆరు యూనియన్‌లు, ఆఫీసియేటింగ్ నిన్న ఇక్కడ అధికారులకు నోటీసుఅందజేశాయి.

అహమ్మదాబాద్‌లో కేంద్రంఉద్యోగులచే ఊరేగింపు

అహమ్మదాబాద్, సెప్టెంబరు 14 — అహమ్మదాబాద్‌లో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిన్న సాయంత్రం మైలు పొడవు ఊరేగింపును జరిపారు. 19వ తేదీన తాము చేయనున్న సమ్మెకు అనుకూం వినాదాలను ఉద్యోగులు చేశారు.

ముఖ్యమైన వీధులలో ఊరేగింపు జరిపిన తరువాత ఉద్యోగులందరూ బహిరంగ సభ జరిపారు. పలువురు ట్రేడ్ యూనియన్ నాయకులు ఈసభలో ప్రసంగించారు.

తంతి, తపాలా శాఖ, రైల్వే మెయిల్ సర్వీసు. సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్. ఇన్‌కంటాక్సు. ఇతర కేంద్ర ప్రభుత్వ ఆఫీసులకు చెందిన ఉద్యోగులు ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు.

పాట్నాలో

పాట్నా, సెప్టెంబర్ 14— అవసరప్రాతిపదికపై జీతం వుండాలని, మూలవేతనంతో కరవుభత్యం విలీనం చేయాలని కోరుతూ పాట్నాలోని కేంద్ర ప్రభుత్వం ఆఫీసులలో పని చేస్తున్న ఉద్యోగులు నిన్న పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు.

19 వ తేదీన సమ్మెలో పాల్గొననున్నట్టు వారు ప్రకటించారు.

భోపాల్‌లో

భోపాల్, సెప్టెంబర్ 14— భోపాల్‌లో కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిన్న తమ కోర్కెల సాధన నిమిత్తం నగర వీధులలో ఊరేగింపు జరిపారు.

తరువాత జరిగిన బహిరంగ సభలో పలువురు ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రసంగించారు. 19 న సమ్మెలో పాల్గొనగలమని ఉద్యోగులు ప్రకటించారు.

19 న సమ్మెకు లక్నోలో పదివేల మంది ఉద్యోగుల నిర్ణయం

లక్నో, సెప్టెంబర్ 14— కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సుమారు 10 వేల మంది ఉద్యోగులు నిన్న సాయంత్రం ఇక్కడ బహిరంగసభ జరిపి, 19 వ తేదీన సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించారు.

ఈ సభలో బీహార్ మాజీ కార్మిక మంత్రి శ్రీ బిస్వానాథ్‌సింగ్ (పి. ఎస్. పి.) ప్రసంగిస్తూ, సమయం మించిపోకముందే ఉద్యోగుల కోర్కెలను ఆమోదించవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

భువనేశ్వర్‌లో ఉద్యోగుల ప్రదర్శనలు

భువనేశ్వర్, సెప్టెంబరు 14— రాష్ట్ర రాజధానిలో కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిన్న ఇక్కడ ప్రదర్శనలు జరిపారు. నగర వీధులలో పెద్దఎత్తున ఊరేగింపులు జరిపారు.

19న సమ్మె చేయడానికి తాము నిర్ణయించుకున్నట్టు ఉద్యోగులు పునరుద్ఘాటించారు.

కేంద్రం ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం ఛైర్మన్ ప్రకటన

బొంబాయి, సెప్టెంబర్ 14— సమ్మెలను నిషేధిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సును జారీ చేసినప్పటికి బొంబాయిలోను, మహారాష్ట్రలోని తక్కిన ప్రాంతాలలోను నిర్ణీత కార్యక్రమం ప్రకారం 19న సమ్మె జరగగలదని కేంద్రప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం ఛైర్మన్ శ్రీ కామ్యూల్ ఆగస్టీన్ నిన్న కేంద్ర ప్రభుత్వోద్యోగుల సభలో ప్రసంగిస్తూ స్పష్టంచేశారు.

పన్నెండేళ్ళ బాలుని బలిఇచ్చిన ఉదంతం

రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్‌చే వాయిదా తీర్మానం త్రోసివేత

జైపూర్, సెప్టెంబర్ 14— ఉదయపూర్ జిల్లా కోట్రా పంచాయతీ సమితిలో ఒక చెరువు త్రవ్వకం జరంభించే ముందు పన్నెండేళ్ళ బాలుని కంట్రాక్టరు బలి ఇచ్చిన ఉదంతం గురించి చర్చించాలని కోరుతూ మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రామానంద్ అగర్వాల్ ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎన్. ఎస్. ఆచార్య నేడు త్రోసివుచ్చారు.

స్పీకర్ రూలింగ్ నిచ్చిన వెంటనే జనసంఘం సభ్యుడు శ్రీ సతీష్ చంద్ర అగర్వాల్ మాట్లాడుతూ. అట్టి ఘోర నేరాల విషయమై ప్రభుత్వం సక్రమమైన శ్రద్ధ తీసుకొనక పోవడం మిక్కిలి దురదృష్టకరమని అన్నారు.

ఇటీవల ఒక ఆరేళ్ళబాలుని దౌసాలోని బావిలో పడత్రోయడం జరిగిందని శ్రీ అగర్వాల్ ఆరోపించారు.

రెండురోజుల తరువాత ఆ బాలుని శవం కనుగొనడం జరిగిందని. ఈ సందర్భంగా దౌసా ముపినిసిపాలిటీకి చెందిన కాంగ్రెసు సభ్యుని. మరి కొందరిని అరెస్టు చేసి తరువాత కొందరి "వదుకుబడి"వల్ల వారిని విడుదల చేయడం జరిగిందని అగర్వాల్ ఆరోపించారు.

యువకుల కర్తవ్యం

కేంద్ర మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14— యువకులలో ప్రజాస్వామ్య, సామ్యవాద మతాతీత భావాలను పాదుకొల్పవలసిందిగా కేంద్ర పార్శ్రామికాభివృద్ధిశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి యువకులను ఉద్బోధించారు.

ఈ సభలో ఐ. ఎన్. టి. యు. సి. కార్యదర్శి శ్రీ ఆలీ అబ్బాస్ మూసిన్ కూడా ప్రసంగించారు.

ఆజంపుర యువజన సంఘం అధ్వర్యంలో జాతీయ సమైక్యత విషయమై యువకులు, విద్యార్థులు ఉపాధ్యాయుల సదస్సును ఏర్పరచడానికి నిర్ణయించబడింది. ఇందుకై అయిదుగురు సభ్యులతో సంఘం ఏర్పడింది.

ఆనంతపురంజిల్లాలో మెట్ట వ్యవసాయం

ఫ్రెంచి నిపుణులచే ప్రయోగాల నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 14—

అనంతపురం జిల్లాలోని మూడు గ్రామాలలో మెట్ట వ్యవసాయంలో ఫ్రెంచి వ్యవసాయ, భూగర్భ శాస్త్రజ్ఞులు ప్రయోగాలు చేస్తున్నారు.

ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలలో ఇటువంటి పరిస్థితులే వున్న చోట్ల తమ శాస్త్రజ్ఞులు ప్రయోగాలను విజయవంతగా చేశారని ఇండియాలో ఫ్రాన్స్ రాయబారి శ్రీ జీన్ డావిడాన్ విలేకరులతో అన్నారు.

శ్రీ డావిడాన్ అనంతపురం నుంచి నేడే వచ్చారు.

ఆఫ్రికాలో గత ఇరవై సంవత్సరాల నుంచి అభివృద్ధిచేసిన పద్ధతులను రాయలసీమ ప్రాంతంలో అమలుపరచవచ్చునేమో తమ శాస్త్రజ్ఞులు పరిశీలిస్తారని ఆయన పేర్కొన్నారు.

ఫ్రాన్సు నుంచి వచ్చిన ఈ శాస్త్రజ్ఞులు ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంతో సంయుక్తంగా కొన్ని ప్రాథమిక సర్వేలు జరుపుతున్నారు. ఒక శాస్త్రజ్ఞుల బృందం డిసెంబరు నెలలో ఎప్పుడైనా అనంతపురం ప్రాంతాన్ని సందర్శిస్తారు. తరువాత వచ్చే జూన్‌లో మరి ఒక బృందం వస్తుంది.

శాస్త్రజ్ఞులు "ఎడ్లతో లాగే ఒక యంత్రంతో పరిశోధనలు సాగిస్తారు"వి అది ట్రాక్టరు వంటిదని శ్రీ డావిడాన్ అన్నారు.

పరిశోధనలన్నీ స్థానికులైన రైతులతోను, వారి సహకారంతోను జరుగుతాయని ఆయన అన్నారు.

"భారతీయులచేత భారతీయ గ్రామాలకు జరిగే ప్రయోగాలు"గా ఆయన అభివర్ణించారు.

తాము ఉపయోగించే పాదనం (మెకానికల్ టిల్లర్) ప్రయోజనాత్మకమైతే దానిని ఇండియాలో తయారుచేయడం సులభమేనని వివరించారు.

సారాయి తయారు చేసేందుకు అనబ్ షాహి ద్రాక్ష ఉపయోగాన్ని ఆయన సందేహించాడు.

"ఈ ద్రాక్షలో నీటి పాలు చాలా ఎక్కువ. తినేందుకు బాగానే వుంటాయి" అని ఆయన విశదీకరించారు.

శ్రీ డావిడాన్ ఆస్ట్రేలియాలో సారాయికి పనికి వచ్చే ద్రాక్ష బాగా పెరిగే ప్రాంతాల నుంచి వచ్చారు.

ప్రముఖ విద్యావేత్త డాక్టర్ మాస్కర్ కాలధర్మం

బొంబాయి, సెప్టెంబర్ 14— ప్రముఖ విద్యావేత్త, సంఘ సంస్కర్త డాక్టర్ కె. ఎస్. మాస్కర్ దీర్ఘకాలికంగా అస్వస్థులుగా వుండి నిన్న మధ్యాహ్నం ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 88 సంవత్సరాలు.

ప్రజలకు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా నాలుగుసంవత్సరాల క్రితం ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ బిరుదు ప్రదానం చేసింది.

డాక్టర్ మాస్కర్ తమ యావజ్జీవితాన్ని శ్రీ. శిశునంజేమ కృషికే అంకితం చేశారు.

విశాఖపట్టణంజిల్లాకు 5 కోట్ల 68 లక్షలతో కరవు సహాయక పథకం

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి) విశాఖపట్టణం, సెప్టెంబర్ 14—

విశాఖపట్టణం జిల్లా కలెక్టరు 1968 సెప్టెంబరు నుంచి 1969 జూన్‌వరకు తయారుచేసిన జిల్లా కరవు సహాయక చర్యల ప్రణాళిక సమంజసంగా వున్నట్టు రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ ఐ జె నాయుడు నిన్న ఇక్కడ వెల్లడించారు

శ్రీ నాయుడును జిల్లాలోని వర్షాభావ పరిస్థితులను అవగాహన చేసుకునే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం పంపింది.

జిల్లాలో దుర్భిక్షానికి గురిఅయిన గ్రామీణులకు ప్రత్యామ్నాయ ఉద్యోగవసతులు కల్పించడానికి, అన్ని అత్యవసర సహాయక చర్యలకు జిల్లాస్థాయిలో ప్రణాళిక రూపొందించబడిందని. ఈ ప్రణాళికకు 5 కోట్ల 68 లక్షల ఖర్చు అవుతుందని ఆయన చెప్పారు.

జిల్లాలో దుర్భిక్ష పీడిత ప్రాంతాలను కొన్నింటిని ఆయన చూచిన అనంతరం అధికారులు, అనధికారులతో నాలుగుగంటల పేపు సుదీర్ఘమైన చర్చలు జరిపారు.

తరువాత విలేకరులు ఆయనను కలుసుకోగా ఇటీవలవచిన వర్షాలు మంచినీటి వసతిలోను, పశువుల మేతలోను పరిస్థితిని కొంతవరకు మెరుగుపరచాయని, అయితే జిరీప్ పంటను కావలసిన మేరకు సహాయపడలేవని అన్నారు.

అత్యవసరమైన సహాయక చర్యలకు పూనుకోవలసిందని, తరువాత విడుల కేటాయింపు జరుగుతుందని శ్రీ నాయుడు కలెక్టరును ఆదేశించారు.

నీటి పారుదల పథకాల క్రింద 3 కోట్ల 20 లక్షలు; తక్కావీ ఋణ బాధితులకు కోటి 25 లక్షలు. మంచినీటి వసతులకు 20 లక్షలు. వార్తా పౌకర్యాలకు 74 లక్షలు విడివిడిగా కేటాయించబడినాయి.

ఈ పథకంలో భూసార పరిరక్షణ, పశువుల మేతను దక్షత ధరలకు అమ్మడానికి కూడా ఏర్పాటు వున్నది.

తొలుత ప్రజాప్రతినిధుల సభలో శ్రీ నాయుడు ప్రసంగిస్తూ, జిల్లాలో దుర్భిక్ష పరిస్థితి చాలా తీవ్రంగానే వున్నదని. 42 కోట్ల కరవు సహాయక నిధి నుంచి ఈ జిల్లాకు తగినంతగా మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు,

రాష్ట్రంలోని అన్ని ఏజన్సీ ప్రాంతాల వారికి న్యాయం చేకూర్చడానికిగాను ఆదివాసీయుల బ్లాకులకు కోటి 25 లక్షలు కేటాయించాలని అల్పసీటీ పారుదల సంఘం సిఫారసు చేసిందని ఆయన చెప్పారు,

విడుదల మంజూరు అయితే నాలుగుకోట్లు ఖర్చుకాగల పథకాలు సిద్ధంగా వున్నాయని. అయితే అవన్నీ తాత్కాలిక నివారణకే పరిమితమైనవని శాశ్వత నివారణకు కాదని జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్ శివరాం వివరించారు.

కొందరు కార్మికులు వలసపోవడం ప్రారంభించారని ప్రజాప్రతినిధులతో సహా కొందరు అనధికార సభ్యులు పేర్కొన్నారు.

జిల్లాకు బియ్యం సరఫరా చేస్తున్న తీరుపై పలువురు విమర్శించారు.

ఒక ప్రజాప్రతినిధుల సభలో సివిల్ సప్లయిస్ కమిషనర్ ప్రసంగిస్తూ జిల్లాలో ఇరవై వేల టన్నులు విల్లగా వుండడం జరుగుతుందని, ప్రతినెల ఎదివేల టన్నులు పంపిణీ జరుగుతుందని ఉద్ఘాటించినా అందులో సగమైనా విజానికి పంపిణీ జరగడంలేదని, ఇందువల్ల ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని పలువురు విమర్శించారు.

మంచినీటి వసతులకు, మంచి విత్తనాలను పంపిణీ చేయడానికిగాను కేటాయించబడిన నిధిని వెంటనే విడుదల చేయాలని. రిగులను వదర్ డ్రిల్లరను సత్వరం పంపాలని వారు కోరారు.

కమతాధిక ప్రాంతాలలోని వారికి బియ్యంతోబాటు సహాయక పనులను చూపించాలని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సాగి సీతారామరాజు అడిగారు.

అప్పులవలన లాభాలుపొందే అవకాశం కల్పిస్తూ తక్కావీ ఋణ నియమాలలో కొన్ని సడలింపులు అవసరమని యలమంచిలి సమితి అధ్యక్షులు శ్రీ కె. కె. వి. సత్యనారాయణరాజు అన్నారు,

ఈ జిల్లాకు వెంటనే ఎదివేల టన్నుల బియ్యం సరఫరా చేయకపోతే ఆందోళనకరమైన పరిస్థితులు ఏర్పడతాయని శాసన సభ్యులు శ్రీ కె. గోవిందరావు అన్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాలలో బియ్యం కిలో రూపాయిన్నర చొప్పున అమ్మకం జరుగుతున్నదని. అసలు కొన్ని చోట్ల జీవనాధారమైన మంచినీటిని కూడా అమ్ముతున్నారని శాసన సభ్యులు శ్రీ పోతిన సన్యాసిరావు పేర్కొన్నారు.

జిల్లా కరవు సహాయక చర్యల క్రింద వతకాగతమైన అయిదు కోట్ల 68 లక్షలు చాలదని కనీసం ఎనిమిది కోట్లు అయినా అవసరమని శ్రీ పి. సాంబశివరాజు అన్నారు.

విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలన్న విషయాన్ని అయినా మరచిపోగలంగాని తిండికన్న జీవనాధారమైన మంచినీటి సరఫరా చేయలేనిప్రభుత్వాన్ని క్షమించలేమని శాసనసభ్యుడు శ్రీ గొర్లె పాటి బుచ్చిఅప్పారావు అన్నాడు.

బీహార్ లో తిరుగుబాటు కాంగ్రెసు వాదుల ఆరోపణలు

శ్రీ నిజలింగప్ప వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14— బీహార్‌లో ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సభ్యుల ఎన్నికకు సంబంధించి తిరుగుబాటు కాంగ్రెసుసభ్యులు చేసిన ఆరోపణల విషయమై ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ నివేదికను తాను పరిశీలిస్తున్నట్టు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఎలెక్షన్ కమిటీ సభ్యుల ఎన్నికకు అనుసరించిన విధానంలో కొన్ని అవకతవకలు జరిగినట్టు, తిరుగుబాటు కాంగ్రెసు వాదులు ఆరోపణ చేసినట్టు శ్రీ నిజలింగప్ప నిన్న పత్రికలవారికి వివరించారు,

సాధారణంగా పి. సి. సి. కార్యదర్శులను ఎలెక్షన్ కమిటీ సభ్యులుగా ఎన్నిక చేయడం జరగదని. అయితే ఎలెక్షన్ కమిటీకి వారిని ఎన్నిక చేయరాదనే ఎట్టి నిబంధన లేదని ఆయన అన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కె.ఎస్. తివారీ కూడా నిన్న కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకొని, ఈ విషయాన్ని చర్చించాడు.

అక్టోబర్ మొదటి వారంలో తాను పాట్నా సందర్శించ గలనని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

అక్కౌంటెంట్ వృత్తి ప్రాధాన్యత

కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14— యాజమాన్యం ప్రయోజనాలు భాగస్వాముల ప్రయోజనాలతో పాటుగా సమాజం ప్రయోజనాలను కూడా పరిరక్షించవలసిన బాధ్యత అక్కౌంటెంట్లపై వున్నదని కేంద్ర పార్శ్రామిక అభివృద్ధి, కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ నిన్న ఉద్ఘాటించారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అక్కౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 19 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ, సమాజ ప్రయోజనాలను పరిరక్షించేబాధ్యతరమైన బాధ్యత అక్కౌంటెంట్లపై వున్నదని మంత్రి శ్రీ అహ్మద్ అన్నారు.

అవకతవకలు నుంచి పరిరక్షించడంతో పాటు. అసమర్థత నుంచి పరిరక్షించడం కూడా తమ వృత్తి ధర్మంగా అక్కౌంటెంట్లు భావించాలని ఆయన అన్నారు.

మహారాణి గాయత్రీదేవికి మాతృ వియోగం

జైపూర్, సెప్టెంబర్ 14— జైపూర్ మహారాణి గాయత్రీదేవి తల్లి కూచ్ బిహార్ మాజీ మహారాణి ఇందిరాదేవి బొంబాయిలో మరణించినట్టు నిన్న ఇక్కడకు వార్త చేరినది. మహారాజా మాన్‌సింగ్, మహారాణి గాయత్రీదేవి మొన్న రాత్రి బొంబాయి వెళ్ళారు.

కేరళ ముస్లింలీగ్ కార్యకర్తలతో 13 న సమావేశమై రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి విగురించి చర్చించింది

1968 సెప్టెంబర్ 15 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
భాద్రపద బహుళ అష్టమి
అష్టమి సా॥ 3.09 మృగశిర. సా॥ 6.08
వర్జ్యం. 3.25 నుంచి 5.11 వరకు

• • •

1968 సెప్టెంబర్ 16 సోమవారం
శ్రీ కీలకనామ సంవత్సర
భాద్రపద బహుళ నవమి
నవమి: సా॥ 5.11 అమృత: రా॥ 8.40
వర్జ్యం: లేదు

తూర్పు యూరప్‌లో 50 డివిజన్‌ల రష్యన్ సేనలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 14— తూర్పు యూరప్‌లో సోవియెట్ యూనియన్ 50 డివిజన్‌ల సైన్యాన్ని పంపినట్టు తమకు వార్తలు అందినవని అమెరికా అధికారులు చెప్పారు.

సోవియెట్ సేనలు ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండగా, ఉత్తర అట్లాంటిక్ రక్షణ కూటానికి చెందిన సేనలు అప్రమత్తతతో లేవని అమెరికన్ ఉద్యోగులు చెప్పారు.

చెకోస్లోవాకియాలో రష్యా సాయుధ శోక్యం జేసుకొనడానికి ముందు తూర్పు జర్మనీలో 20 డివిజన్‌ల రష్యన్ సైనికులు కలరని, పోలెండ్‌లో రెండు డివిజన్‌లు, హంగరీలో నాల్గు డివిజన్‌ల మేరకు సోవియెట్ సేనలు వున్నాయి.

నాటో రాజ్యాలకు చెందిన 24 డివిజన్‌ల సైనికులు మాత్రమే పశ్చిమ జర్మనీలో వున్నారు.

సోవియెట్ డివిజన్‌లో పదివేలమంది సైనికులువుండగా అమెరికన్ డివిజన్‌లో 15 వేలమంది సైనికులు వుంటారు.

చెకోస్లోవాకియాలోకి ప్రవేశించిన రష్యన్ డివిజన్‌లలో కొన్ని తూర్పు జర్మనీ,పోలెండ్ నుంచి రాగా, మిగిలినవి సోవియెట్ యూనియన్ నుంచి వచ్చినవి.

వార్సాకూటం నుంచి అల్బేనియా ఉపసంహరణ

ప్రధాని ప్రతిపాదనకు నేషనల్ అసెంబ్లీ ఆమోదం

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 14— వార్సాకూటం నుంచి అల్బేనియా ఉపసంహరించుకొనాలన్న ప్రతిపాదనకు అల్బేనియా నేషనల్ అసెంబ్లీ నిన్న ఏకగ్రీవంగా ఆమోదించినట్టు టిరానా రేడియో ప్రకటించింది.

పీకింగ్, మాస్కోల మధ్య ఏర్పడిన సిద్ధాంత విభేదాలలో అల్బేనియా చైనాను బలపరుస్తున్నప్పటికీ వార్సాసంధి నుంచి ఆదేశాన్ని ఇప్పటి వరకు బహిష్కరించలేదు కాని 1962 నుంచి దాన్ని ఏ సమావేశానికి ఆహ్వానించలేదు.

వార్సాసంధి నుంచి వైదొలగాలని నిన్న ప్రధాని మెహమెట్ షీహూ నేషనల్ అసెంబ్లీలో ప్రతిపాదించినట్టు టిరానా రేడియో వెల్లడించింది.

ఫ్యూబ్లో నౌకకు అమెరికా రహస్య ఉత్తర్వులు

వాషింగ్టన్‌లో విదేశాంగ శాఖ వెల్లడి

వాషింగ్టన్, సెప్టెంబర్ 14— సోవియెట్ నౌకాదళం విషయంలో గూఢచారి చర్యలు జరపవలసిందిగా ఉత్తర కొరియాకు పట్టుబడిన ఫ్యూబ్లోకు రహస్యంగా ఉత్తర్వులు జారీచేసినట్టు అమెరికా ఒప్పుకున్నది.

ఉత్తర కొరియా

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

పాకిస్తాన్‌కు సోవియెట్ రష్యా చేసే ఆయుధ సహాయం ఏ పాటిది?

ఈ యేడాది పాకిస్తాన్‌కు ఆయుధాల కోసం అన్వేషించేసంవత్సరం ఇప్పుడు పాకిస్తాన్ వేసిన వల సోవియెట్ ఆయుధాల కోసం. ఇక పాక్ నాయకులు తాష్కెంట్ సద్భావాన్ని గురించి మాట్లాడడంలేదు. పై పెచ్చు ఇండియాపై ఆరోపణలు చేస్తున్నారు.

ఆయుధాలకోసం సాగిస్తున్న వేటవల్ల పాకిస్తాన్‌కు ఎంత ప్రయోజనం కలిగిందో తెలుసుకొనడం అవసరం.

1965లో ఇండియాపై దాడి చేసినప్పుడు పాకిస్తాన్‌కు ఈ కింది సైన్యం వున్నది. రెండు లక్షల 40 వేల సైన్యం. మూడు లక్షల సహాయసేన. తొమ్మిదిన్నర కాన్‌బెరా జెట్ బాంబర్లువున్న రెండు స్క్వాడ్రన్లు. ఎఫ్-86 సేబర్ ఫైటర్ బాంబర్లుగల ఆరు స్క్వాడ్రన్లు, కొన్ని సూపర్ సాబిక్ ఎఫ్-10 స్టార్-ఫైటర్లు. ఒక తేలికరకం క్రూయిజరు. అయిదు డిస్ట్రాయర్లు రెండు ఫ్రిగేట్లు

కుస్వర్
నాగేంద్రసింగ్

గల నౌకాదళం వుండేవి. వీటిలో చాలా వాటికి అమెరికాయిచ్చిన ఆయుధాలకలవు. ఈఆయుధాల విలువ రెండువేల కోట్లు అని అంచనావేయబడింది. "సీయాటో" "సెంటో" ఒప్పందాలవరంగా ఈ ఆయుధాలు పాకిస్తాన్‌కు సప్లయిచేయబడ్డాయి. వీటిలో 710 ప్యాటన్ టాంకులు కూడా కలవు.

1965 నాటి సంఘర్షణవల్ల పాకిస్తాన్ విపరీతంగా నష్టపడింది. అంతేకాక, అమెరికా నుంచి దానికి ఆయుధాలు రావడం కూడా ఆగిపోయింది. అయినా, పాకిస్తాన్ ఆయుధాలవేట మానలేదు. దాని రక్షణ బడ్జెట్టు ప్రతి ఏడాది పెరుగుతూ వచ్చింది. కిందటి సంవత్సరం పాకిస్తాన్ రక్షణబడ్జెట్టు కింద 223 కోట్లు ఖర్చుపెట్టింది. ఈ ఏడాది మరి 22 కోట్లు అదనంగా వ్యయం చేసింది. ఇప్పుడు దానికి చైనా, ఎత్తిన జర్మనీ, ఇరాన్, "నాటో" సభ్యరాజ్యాలు, బెల్జియం, ఫ్రాన్స్, టర్కీ, ఇటలీ, ఆస్ట్రేలియాల నుంచి ప్రధానంగా ఆయుధాలు వస్తున్నాయి. పోతే, ఈ జాబితాలో తాజా రాజ్యం సోవియట్ రష్యా.

ముఖ్యంగా వైమానికదళం బాగా పెంచబడింది. యుద్ధంలో నష్టపోయిన సేబ్రకు బదులు చైనాలో నిర్మించిన మిగ్ మిమానాలు వచ్చాయి. వీటంత అంతకంటె ఉత్తమమైన ఫ్రెంచి మిరాజ్ విమానాలు వచ్చాయి, "నాటో" సభ్య రాజ్యాల నుంచి పాకిస్తాన్ విమానాలు, తుపాకులు, మరతుపాకులు, విరంగులు, యాంటి-టాంక్ మిసైల్స్ సంపాదించింది. ఎత్తిన జర్మనీ అమెరికాలో తయారైన టాంకులను. ఫైటర్ విమానాలను సప్లయి చేసింది. పోతే, ఏడాదిలో తయారైన పది సేబర్ జెట్ విమానాలను ఇరాన్ సప్లయి చేసింది. 1965 నుంచి ఇప్పటి వరకు చైనా 11-24 జెట్ బాంబర్లను రెండు స్క్వాడ్రన్లు. 127 మిగ్ ఫైటర్లను, 250 టాంకులను యిచ్చింది.

అయితే, పాకిస్తాన్ దురాశ తగ్గలేదు. అమెరికాలో తయారైన ఎమ్-47 టాంకులను నూరింటిని ఇటలీనుంచి సంపాదించడానికి అది ప్రయత్నించింది. అంతకు పూర్వం టర్కీనుంచి అదే సంఖ్యలో ప్యాటన్ టాంకులను సంపాదించాలని కృషి చేసింది. ఇవన్నీ ఫలించలేదుగాని, 50ఆధునిక మిరాజ్ బాంబర్లకు, 120 ఏ ఎం, ఎక్స్ మీడియం టాంకులకు, రెండు జలాంతర్గాములకు అది ఆర్డరు యిచ్చింది. అవి వచ్చే వరకు బరువులో రాబోతున్నాయి. ఈ మిరాజ్-3 రకంలో ఒక ప్రమాదకరమైన విమానం వున్నాయి. అది సూపర్ సానిక్ ఫైటర్-బాంబర్ విమానం, ఇది గంటకు 15 వందల మైళ్ళ వేగంతో వెడుతుంది. ఇది ఇజ్రాయెలీ-అరబ్ పోరాటంలో ఎమ్ముఖ్యపాత్ర వహించింది.

ఈ ఆయుధ దాహంవల్ల పాకిస్తాన్ కిందటి సంవత్సరం నాటికి రెండున్నర లక్షల భూతల సేనను ఏర్పాటు చేసింది. వాటిలో ఎనిమిది కొత్తబాటాలియన్లు, రెండుకవచ దళాలు. పాకిస్తాన్ వైమానిక దళంలో సూపర్ సాబిక్ జి-104 స్క్వాడ్రన్స్, కాన్‌బెర్రా బి-57 బాంబర్లు రెండు స్క్వాడ్రన్లు వున్నాయి. దానిలో 20 వేల వైమానికులు, ఆఫీసర్లువున్నారు. నౌకాదళంలో 8880 మంది సభ్యులు. ఒక జలాంతర్గామి తేలికరకం క్రూయిజర్లు ఏడు డిస్ట్రాయర్లు, ఫ్రిగేట్లు వున్నాయి.

సోవియెట్ సహాయం

ఇవి కిందటి ఏడాది అంకెలు. ఇప్పుడు ఈ సంఖ్యలు ఇంకా పెరిగి వుండవచ్చు. త్వరలోనే ఫ్రాన్సు నుంచి పాకిస్తాన్‌కు యుద్ధ పరికరాలు వస్తాయి. రష్యా యివ్వనున్న వాటిలో టి. వై-16 బాంబర్లు ముప్పయి వున్నాయి. ఇవి చాలా శక్తివంతమైన విమానాలు ఇవి 41 వేల అడుగుల ఎత్తువరకు వెళ్ళగలవు తొమ్మిది వేల బాంబులు రాకెట్లు మోయగలవు మూడు వేల మైళ్ళ వరకు వెడోలు పోనుకొనవలసిన అవసరం లేకుండా ఒక్కసారే నింపుకుని ఎగరగలవు ఇంతేకాక, భూమి నుంచి ఆకాశానికి ప్రయోగించే శక్తివంతమైన మిసైల్స్‌ను కూడా రష్యా పాకిస్తాన్‌కు యివ్వగలదట ఈ మిసైల్స్ 82 వేల అడుగుల వరకు వెళ్ళి 22 మైళ్ళ వ్యాసార్థం గల ప్రాంతంలో తమ ఆధిపత్యం చెలాయించగలవు. జీపులో అమర్చి చేనుకు వెళ్ళడానికి వీలైన తేలికరకం లాంటి టాంకులు మిసైల్స్‌ను పాకిస్తాన్ సంపాదించబోతున్నది.

ఇండియా బలం

ఈవిధంగా పాకిస్తాన్ ఆయుధ సంపత్తి పెరిగిపోవడం ఇండియాకు ప్రమాదకరం. ఇంకేం, ఈప్రచారాన్ని, చైనా ప్రచారాన్ని ఎదుర్కొనడానికి మనం చేస్తున్న కృషి కూడా తీవ్రమైనదే.

ప్రస్తుతం మన సైనిక బలం పది లక్షలు. మనవద్ద ఫాల్ షెర్మన్ టాంకులు. గట్టివి - వున్నాయి. సైనిక దళాలలో అరు డివిజన్లకు షెర్మన్ టాంకులు, అరింటికి ఏఎమ్‌ఎక్స్ - 13. స్టువార్ట్, లేదా పిటి - 76 తేలికరకం టాంకులువున్నాయి, ఇవికాక, రష్యాలో తయారైన టి.54, టి.55 టాంకులు, ఇండియాలో తయారైన వైజయంత్ టాంకులువున్నాయి.

భారతీయ వైమానికదళం

మన వైమానిక దళంలో మొత్తం లక్ష 18 వేల ఆఫీసర్లు, సభ్యులు వున్నారు. ఏడు వందల ఫైటర్లు, 50 కాన్‌బెర్రా - బి తేలికరకం బాంబర్లు, ఎనిమిదికాన్‌బెర్రా సి.ఆర్-57 గన్తీ విమానాలు. 80 మిగ్-21 ఫైటర్లు, 150 హంటర్ ఎఫ్-6 ఫైటర్స్, 65 మిస్టరీ-4 ఫైటర్స్, 16 కన్వాయిర్ బి-24 గన్తీ విమానాలు, 250 వాంపైర్ ఫైటర్-బాంబర్లు 110 ఏ.47 విమానాలు, తొమ్మిది సూపర్ కాన్‌స్టలేషన్ విమానాలు, 65 ఏ-119 విమానాలు, పదకొండు 11-14 విమానాలు. 40 ఎన్-12 విమానాలు. 30 ఇతర విమానాలు, 95 ఎమ్. ఐ.4 హెలికాప్టర్లు, 60 ఆస్టర్, క్రిషక్ తేలిక రకం గన్తీ విమానాలు. 60 కరిబూ మధ్యరకం రవాణా విమానాలు వున్నాయి. ఇవికాక. మనకు 20 మిసైల్ స్క్వాడ్రన్లు. 25 రాకెట్ విధ్వంసక దళాలు వున్నాయి.

భారతీయ నౌకాదళం

భారతీయ నౌకాదళంలో 45 వేల మంది ఆఫీసర్లు, సభ్యులు వున్నారు. రెండు జలాంతర్గాములు, రెండు క్రూయిజర్లు, ఆరు డిస్ట్రాయరు. ఎనిమిదు ఫ్రిగేట్లు. కొన్ని మైన్‌స్వీపర్లు. రక్షణబోట్లు వున్నాయి.

ఇటీవల ఇండియా కూడా సోవియెట్ యూనియన్ నుంచి తగినంత ఆయుధ సహాయంపొందింది వీటిలో నాలుగువందల టాంకులు, రెండు వందలు ఎస్. యు - 7 సూపర్‌సానిక్ ఫైటర్-బాంబర్లు ఆరు జలాంతర్గాములు, మూడు వందలు దూర ప్రాంతాలకు గుండ్లు విసిరే 130 ఎమ్ ఎమ్. శతఘ్నులు రష్యా నుంచి లభించాయి.

ఇవికాక, ఆయుధాల విషయంలో స్వయంపోషకత్వం సాధించడానికి మనం కొన్ని తీవ్రమైన చర్యలు తీసుకున్నాం. సూపర్‌సానిక్ మిగ్-21 జెట్ విమానాల విడిభాగాలను ఇండియాలోనే అమర్చుతున్నారు. త్వరలో వాటిని మన దేశంలోనే ఉత్పత్తి చేస్తారుకూడా. రాడార్ ఎలక్ట్రానిక్ పరికరాలు కూడా హెచ్చుభాగం ఇండియాలో తయారవుతున్నాయి, ఎయిర్-టు-ఎయిర్ సైడ్విన్డు తయారుచేసే పథకం కూడా ఒకటి వుంది, హెచ్-ఎఫ్-24 ఫైటర్లతో 45 స్క్వాడ్రన్లను ఏర్పాటు చేయడానికి కూడా ఒక పథకం సిద్ధంగా వుంది.

కాగా, పాకిస్తాన్ పన్నాగాలను విఫలంచేసే రీతిగా ఇండియా స్వర్వసన్నద్ధమై వుంది. పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సహాయం చేసినా, ఇండియాకు ఫరవాలేదు. అయితే, వచ్చిన ప్రమాదమేమంటే, సోవియెట్ ఆయుధాలలో నిల్‌పాలను పాకిస్తాన్ త్వరలో తెలుసుకొనగలుగుతుంది, ఇది మనకు మంచిది కాదు.



ఇది లండన్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శింపబడిన ఆటోమేటిక్ రైలులోని భాగం భూగర్భంలో ప్రయాణానికి వుద్దేశించబడింది ఇది దానంతట అదే నడుస్తుంది ఒక్కమనిషి పర్యవేక్షణ వుంటే చాలు

మైసూరులో దసరా ఉత్సవాల సందర్భంలో అశ్వారూఢుడై ఊరేగుతున్న మహారాజా

మైసూర్‌లో దసరా ఉత్సవాల ప్రత్యేకత

విజయనగరం రాజుల కాలంలోని దసరా పండుగను అనుకరించి మైసూరు రాజులు కూడా దసరా పండుగ చేస్తున్నారు.

దసరా శ్రీ రాముని విజయం నుంచి ఆరంభమైందని కొందరు. విజయుని (అర్జునుని) విజయం నుంచి ఆరంభమైందని మరికొందరు అంటారు. శమీపూజలో అర్జునుని, శ్రీరాముని పేర్లుమాత్రం ఉదహరింపబడినాయి.

"శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశినీ అర్జునస్య ధనుర్ధారీ. రామస్య ప్రియదర్శినీ"

అంటే శమీవృక్షం పాపాలను, శత్రువులను నాశనం చేస్తుంది. అర్జునుని ధనస్సును ధరించింది. శ్రీ రామచంద్రునికి ప్రియాన్ని చేకూర్చింది. జైత్రయాత్ర పోయే రాజులకు శుభాన్నిస్తుంది. అన్ని కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయి అని భావం.

రామాయణంలో చెప్పినట్లు. శ్రీరామచంద్రుడు రావణ సంహారం చేయడానికి పూర్వం దేవీపూజ చేసినాడని, దేవి అశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు ప్రత్యక్షమయిందని, పది రోజులైన తర్వాత విజయం సాధించినాడని పమ్మట శమీపూజ చేసి పుష్పక విమానంలో అయోధ్య చేరుకొన్నాడని తెలుస్తున్నది.

భారతంలో పాండవులు అజ్ఞాతవాసం వెళ్ళిపోవడానికిముందు శమీ వృక్షం మీద తమ ఆయుధాలను వుంచి వెళ్ళినారని, అక్కడకుంచిన గాండీవంతోనే విజయుడు విజయం సాధించాడని చదివాము. అందువల్లనే ప్రజలు శమీపూజ చేస్తారు. విజయదశమినాడు రాజులు శమీపూజకై వెడతారు. దీనినే మైసూరులో జంబూ (శమ్మి) సవారీ అంటారు. ఆ దినం రాజు వైభవోపేతంగా అలంకరింపబడిన పట్టపు ఏనుగు నెక్కి ముందు వెనుక భాజా భజంత్రులతోను, అశ్విక, దంతి దళాలతోను, మంత్రి సామంతులతోను, వివిధాలైన కళావదర్శనలతోను ఊరేగి వెడతారు. ఈ ఉత్సవం చూడడానికై జనం లక్షలకు లక్షలుగా దేశ విదేశాల నుంచి మైసూరు వస్తారు. ఈ రోజున మైసూరులో రాత్రి నగరవీథులు. ప్రభుత్వ కట్టడాలు విద్యుద్దీపాలతో వైభవంగా అలంకరిస్తారు.

శ్రీ
కె. ఎస్.
బాలసుబ్రహ్మణ్యం

విజయనగర రాజులు దసరా పండుగ జరిపేవారు. కృష్ణదేవరాయల కాలంలో ఈఉత్సవాలు వైభవంగాజరుగుతుండేవట. "దసరాదిబ్బ" అని నేటికీ అప్పటి అవశేషం హంపీలో వుంది. సామంతరాజులందరు వచ్చి సార్వభౌముని కప్పములు ఈ సందర్భంలోనే చెల్లిస్తారు. మైసూర్‌లో ఇప్పటి రాజు దర్బారులో కూడా ప్రభుత్వాధికారులు మహారాజుకు 'నజర్' తెలిస్తారు. (సామంతులు లేరు కదా మరి!)

విజయనగర కాలపు దసరా ఉత్సవాలను వర్ణియాదేశపు అబ్దుల్‌రజాక్ అనే యాత్రికుడు విశేషంగా వర్ణించాడు. "పేయస్" అను పోర్చుగీస్ రాయబారి కూడా పై ఉత్సవాలను పొగడుతూ, దేవీ పూజలో జంతుబలి వుండినట్టు వర్ణించాడు, మైసూర్‌లో కూడా శరన్నవరాత్రి ఉత్సవాలలో దేవీ పూజవుంది కాని జంతుబలి లేదు. మైసూరు మహారాజు (ప్రస్తుతం శ్రీ జయ చామరాజేంద్ర వడియార్) ఈ దసరా పదిరోజులు దర్బారు చేస్తారు. ఈ పది రోజులు ఆయన చాలా విష్టాపరులై వుంటారు. పాలు, పండ్లు మాత్రమే ఆహారం. ఎవ్వరితోను ఎక్కువ మాట్లాడరు. నవరాత్రోజున ఉదయం ఆయుధ పూజ మొదలగు పూజలు నలిపి, అదేరోజు సాయంత్రం పట్టపేనుగుపై జమ్మీ సవారీ వెళ్ళి శమీపూజ చేసివస్తారు.

అప్పుడు మహారాజు మెరవణిగా అయిదు మైళ్ళ దూరంలోవున్న శమీ వృక్షం వున్న చోటికి జైత్రయాత్రగా వెళ్ళినట్టు వెడతారు. ఈ బదు మైళ్ళ పొడుగునా విద్యుద్దీపాలంకృతమైన వీథులలో మైసూరు మహారాజు గజారూఢుడై మెరవణిగా బయలుదేరగా, ఈ ఉత్సవాన్ని కనులారా వీక్షించడానికి ప్రజలు లక్షల కొద్ది క్రిక్కిరిసి వేచి వుంటారు. మైసూరు దసరా పండుగ విజయనగర కాలపు దసరా ఉత్సవాలను జ్ఞప్తికి తెస్తుంది. ప్రతి ఒక్కరు ఒక్కమారు తమ జీవితంలో చూచి తిరవలసిన ఉత్సవాలు ఇవి.

ఈ ఏడు కూడా ఈ దసరా ఉత్సవాలు మైసూరులో ఈ నెల 23 వ తేదీ నుంచి విశ్వాభిణగా జరుగుతాయి ప్రతి దినం మహారాజు రాత్రి ఏడు గంటల నుంచి 8-30 వరకు దర్బారు జరుపుతారు. దీనిని వీక్షించదలచిన పరదేశీయులు ముందుగా ప్యాలెస్ ఆఫీసరకు దరఖాస్తు పెట్టుకొని పాస్‌లను పొందాలి. సైనందర్భాన్ని అనుసరించి మైసూరు ప్రభుత్వం ఒక వస్తు ప్రదర్శనశాలను రెండు నెలల పర్యంతం ఏర్పాటు చేస్తుంది. దీనిలో సర్వేసమస్త దొరకడమే కాక ఎన్నో విషయాలు తెలుగుకొనవచ్చు. బెంగళూరు నుంచి 86 మైళ్ళ దూరంలో వుండే ఈ మైసూరు నగరాన్ని ప్రజలు రైలు మార్గంగాకాని బస్సులో కాని లేక టాక్సీలో కాని రెండు లేక మూడు గంటలలో చేరుకొనవచ్చును. పోయిన సంవత్సరం మైసూరు ప్రభుత్వం ఈసందర్భంలో 40 ప్రత్యేక రైళ్ళను 200 ప్రత్యేకబస్సులను నడిపింది.

భార్యలతో వేగలేకపోయిన కొందరు మహాపురుషులు

వివాహానంతరం భార్యాభర్తలు అన్యోన్యంగా సుఖశాంతులతో వుండడం అనేది అందరి విషయంలో ఒకేరకంగా ఉండదు కదా! కొంతమంది భార్యాభర్తలు చిలకాగోరింకలలాగా వుంటే, మరికొంతమంది ఎప్పుడూ గిల్లికజ్జాలతో జీవితం నరకప్రాయం చేసుకుంటారు. మహాపురుషుల వైవాహిక జీవితాలలో ఇలాంటి విభిన్న ధోరణులు కానవస్తాయి.

అబ్రహాం లింకన్ అమెరికా ప్రెసిడెంట్లలో అత్యంత ముఖ్యుడు. మనం బాపూజీని ఏవిధంగా గౌరవిస్తామో అమెరికావారు లింకన్‌ను ఆ విధంగా గౌరవిస్తారు. లింకన్ మేరీటాడ్ అనే ఆమెను వివాహం చేసుకున్నారు, లింకన్ శాంతి ప్రియుడు, సహనశీలి కాగా మేరీటాడ్ పరమగయ్యాళి, ముక్కోపి. భర్తను ఎప్పుడూ తిట్టిపోస్తూ వుండేది. నలుగురిలో వున్నప్పుడు కూడా లింకన్‌ను అవమానిస్తూ, దూషిస్తూ వుండేది, ఇక ఇంటివద్దరోజూ పెద్దకారే. మేరీటాడ్ కేకలు పెడబొబ్బలతో పేంకులు ఎగిరిపోయేవి. ఈ వినోదం చూడడానికి చుట్టుపట్ల అమ్మలక్కలు ఇంటి చుట్టూ మూగేవారు.

ఒకసారి లింకన్, మేరీటాడ్ కాఫీ హోటల్‌లో కాఫీ సేవిస్తున్నారు. ఇంకా ఆ హోటల్‌లో జనం చాలామంది వున్నారు. లింకన్ తన భార్యకు అయిష్టం కలిగించే మాట ఏదో అని వుంటారు. ఇంకేమున్నదిః ఆ గయ్యాళి కోపం పట్టలేక చేతిలోని కాఫీ కప్పును లింకన్ ముఖం కేసి కొట్టింది. పాపం, లింకన్ అదేమని అనలేదు. కిక్కుడుమనకుండా కూర్చున్నారు. ప్రక్కనున్న జనంతెల్లబోయి చూస్తున్నారు. హోటల్ ఆసామి పాతగుడ్డ తెచ్చి లింకన్ మొహం తుడిచాడు. ఇలాంటి సంఘటనలు లింకన్ జీవితంలో కోకొల్లలు.

టాల్‌స్టాయ్ అవస్థ

ప్రఖ్యాత రష్యన్ రచయిత టాల్‌స్టాయ్ 34 సంవత్సరాల వయస్సులో పెళ్ళిచేసుకున్నాడు. అప్పటికి భార్య వయస్సు 17 సంవత్సరాలు. భార్యచేత ఎప్పుడూ చివాట్లు

శ్రీ
వి. జగపతిరావు

తింటువుండేవాడు. లోకం అంతా ఆయనను మహా రచయితగా కీర్తిస్తూ వుంటే భార్య మాత్రం ఆయనను వట్టి దద్దమ్మ క్రింద జమకట్టింది, టాల్‌స్టాయ్ ఇంట్లో పోరు పడలేక చనిపోవడానికి కొద్ది రోజులకు పూర్వం దేశంవెంట పడ్డాడు. తిరిగి తిరిగి చివరకు 1910 నవంబరు 10 న ఒక రోడ్డు ప్రక్కన అంతిమ శ్వాస వదిలాడు. మరణించేముందు ఆయన కోర్కె ఏమంటే భార్య తన శవం చూడకూడదని, దీన్ని బట్టి భార్యతో ఎంతగా విసిగిపోయాడో అర్థం అవుతుంది.

బయట పులి; ఇంటిలో పిల్లి

ఫ్రాన్సు చక్రవర్తి మూడవ నెపోలియన్ భార్య పరమ గయ్యాళి. ఫ్రాన్సు అంతటికీ పులిలాగా కన్పించే నెపోలియన్ భార్య వద్ద పిల్లి అయిపోయేవాడు. ఇక అవిడకు 24 గంటలు భర్తను అడిపోసుకోవడమేపని, భర్త మాట ఏనాడు విన్న పాపాన పోలేదు. పైగా చెప్పినా వినికి సరిగా వ్యతిరేకంచేసి పూరుకునేది. భర్తను అనుమానించేది. ఆయన పరాయి స్త్రీ ఎవరితోనైనా ఏవిధంగా మాట్లాడినా ఆ రోజు పెద్ద యుద్ధకాండే జరిగేది. భర్త ఏ స్త్రీతో నన్న స్నేహం చేస్తాడేమోనని ఎప్పుడూ భర్త ఎదుటే పెద్దపులిలాగా కూర్చునేది.

రష్యా చక్రవర్తిని శేథరిన్‌కు పెళ్ళి కాక పూర్వం ఆస్తిపాస్తులేమీలేవు, కట్టుకొనడానికి మూడు జతల బట్టలు మాత్రం వుండేవి ఎలాగైతేనేమి రష్యా రాకుమారుడు పీటర్‌ను పెళ్ళాడగలిగింది. అతడొక అనాకారి, ముఖం అంతా స్పోటకపు మచ్చలతో అసహ్యంగా వుండేవాడు. దీనికి తోడు శుభ్రత ఏ మాత్రం పాటించేవాడు కాదు, కాలి బూట్లు విప్పకుండానే నిద్రపోయేవాడు. రాజు అయిన తరువాత కూడా నౌకర్లతో తప్పతాగి పడుండే వాడు ఇక భార్యా భర్తలకు క్షణంసేపు పడేది కాదు, భార్యను భర్త దూషిస్తూ వుండేవాడు, భర్తను భార్య చాటుగా దుమ్ము దులిపి పారేసేది.

శేథరిన్‌కు పుట్టిన పిల్లలు నా పిల్లలు కాదనే వాడు పీటర్, నాకు వాడు పుట్టనే లేదనే వాడు, పీటర్ భార్యను పదిమందిలో అవమానిస్తూ వుండేవాడు. విడాకులు ఇస్తానని, జైలులో పెట్టిస్తానని పదిమంది లనే అంటూ వుండేవాడు. శేథరిన్ కూడా అందుకు తగ్గట్టే ప్రవర్తించేది. భర్తను పుడుగుకన్నా హీనంగా చూసేది. అవిడకి తన ప్రియురాలే ఒకరిచేత పీటర్‌ను చంపించి తానే చక్రవర్తిని అయి కూర్చుంది.

సోక్రటీస్ తిప్పలు

సోక్రటీస్ కూడా భార్యతో అనేక బాధలు పడ్డాడు. ఆమె ఆయన మాట ఏనాడూ లెక్కచేసేది కాదు. ఒకనాడు సోక్రటీస్ పండితులతో బయట అడుగుమీద కూర్చుని చర్చించుతూ వుండగా భార్య బిందెడు వేడి నీళ్ళు తెచ్చి భర్తపై దిమ్మరించింది. సోక్రటీసు అదేమనకుండా లాపీగా మిగతా పండితులతో "అబ్బే ఇదేమీ కాదు; ఏమగునో ఏదేప్పుడు వచ్చే కొద్దిపాటి వానమాత్రమే" అన్నాడట.

ఫిడ్జెరాల్డ్ ప్రఖ్యాత ఆంగ్లకవి. ఉమర్ ఖయ్యాం రుబాయత్‌ను తర్జుమా చేశాడు. ఇతడు పెండ్లిచేసుకున్న మరునాటి నుంచి భార్య అతనితో పోట్లాడడం ప్రారంభించిందట. రోజంతా భర్తను సాధించడం, బండబూతులు తిట్టడం ఎరిపాటి అయిపోయిందట. దానితో ఫిడ్జెరాల్డ్ అరు మాసాలకే అవిడకు విడాకు ఇచ్చాడు.

ఆంగ్ల రచయిత మెరిడిత్ నవలా రచయిత "పీకాక్" కుమార్తెను వివాహంచేసుకున్నాడు. అవిడ బహు అందంగావుండేది. అందానికి తగ్గగుణం మాత్రం లేదు. భర్తతో ఎప్పుడూ జగడం ఆడుతూనే వుండేది. 10 సంవత్సరాలు మెరిడిత్‌తో కాపురంచేసి ఒక చిత్రకారునితో వెళ్ళిపోయింది.

ఇక మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, విన్‌స్టన్ చర్చిల్, లెనిన్ వైవాహిక జీవితాలు అత్యంత సుఖప్రదంగా గడిచిపోయాయి. మహాత్మా గాంధీ, కస్తూరిబాలు ఆదర్శవంతమైన భార్యా భర్తలుగా గడిపారు. వారి అన్యోన్యత, ప్రేమానురాగాలు ప్రముఖ ప్రజల దృష్టిలో కలకాలం నిలిచి వుంటాయి. పండిట్ నెహ్రూ భార్య చిన్న వయస్సులోనే చనిపోయినా వారు కూడా ఆదర్శ దంపతులు.

సోవియెట్ యూనియన్ జనకుడు, ఈనాడు కోట్లాది మందిచే పూజింపబడుతున్న లెనిన్ భార్య ఆదర్శ మహిళ. వారి వైవాహిక జీవితం మిక్కిలి అన్యోన్యంగా సాఫీగా గడిచిపోయింది, లెనిన్ ప్రవాసం సంభవించినప్పుడు భార్య ఒంటరిగా వుండడానికి ఇష్టపడక భర్తను అనుసరించి లెనిన్ మంచిచెడ్డలు చూస్తూవుండేది.

చర్చిల్ సతీమణి ఆదర్శం

చర్చిల్ భార్య క్లెమెంటైన్ అపారబుద్ధి బహు దొడ్డది. వారి జీవితం మూడుపువ్వులూ అరు కాయలుగా భాసించింది తను అంతటి మహానాయకుడు. రాజనీతిజ్ఞుడు. కావడానికి భార్యే కారణమని అనేకమార్లు చర్చిల్ చెప్పుకున్నారు. క్లెమెంటైన్ చర్చిల్‌కు భార్యాగానేకాక సలహాదారుగా కూడా పనిచేసేవారు. క్లిష్ట సమస్యలలో చర్చిల్ భార్యను సంప్రదించిగాని ఏ నిర్ణయం తీసుకునేవారు కాదు క్లెమెంటైన్ అందంగా కూడా వుండేది.

ప్రఖ్యాత అమెరికన్ రచయిత, విమర్శకుడు ఎడ్గార్ ఎలన్‌పో వైవాహిక జీవితం కూడా ముచ్చటైనది. అతడు 36 సంవత్సరాల వయస్సులో 13 సంవత్సరాల మేన కోడలిని వివాహం చేసుకున్నారు. చాలా మంది ఈ వివాహ బంధం ఎంతో కాలం నిలబడదని అనుకున్నారు. కాని దానికి వ్యతిరేకంగా జరిగింది. ఎలన్ భార్యను దేవతలాగా ఆరాధించేవాడు. భార్యకూడా భర్త అంటే అలాగే వుండేది. భార్య ప్రేమానురాగాలతో ఉత్తేజితై అతిమృదుమధురమైన కవిత్వం వ్రాసేవారు.

ఐన్‌స్టీన్ జీవితం కూడా సుఖప్రదమైనదనే చెప్పవచ్చు ఐన్‌స్టీన్ పరిశోధనలలో విమగ్నమై భార్యను అంత ఆదరంగా చూడకపోయినా భార్యమాత్రం భర్తను అతి జాగ్రత్తగా చూచుకునేది. సాధారణ సిద్ధాంతం అంటే ఏమిటో అవిడకు తెలియకపోయినా భర్తతో ఎలా అనుకూలంగా వుండాలో, భార్యగాతన విద్యుక్తధర్మం ఏమటో తెలిసిన వ్యక్తి.

(సాహెబ్‌సింగ్ అహూజా ఆధారంగా)

పొడగరి, పొట్టితనాలు: మార్పడం సాధ్యమేనా?

రష్యన్ చక్రవర్తి 1 వ పీటర్ చాలాపొడగరి. పొడవాటి పైనిలుంటే అయిదు మీటర్లకు కిష్టం. అయనతాలూకు ఫిజియోగ్రాఫిస్ట్ రెజిమెంట్‌లో కనిష్ఠ మొదటి మనిషి ఎత్తు ఆరున్నర అడుగులు. అతడు చచ్చిపోయినప్పుడు అస్థిపంజరాన్ని జన్‌సర్రాపెర్‌లో ప్రదర్శనకు పెట్టి వాడు. రష్యాలో మొట్టమొదటి ప్రకృతి చరిత్ర ప్రదర్శనశాల అదే. రెండు శతాబ్దాల అనంతరం అదైనికుని కంకాళాన్ని సోవియెట్ పారిమోపెరా లజిసులు పరీక్ష చేశారు. ఎవ్వరో పరీక్షలో అతని ఎముకలు అసలు పిల్లవాడివి కలుపు పెట్టాయి. అతని పట్టు ఒక వ్యాధి పరిణామమని తేలింది.

ఈ శతాబ్దపు ఆరంభంలో 131-133 సెంటీమీటర్లు పొడవైనవారు 10 వేల మందికి ఒకరుండగా, నేడు వెయ్యి మందుండుతున్నారు, ప్రొఫెసర్ ఎన్. పెరెవిస్కీ ఈ ప్రముఖులోకంలో పొడవైనవాడు కజనస్ అనే విద్యార్థివాడని. అతడు 281 సెంటీమీటర్లు వున్నాడని చెప్పారు. తగిన శరీర నిర్మాణం వుండే రెండువరుసలపు ఎత్తు మూరులు ఎక్కితే, దాని ఎత్తు తనంతవుండేటం సాధారణంగా ఒక జబ్బు. హైపోఫిజిస్ ఎక్కువగా పనిచేయడం వలన అది వస్తుంది.

ఈ హైపోఫిజిస్ గ్రంథి మెదడులో వుంటుంది. ఇది చాలా చిన్నదేగాని చాలా ముఖ్యమైనది. ఇది సరిగా పనిచేయకపోవడం వల్లనే అంత ఎత్తు పెరగడం వస్తుంది. పెద్ద ఎత్తులు చాలా బలిష్ఠంగా వుంటూన్న భారం విస్తృతంగా వుంది. కాని, అది పొరపాటు. పొడుగులు ఎత్తు వుండేవాళ్ళ కన్న సాధారణంగా వాడు అనారోగ్యంగా వుంటారు. వారి ఎముకలు పొడవుగా వుంటాయి కాని బలంగా వుంటాయి, మృదువైన ధాతువులు గట్టిపడతాయి. ఫలితంగా వారు తరచు నీరసంతో బాధ పడుతుంటారు.

ఇంతవరకు ఈ ఎత్తు పెరగడాన్ని ఎన్ని వైద్యాలు చేసినా నిరోధించడం విషయంగా సాధ్యం కాలేదు. అయితే, కొన్ని ఫలితాలు కలగకపోలేదు. హైపోఫిజిస్ గ్రంథిలో ఏర్పడిన కంతిని ఎక్స్-రేతో ప్రసరింపచేయడం వల్లను, రేడియో ధార్మిక శక్తిగల కోబాల్టుతోను, రేడియో ధార్మిక శక్తిగల బంగారం, ఇట్రియమ్ సోలోపులను ప్రవేశపెట్టి అనుకూల ఫలితాలను సాధించగలిగారు.

హైపోఫిజిస్ చేత చురుగ్గా పనిచేయించే విషయంలో ఇంతకన్న మంచి ఫలితాలు కనబడ్డాయి. మనుష్యుని పెరుగుదలకు తోడ్పడే హార్మోన్లను హైపోఫిజిస్ తగు ప్రమాణంలో స్రవింపకపోతే అతను యావజ్జీవం వామనుడుగానే వుండిపోతాడు ప్రపంచంలో కెల్లా పొట్టివాడు సీలాండ్ అకిడే. అతని పొడవు 87 సెంటీమీటర్లు అంటే అప్పుడే పుట్టిన శిశువుకన్న పొట్టి అన్నమాట. టాడ్‌పోల్ (ఇంగ్లండు)పొడవు 56 సెంటీమీటర్లు. ఆడవాళ్ళు 121 సెంటీమీటర్లు, మగవాళ్ళు 130 సెంటీమీటర్లకు తక్కువవుంటే డాక్టర్లు వారిని పొట్టివాళ్ళ గనే లెక్కచేస్తారు. మనిషి పొడవు పెరగడంలేనిదే చిన్నప్పుడే తెలిసిపోతుంది. వారు రోగిష్టులుగా కనిపిస్తారు. బలహీనంగా, సతాదోన్నతికి అసమర్థులుగా వుంటారు. అయితే ఈ పొట్టివాళ్ళలో ఆరోగ్యవంతులైన మామూలు ఎత్తు బిడ్డల్ని కన్నవాళ్లు, దానా దుర్భాగ్యం వచ్చేవరకు జీవించి వాస్తవాన్నా వున్నారు. రష్యన్ డాక్టరు ఏ. టుచాపోవ్ 106 ఎళ్ళు బ్రతికిన ఒక వామనుడిని గురించి చెప్పారు.

పెరుగుదల ఆగిపోవడానికి చేసిన చికిత్సలు మంచి ఫలితాలనే ఇచ్చాయి. యూక్రెయన్‌లోని స్ట్రిప్రోపెట్రోవ్‌స్కీలోని డాక్టరు టి. గ్రిగొరొవిచ్ 1956 లో 11 మంది పొట్టివాళ్ళకు హైపో

పుస్తకాలు

జపాన్ — దాని ప్రజలు, ప్రభుత్వం, రాజ్యాంగం

జపానాలోనేమి, పరిమాణంలో నేమి జపాన్ ప్రపంచంలోని చిన్న రాజ్యాలలో ఒకటి. అయినా, అది మొత్తం ఆసియాలో సంపన్నదేశం. ప్రాథమికంగా అది వ్యవసాయదేశం. ఒక శతాబ్దంగా అది పారిశ్రామికంగా బాగా అభివృద్ధిచెందిన దేశం. అయితే, ఆదేసమయంలో తన వ్యవసాయక స్వభావాన్ని కూడా అది కోల్పోకుండా భద్రపరచుకొన్నది. దాన్నే మరొక విధంగా చెప్పాలంటే, ఆసియాలో అటు వ్యవసాయకరంగంలోను, ఇటు పారిశ్రామిక రంగంలోను అది బాగా పురోగమించింది.

వాడాపు కోటి జనాభా గల టోక్యో నగరం జపాన్ రాజధాని. అది ప్రపంచంలోని తక్కుటి పెద్ద నగరాలలో ఒకటి, అధునికమైన, సంపన్నమైన అమెరికన్ కాను అమెరికాలో వున్నట్టు భావింపజేసే నగరం అమెరికా వెలుపల ఒక్క టోకియో మాత్రమేనని ఒక అమెరికన్ గ్రంథకర్త అన్నారు.

టోకియోలో 25 వేల ప్రయివేటు మోటారు కార్లు వున్నాయి అక్కడ అరగంటకు ఒకటి. రెండు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఏ రోజూ వుండదు.

ఈ మహానగరంలో మరొక విషాదకరమైన విశేషమేమంటే ఇక్కడ వ్యభిచార గృహాలు పుష్కలంగా వున్నాయి ఒక్కొక్క వ్యభిచార గృహానికి నెలకు సగటున రెండు లక్షల "ఎన్నుల" ఆదాయం వస్తుంది. దారిద్ర్యం వల్ల ఆ గృహాలకు తమ ఆడపిల్లలను పంపే తల్లిదండ్రులకు మాత్రం సారీనా మూడు వేల "ఎన్నుల" ఆదాయం మాత్రమే వస్తుందట! కాగా, జపాన్‌లో భోగభాగ్యాలు, దుర్భరదారిద్ర్యం కాండవిస్తున్నవి.

ఇండియావలె కాకిరాయి మొదలైన ఖర్చులు జపాన్‌కు లేవు. అయినా, నౌకా నిర్మాణం జపాన్‌లో జరిగినంత చౌకగా ప్రపంచంలో మరెక్కడా జరగదు.

జపాన్ ఎంత ఆధునిక మైనప్పటికీ, యూరప్ వలెకాక, అది తన ప్రాచీన జీవిత విధానానికి సంబంధించిన పరిస్థితులను నిలుపుకుంటున్నది. ఉదాహరణకు సమష్టి కుటుంబ పద్ధతి అక్కడ ఇప్పటికీ వుంది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన యూరప్ దానికి ఏనాడో స్వస్తి చెప్పింది.

ఇప్పటి ఆర్థికాభివృద్ధి, జపాన్ ఎలా సాధింపబడగలిగిందన్నది ప్రశ్న. రాజకీయ వ్యవస్థ సుస్థిరంగాను, ఉత్తమంగాను వున్నప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాగలదు.

తమాషా ఏమంటే, జపాన్ అభివృద్ధిని తెలిపే సాహిత్యం మనదేశంలో ఎక్కువగా లేదు. "ది జాపనీస్ పొలిటికల్ సిస్టమ్" అనే ఈ గ్రంథం వ్రాయడం ద్వారా డాక్టర్ త్యాగి, శ్రీ భరద్వాజ ఈ లోటును తీర్చారు.

ఈ గ్రంథంలో 110 పేజీలు వున్నాయి. ఇది పదకొండు అధ్యాయాలుగా విభజింపబడింది. ముద్రణ, బైండింగ్ చక్కగా వున్నాయి. పీఠిక నుంచి కడపటిపుట వరకు ఈ గ్రంథంలో జపాన్‌ను గురించి దాని ప్రజలను గురించి వున్నయోగకరమైన సమాచారం వుంది. జపాన్ తొలి రాజ్యాంగం 1945 నాటి నూతన రాజ్యాంగం, భారతీయ రాజ్యాంగంలో దాని పోలికలు, భారతీయులహక్కులు, విధులతో జాపనీస్ ప్రజల హక్కులు, విధుల తారతమ్యం మొదలైనవి దీనిలో కలవు.

జపాన్ కొత్త రాజ్యాంగంలో రెండు విప్లవాత్మకమైన అంశాలు వున్నాయి.

అంతకు పూర్వం ఒకసారి రష్యాతోను, రెండవ సారి చైనాతోను, మూడవ సారి అమెరికాతోను యుద్ధంలో చిక్కుకున్న జపాన్ యుద్ధాన్ని విసర్జించడం ఈ రాజ్యాంగంలోని మొదటి విశేషం.

జపాన్ రాజ్యాంగంలోని రెండవ విశేషమేమంటే హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీల ప్రవర్తనను ఎన్నికలలో సమస్య చేయడాని అవకాశం కల్పించడం ఎన్నికల ఫలితాలను అనుసరించి అందుకు సంబంధించిన జడ్జీలు తమ పదవులను ఖాళీ చేయవలసి వుంటుంది.

ఈ రాజ్యాంగంలోని మరొక విశేషమేమంటే, మన దేశంలోవలెకాక, జపాన్ పార్లమెంటు ప్రధానిని ఎన్నుకుంటే, ఆయనను చక్రవర్తి ప్రధానిగా నియమిస్తాడు. పాతరాజ్యాంగం ప్రకారం మంత్రివర్గం చక్రవర్తికి బాధ్యత వహించాలి. ఇప్పటి రాజ్యాంగం ప్రకారం అది పార్లమెంటుకు బాధ్యతవహించాలి. తమ చక్రవర్తి సూర్యదేవుని వారసుడని జాపనీస్ ప్రజలవిశ్వాసం. అయినా, ఒక ప్రక్కన తమ చక్రవర్తిపట్ల విశ్వాసాన్ని కలిగివుంటూనే ప్రజాస్వామ్యం పట్ల జాపనీస్ ప్రజలు విశ్వాసాన్ని పెంపొందించుకొనడం విశేషం.

కేంద్ర మంత్రివర్గం వారుగు సంవత్సరాల పాటు అధికారంలో వుండడానికి జాపనీస్ రాజ్యాంగం అవకాశమిస్తున్నది. కాని, ఆచరణలో ఏ మంత్రివర్గం సంవత్సరన్నరకు మించి వుండదు. నేడు మన దేశంలో ప్రజాస్వామ్య ప్రియులందరిని ఆందోళనపరచుతున్న పార్టీల మార్పిడి బెడద జపాన్‌లో కూడా వుంది. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలు అపూర్వమైన విధానాన్ని రేకెత్తించిన సమన్వయకం పేరిట రాజకీయ పార్టీలకు విరాళాలివ్వడం జపాన్‌లో కూడా వుంది.

ఈ గ్రంథంలో ఇక అధ్యాయం జపాన్‌లోని స్థానిక సంస్థలను గురించి, మరొక అధ్యాయం అక్కడి న్యాయ వ్యవస్థను గురించి, వేరొక అధ్యాయం అక్కడి రాజకీయ పక్షాలను గురించి వివరిస్తున్నాయి. ఈ గ్రంథం చివరగల అనుబంధం ఇటీవల జపాన్‌లో జరిగిన ఎన్నికలు. దానిలో పార్లమెంటు రాజకీయ పక్షాలు, వాటికి ఓటర్ల నుంచి లభించిన శోడ్పాటులను గురించి వివరిస్తున్నది.

మొత్తంమీద ఈ గ్రంథంలో జపాన్ రాజ్యాంగం, రాజకీయ పక్షాలు, మంత్రివర్గ నిర్మాణపద్ధతి, న్యాయవ్యవస్థ, స్థానిక సంస్థలు మొదలైనవాటిని గురించి కుతూహలంతరమైన, ప్రయోజనకరమైన సమాచారాన్ని అందిస్తున్నది. జపాన్, దాని పరిపాలన వ్యవస్థను గురించి తెలుసుకొనగోరే ప్రతి భారతీయ రాజకీయ విద్యార్థికి ఇది అత్యంత ఉపయుక్తమైన గ్రంథం.

—టి. వి. ఎస్. చలపతిరావు

"The Japanese political System" By A. R. Tyagi & K. K Bhardawaj. Publishers-Atmaram & Sons' Kashmeregate. Delhi-6 Price Rs 5/-

ఢిల్లీలో ఇండో సోవియెట్ చర్చలలో పాల్గొన్న ఉభయ దేశాల ప్రతినిధివర్గాలు (ఎడమనుంచి మూడవ వ్యక్తి సోవియెట్ విదేశాంగ ఉపమంత్రి ఫిర్యుబిన్, కుడినుంచి మూడవ వ్యక్తి భారత విదేశాంగశాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి ఆర్. భగత్)

డి. హెచ్. లారెన్స్ — ఆంగ్ల సాహిత్యంలో ఆయన స్థానం

ఆంగ్ల సాహిత్యాన్ని అవగాహన చేసుకొంటున్న, అవగాహన చేసుకోవ ప్రయత్నిస్తున్న ప్రపంచ ప్రజానీకంలో డేవిడ్ హెర్బర్ట్ లారెన్స్ పేరు వినవినాలు కాని, ఆయన రచన అదమ పక్షం ఒక్కసారైనా చదవనివారుకాని వుండరనడం సత్యం. ఆంగ్ల సాహిత్యపరిశీలలో లారెన్స్‌కు అమూల్యమైన స్థానం ఉందనడం నిర్వివాదాంశం.

కవి జీవితానికి, కవితావ్యాసంగానికి పరస్పరం అనంతమైన సాన్నిహిత్యం కానరావడంలో ఆశ్చర్యంలేదు. అది సహజాతి సహజం. కవి రచనలో సామాజిక నీతి, స్వీయ జీవనగతి ప్రతిబింబిస్తాయి. అందుచేతనే కవి కవితను, రచయిత రచనను పూర్తిగా అర్థం చేసుకోవాలంటే కవి జీవితాన్ని పరిశీలించడం అత్యంతావశ్యకం అనిచెబుతారు అనుభవజ్ఞులు. వారి సంగతి ఎలా వున్నా విజ్ఞానికి కవి జీవితం పైకం కమనీయ కావ్యం అనేది తథ్యం.

డి. హెచ్. లారెన్స్ నాటింగ్ హాంపైర్‌లోని ఈస్ట్ ఉడ్ అనే పల్లెలో జాన్ ఆర్థర్ లారెన్స్, లిడియా లీయర్డు పాల్ అనే గని కార్మిక దంపతులకు నాలుగవ సంతానంగా 1885 సెప్టెంబర్ 11 వ తేదీన జన్మించాడు. అతనికి మొత్తం ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు వుండేవారు. చిన్నప్పుడు అతడు కొంచెం బలహీనుడవడంతోను ఎప్పుడు ఏదో విచిత్రమైన ఆలోచనలో వుండడంతోను తల్లి అతనిని కొంచెం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెంచింది. అందువల్లనే అతడు తల్లిని చెప్పలేనంతగా ప్రేమించేవాడు. తల్లికి కూడా అందరు తల్లులులాగే తన కుమారుడు డాక్టరోజాకు చాలా గొప్ప వ్యక్తి అవుతాడు అనేభావన మనస్సులో స్ఫురించి, ఇరుగు పొరుగులతో చెప్పుకొనేది.

డి. హెచ్. లారెన్స్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నప్పుడు మాత్రం ప్రతి తరగతి ప్రథమశ్రేణిలో కాకపోయినా మంచి మార్కులతోనే ఉత్తీర్ణు డయ్యేవాడు. లారెన్స్‌కు పదమూడేళ్ళు వచ్చేటప్పటికి ప్రాంతీయ పాఠశాలలోని ఉపకార వేతనాన్ని గెలుచుకొని నాటింగ్‌హామ్ హైస్కూలులో చేరాడు. కాని, పదహారవ ఏడు వచ్చేటప్పటికి ఆ హైస్కూలును వదలిపెట్టి నాటింగ్ హామ్‌లోని శాస్త్ర పరికరాలను తయారుచేసే ఒక సంస్థలో వారానికి పదమూడు షిల్లింగుల వేతనానికి కుదిరాడు. కాని మరికొద్ది కాలంలోనే అతడు ఆ పనికి స్వస్తిచెప్పి తనవల్లె ఈస్ట్‌ఉడ్‌లోని ఒక బ్రిటిష్ స్కూలులో చదువుకుంటూ చదువుచెప్పే ఉపాధ్యాయుడుగా చేరాడు.

వద్దనిమిది ఏళ్ళు వచ్చేసరికి ఉపాధ్యాయ వృత్తిలో వట్టం పుచ్చుకోడానికి నాటింగ్ హామ్ యూనివర్సిటీ కాలేజీకి బయలుదేరాడు. ఈ కాలంలోనే అతడు తన మొదటినవల "ది వైట్ పీకాక్" వ్రాయడానికి పూనుకొన్నాడు. తల్లికి కూడా అప్పుడే అంకురించిన కేన్సర్‌వ్యాధి దినదిన ప్రవర్ధమానమై 1910 లో ఆమెను పొట్టన పెట్టుకొన్నది. తల్లిపై తన ప్రేమను ప్రదర్శించుకోడానికి లారెన్స్ ఆమె చనిపోక ముందే తన మొట్టమొదటి నవలను ఆమె చదవడానికి వీలుగా ప్రత్యేకంగా ఖర్చుకు వెనుకాడకుండా అచ్చొత్తించాడు.

ఉపాధ్యాయ వృత్తి

లారెన్స్ నాటింగ్‌హామ్ యూనివర్సిటీ కాలేజీలో రెండేళ్ళు గడిపి ఉపాధ్యాయ వృత్తికి కావలసిన పట్టం పుచ్చుకొని "క్రాయ్‌డన్"లోని డేవిడ్‌సన్‌రోడ్ స్కూల్‌లో ఉపాధ్యాయుడుగా ప్రవేశించాడు. ఉపాధ్యాయవృత్తిలో వుంటూనే అతడు చాలా చిన్న కథలు, వ్యాసాలు, కొన్ని పద్యాలు వ్రాశాడు.

అక్కడే లారెన్స్‌కు ఫోర్ట్ మెడాక్స్ హ్యూఫర్‌తో పరిచయమైంది ఆయనే లారెన్స్‌ను విలియం హెచిమాన్ అనే ప్రచురణకర్తకు పరిచయంచేసి లారెన్ మొదటి నవల "ది వైట్ పీకాక్"ను ప్రచురించడానికి ఆయన దగ్గరకు పంపించేలా చేశాడు.

ఈ కాలంలోనే తల్లి దివంగతురాలవడంతో లారెన్స్‌కు నిరాశ, విసృహాలంకురించాయి. అప్పటికే లారెన్స్‌లో నాగరికత పట్ల బూటకం...అని అంకురించిన భావన మరింతగా ప్రబలి అతనిలో వేళ్ళు నాటుకొన్నది. ఈ భావనే రాను రాను ఎలా విస్తరించిందో మనం అతని నవలలలో చూస్తాం.

జనవరి 1911లో హెచిమాన్ "ది వైట్ పీకాక్"ను తన ప్రచురణల కింద ప్రచురించాడు. ఈ కాలంలో డి. హెచ్. లారెన్స్ వ్రాసిన కథలు, వ్యాసాలు పద్యాలు ఇంగ్లీషు రివ్యూ"లో ప్రచురింపబడ్డాయి. లారెన్స్ "క్రాయ్‌డన్"లో ఇంచు మించు రెండేళ్ళు ఉపాధ్యాయ వృత్తిలో గడిపాక ఆ పదవి నర్పుక రాజీనామా ఇచ్చాడు. అప్పట్నుంచి తన జీవిత కాలమంతా ఉద్యోగం చెయ్యకుండా తన రచనలమీదే గడిపాడు. లారెన్స్ ఉపాధ్యాయవృత్తికి రాజీనామా చేశాడుగానే జర్మనీలోని ఒక సంస్థ ఆయనను లెక్చరర్‌గా ఉండమని ఆహ్వానించింది కాని, లారెన్స్ ఆ ఆహ్వానాన్ని తిరస్కరించాడు. (కాని అతని మనస్సులో విభావాలకు, ఎదురుగా కనపడేజీవితానికి సమన్వయం కుదరక లారెన్స్ ఒకరకమైన సంపర్కానికు లోనయ్యాడు...ఏమిటి జీవితమంటే వీరందరూ నాగరికత అనే ముసుగులో అసలు జీవితపు అర్థాలను మరచిపోతున్నారు...అనివించింది లారెన్స్‌కు. ఆధునికోరిక అనేదికూడా నాగరికతకు బానిసఅయి అదిచెప్పినట్టు నడుచుకోవలసిందేనా ...ఒక రకమైన ఆవేశంతో లారెన్స్‌మనస్సు వాపోయింది. తను క్రొంగొత్తగా నాగరిక ప్రపంచాన్ని మార్చాలి...ఎలాగైనా సరే అనుకొన్నాడు, కాని, అతనికి తన భావాలేమిటో పూర్తిగా అవగాహన కలేపప్పటికి, దాని కోసం ప్రపంచమంతా తిరుగుదామనుకొన్నాడు. లారెన్స్‌కు, ప్రకృతికి, దాని లోతులను నగ్నంగా చూడగలిగే శక్తి ఆపారం...అందుకే మనం లారెన్స్‌వలె ప్రకృతిని వర్ణించిన వ్యక్తులను చాలా తక్కువ మందిని చూడగలం ప్రపంచ సాహిత్యంలో. జర్మన్ సంస్థ ఆహ్వానాన్ని తిరస్కరించినా లారెన్స్ ఇంచు మించు వెంటనే జర్మనీని చూడ్డానికి బయలు దేరి వెళ్ళి జర్మనీలోని బవేరియాలో ఆరు నెలలు గడిపాడు, తరువాత అక్కడ నుంచి ఇటలీకి, ఇటలీ నుంచి లేక్ గార్డా వెళ్ళాడు. ఈ కాలంలోనే 1912 మేలో అతని "ది ట్రెస్పాసర్" ప్రచురితమైంది.

1913 ఫిబ్రవరి నెల వచ్చేటప్పటికి లవ్ పోయమ్స్ అండ్ అదర్స్ అనేపద్య సంకలనం, 1913లో మే లారెన్స్ మూడవ నవల సన్స్ అండ్ లవర్స్ డక్‌వర్త్ అనే ప్రచురణ కర్త ప్రచురించాడు. [లారెన్స్ సన్స్ అండ్ లవర్స్‌లో తనకు తనతల్లిపై గల అపార ప్రేమను, తాను చిన్నప్పుడు పెరిగిన ఎరిసరాలు, తాను పనిచేసిన శస్త్ర పరికరాల సంస్థ మొదలైనవాటిని చక్కగా చిత్రీకరించాడు. ఈ నవలలో లారెన్స్‌కు నాగరికతపై ఉన్న దృక్పథం, అతని కొంగ్రొత్త "ఫిలాసఫీ ఆఫ్ లైఫ్" లీలగా గోచరిస్తాయి మనకు.]

తన నవల ప్రచురింపబడిన సమయానికి లారెన్స్ మ్యూనిచ్‌లో వున్నాడు. కాని, జాన్ కల్లా ఇంగ్లాండు తిరిగివచ్చి "బ్రాడ్‌స్టెయిర్స్"లో గడిపాడు. 1913 ఆగస్టులో మ్యూనిచ్‌కి తిరిగి వెళ్ళాడు, సెప్టెంబర్‌లో ఇటలీలోని "లిరిసి"కి వెళ్ళి 1914 జూన్ వరకు అక్కడే గడిపాడు.

ఇలాంటి రచనలెన్నో ప్రపంచ భాషల పద్యాలలో కానవస్తాయి. నేడు మనకు కరువు ఎక్కడ చూడనా కానవస్తోంది. నాటికి కటకట ఏర్పడింది. ఎక్కడా ఏ మాత్రం నీరు కానరాదనలేదు. అలాంటిపరిస్థితులు నేడేలేవు. పూర్వమూ ఉండేవి. ఒక కవి ఒక గ్రామం వెళ్ళి ఆ గ్రామంలో కనీస త్రాగడానికేనా నీరులేక బాధపడుతూ ఆ బాధలో కూడా చమత్కారంతో హాస్యంగా అంటాడు.

ఏమని ?—

"తిరిపె సరిద్దడాంధ్రా?"

"సిరిగలవానికి జెల్లును
తరుణుల వదునాడువేల దగఁబెండ్లాడన్
తిరిపెమున కిద్దడాంధ్రా
పరమేశా గంగవిడుము పార్వతి చాలున్"

"పరమేశా! ఆ విద్దపుకు లక్ష్యే స్వంతం కాబట్టి కావలసినంత బిత్తిర్యం వుంది. అందువల్లనే ఎవహాయపేలయుండికి ప్రియుడయిన హరుడు అర్థమయింది. నీకెందుకయ్యాయిద్దరు పెళ్ళాలు హరకోసం గంగను విడిచిపెట్టు. నీకు ఆ పార్వతి చాలులే" అంటాడు. నిజమే మరి. ఆ పరమేశ్వరుడే గంగను మనకు అనుగ్రహిస్తే ఇన్ని దారలే వుండవుగా!

తిట్టు కవిత్వం

అయితే, పూర్వకవులు కొంతమంది తమకు కిట్టనివారిని, పెట్టనివాళ్ళని తిడుతూ ఆక్షేపించడానికి కవిత్వాన్ని ఒక సాధనంగా ఉపయోగించుచున్నారు. దాని మన మన పెద్దలు తిట్టుకవిత్వమని పేర్కొన్నారు. అటువంటి తిట్టా కవిత్వానికి ప్రసిద్ధులు ఆడిదము సూరకవి, కూచిమంచి జగ్గకవి మొదలైనవారు అయితే, ఈ తిట్టుకవిత్వం కేవలం ఎదుటివారిని నిందించేదిగా మాత్రమే కాకుండా, మరొక అర్థం ద్వారా చమత్కారాన్ని స్తుంది. అలాటి రచనా చమత్కృతికి ఆడిదము సూరకవి, తమరాజైన విజయరామరాజును పొగుడుతూ ఇతరులను రాజులు కారని దూషిస్తూ వ్యంగ్యార్థంగా చెప్పే ఈ పద్యం గీటురాయి వంటిది.

"రాజు కనకక మూరి, రతిరాజు శరీర
హీనుడు, అందికా
రాజు దిగంబరుడు, మృగరాజు
గృహాంతర సీమవర్తి, మాపూస పా
ట్టి జయరామ రాజే రాజు కావి ఈ
రాజులు రాజులే భువి త
రాజులు కాక ధరాతలంబునన్"

ఒక వైపు ఈ భూమిమీద గల యితర రాజులు రాజులు కావని తమ ప్రభువైన విజయరామరాజునే రాజుగా పేర్కొంటాడు. ఇంకొక వైపు (రేరాజు) వంద్రుడు, మన్మథుడు, (రతిరాజు), శివుడు (అందికారాజు), సింహం (మృగరాజు) వారు రాజులు కాదు. అంటాడు. నిశ్చర్యం, నిర్కారం అనేవి కల మా విజయరామరాజే రాజుఅని ఇంకొక అర్థంలో చమత్కారంగా ఈ పద్యాన్ని చెప్పాడు.

ఇలా హాస్యాన్ని గురించి చెప్పుకుంటే ఎంతైనా వ్రాయవలసి వస్తుంది. ఆధునిక సాహిత్యంలో కూడా హాస్యం కానవస్తుంది. జలస్నాతం, ఆస్థిపంగార్ల పేరడీలు కూడా హాస్యానికి అనుకృతులే. నేడు మనకు ప్రత్యేకించి హాస్యంకోసం ఎన్నో పుస్తకాలు వున్నవి. కాబట్టి, రచయితలు రచనలలో నెక్కును తగ్గించి భారతీయ సంప్రదాయాలను ఆకళి చుకుని, ఆనందారోగ్యదాయకమైన చుమకైనహాస్యాన్ని అందించి, ప్రయోజనాన్ని కలిగిస్తారని ఆశిద్దాం.

తెలుగు సాహిత్యంలో హాస్యానికిగల స్థానం

సాహిత్యంలో హాస్యానికి ఒక ప్రత్యేక స్థానం వుంది. హాస్యంలేనిదే సాధారణంగా ఏ సాహిత్యమూ రాణించదు. హాస్యం మానవునికి ఆనందాన్ని మాత్రమే కాక ఆరోగ్యాన్ని కూడా కలిగిస్తుంది. అయితే ఏ రకమైన రచనద్వారా మనకు ఆనందం మాత్రమే కాకుండా ప్రయోజనం కూడా కలుగుతుందో అలాంటి హాస్యాన్ని అందివ్వాలి. హాస్యం పేరిట మోరటు పదాలను పుపయోగించి సాహిత్యాపచారం చేయరాదు.

ఆదినుంచి కూడా హాస్యరసయుత సాహిత్యానికి ఎంతో విశిష్టత ఉన్నట్టు కానవస్తుంది. అసలు హాస్యంఅంటే ఏమిటి? సాహిత్య దర్పణంలో ఈ విధంగా పేర్కొనబడింది.

"వికృతాకార వాగ్వేష చేష్టాదేర్యత్ర కావ్యేత్
హాస్యోహాస్యస్థాయీ భవః

ఆకార వాగ్వేష చేష్టలలోని వికారమే హాస్యానికి మూలం. అయితే, వికృత వేషధారణ వలన కలిగే హాస్యం కంటే వికృతమైన వాగ్వైభవవల్ల కలిగే హాస్యం అనంతానంద నిస్తుంది. దాన్నిబట్టి మనం వాగ్గతమైన హాస్యాన్నే ఉత్తమమైన హాస్యంగా పేర్కొనవచ్చు.

శ్రీ
ఆయపిల్ల
అనంతరామారావు

సాహిత్యంలో జానపద సాహిత్యమూ ఒక భాగమే కాబట్టి. దాన్నిగురించి కూడా చెప్పుకోవాలి. జానపద సాహిత్యంలో హాస్యరసానికి అధిక స్థానం వున్నటు కనబడుతుంది. అందుకే పల్లెపదుచుల నాయుడు బావతో సరసాలు, అలలతో వుండేటప్పుడు మధ్యవర్తిగా ఉండే తడికె పాటలు, అత్తకోడళ్ళను ఏ విధంగా సాధిస్తుందో చెప్పే సాధింపు పాటలు, పెళ్ళిళ్ళలో వధువు పక్షం వారిని వరుని పక్షంవారు ఏడ్పించే చమత్కారపు పాటలు హాస్యరసయుతంగా రమ్యంగా రసవత్తరంగా కానవస్తాయి. ప్రస్తుత వ్యాసంలో కేవలం కవిత్వసంబంధమైన హాస్యాన్నే వివరించదలచాను.

అది నుంచి ఆంధ్రులు హాస్యప్రియులే. అందుకే నేటివరకు మన హాస్యగాడు ప్రియస్నేహితుడైనాడు. నేటి బుర్రకథలలో, హరికథలలో, సినిమాలలో, నాటకాలలో అన్నిటా కూడా హాస్యానికి కూడా సముచిత చిత్తమైన స్థానాన్ని యిస్తున్నారు. మొట్టమొదటి హాస్యరచన అంటూ ఏదీలేదు. నాటి కవిత్రయం నుంచి నేటి యువకవుల వరకూ తమ రచనలలో అవసర హాస్యాన్ని అందిస్తూనే వున్నారు. నన్నెచోడుడు సన్నివేశసంబంధమైన హాస్యాన్ని సృష్టించడంలో దిట్ట, కవిబ్రహ్మ తిక్కనలో వాక్చియ వ్యంగ్యత కానవస్తుంది, చేమకూర వేంకటకవిలో శబ్ద చమత్కారం హాస్యాన్ని అందిస్తుంది. ఆడిదము సూరకవి ద్వంద్వార్థ ఏరచన ద్వారా హాస్యాన్ని అందించటంలో నేర్పరి. వీరంతా తమ రచనల ద్వారా ఒక్కొక్కడు ఒక్కొక్క తీరుగా హాస్యాన్ని అందించారు.

ఇకపోతే శతకాలలో కూడా మనకు హాస్యం కానవస్తుంది. రామలింగేశ, వేణుగోపాల, సింహాద్రినరసింహ శతకాలు సువిశిత హాస్యచమత్కారాలకు పీటు రాళ్లు అని చెప్పవచ్చు. అయితే, మనకు ఈ హాస్యం ఎక్కువగా చాటువులలో కానవస్తుంది.

ఒక కవి ఒక స్నేహితుని ఆహ్వానంపై ఒక వివాహానికి వెళ్లాడు ఆ పెళ్ళి పెద్దలు మాత్రం ఒకరినొకరు పొగుడుకుంటూ ఆ వివాహాన్ని జరిపిస్తున్నారు, అతని దృష్టికి అది ఎందుకు నచ్చలేదో ఏమో అతనంటాడు? ఏమని—

ఉష్ట్రములదైన వైవాహికోత్సవమున
గాన మొనరించినవి వేద్యగార్థభములు
ఎంత చక్కదనమ్మో, మరెంత
సుస్వరమ్మో
నా మెచ్చుకొనెను పరస్పరమ్ము"

"ఒంటెల పెళ్ళికి గాడిదలు గానం చేశాయట ఎంత చక్కదనమ్మో. ఎంత మంచిగానమో అని పరస్పరం పొగుడుకున్నాయట" ఎంత చక్కని రచన! హాస్యాన్ని అందిస్తూనేహెచ్చరిక చేస్తుంది. అవివేకులు, దుర్మార్గులతో చేతులు కలిపితే చెడ్డకార్యాన్ని చేస్తున్నప్పటికీ అదే మంచి దనుకొని పరస్పరం ఒకరి నొకరు మెచ్చుకుంటారు. కాని ఆ ఆనందం శాశ్వతం కాదు.

మరొక సంఘటన ఒక కవి ఒక గ్రామం వెళ్లాడు. అక్కడ ఒక సత్రంలో బస చేశాడు, పుష్టిగా తిని మంచంపై శయనానికి పుపక్రమించాడు. కాని, నల్లులు అతనిని నిద్రపోనిస్తేగా! నిద్రరాక ఆయన బాధతో చాటువుగా అంటాడు ఇలా—

"శివుడ్రదిని శయనించుట
రవి శుద్రదు మించుమంట రాజీవాక్షుం
డవిరళముగ శేషపుపై
పవళించుట నల్లి బాధపడ లేకనుమీ."

"శివుడు కైలాసగిరిని శయనించుట, సూర్య చంద్రులు ఆకసమున పవళించుట విష్ణుమూర్తి ఆదిశేషునిపై పవళించుట కేవలం నల్లి బాధపడలేకనే" అంటాడు ఆ కవి ఈ రచన గ్రామ సత్రాలచునీతిని వివరించి పైబడుచుంటి ప్రజల విముక్తికి తోడ్పడాలనే దృఢ ఉద్దేశ్యమై వుంటుంది తనవాదాన్ని కూడా ఇతరులకు హాస్యంగా అందించి అతనిని ఎంతటి హాస్యప్రియుడో కదా!

తెలుగు నాటక సమితి పోటీ ఫలితాలు

హైదరాబాద్, సెప్టెంబరు 14— ఎ.జి. ఆఫీసు తెలుగు నాటక సమితివారు ఆగస్టు 29,30 తేదీలలో నాటక పోటీలు ఏర్పాటు చేశారు.

మొదటిరోజు ముఖ్యఅతిథిగా శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ. రెండవరోజు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు వచ్చారు.

రవీంద్రభారతిలో రెండు రోజుల పాటు జరిగిన నాటక పోటీలలో "రెండు రెళ్ళు ఆరు"కు ప్రథమ బహుమతి "తారాబలం" నాటకానికి ద్వితీయ బహుమతి లభించాయి

ఉత్తమ నటుడుగా శ్రీ ఎస్. ఎస్. ఆర్ కె. కోటేశ్వరరావు (తారాబలం). ద్వితీయ నటుడుగా శ్రీ పి. పి. సుబ్బారావు (రెండు రెళ్లు ఆరు) ఉత్తమ హాస్య నటుడుగా శ్రీ తుల్లిపాటి రామచంద్రరావు (తారాబలం). ఉత్తమ నటిగా శ్రీమతి వి. మీనాక్షిమారి (దాహం తీరింది) ఎన్నుకోబడ్డారు.

బహుమతి ప్రదానోత్సవం శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గావించారు.

ఈ సందర్భంలో నృత్యాలు, ఏకపాత్రాభినయాలు, సంగీతం కూడా నిర్వహించబడినవి.

సమితి కార్యదర్శి శ్రీ ఎం. వి. రమణ సమితి కార్యక్రమాలను సమీక్షించారు.

ఈ నాటక పోటీలకు ఆంధ్రప్రదేశ్ అక్రెడిటెడ్ జనరల్ శ్రీ టి. రంగాచారి అధ్యక్షత వహించారు.

హైదరాబాద్, సెప్టెంబరు 14— తెలుగు మాతృభాష అయిన ఉత్తమ హిందీ రచయితలను ప్రతిసంవత్సరం సన్మానించే పథకం కింద 1968 69 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీవారు నిన్న శ్రీ జి సురవరం రెడ్డి, శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి కి తలకు రూ 8 రూపాయల ఎన్నుము బహూకరించవారికి ఏర్పాటయింది.

రాశిచక్రం

రాహు	శని		
	రాశిచక్రం		కుజ గురు
			సూర్య, శుక్ర బుధ, కేతు

15-9-68 మొదలు 21-9-68 వరకు

గ్రహస్థితి : మేషంలో శని; సింహంలో కుజ, గురువులు; కన్యలో సూర్య, కేతువులు, బుధుడు 20వ తేదీ ఉదయం 7 వరకు కన్యలో, తరువాత, తులలో; శుక్రుడు 21వ తేదీ వరకు గం. 2 వరకు కన్యలో, తరువాత తులలో; మీనంలో రాహువు; చంద్రుడు మిథున, కర్కాటక, సింహములలో—

* * *

వేరుశనగ వప్పు నూనె ధరలు ఈ వారం బాగా పెరుగుతవి.

మేషం : అశ్వని. భరణి, కృత్తిక, (1 పా.)

కొన్ని ముఖ్యమయిన పెద్ద ఖర్చులను గురించి డబ్బు సమస్యలు తలెత్తుతవి. కోర్టు కచేరీవ్యవహారాలుచికాకు పెడతాయి. కొన్ని గౌరవ పదవులు, బాధ్యతలు పైన పడుతవి. కాని, వాటి వల్ల మీరు పొందే అనుకూల ఉపయోగము ఏమీ లేకపోగా, శ్రమ ఎక్కువగా ఉంటుంది. వారం చివర రోజులలో స్థిరాస్తి పెంపుచేసుకొనేందుకు అవకాశాలు కనబడుతవి. 17, 18, 19 తేదీలలో విద్యావ్యవసాయాలలో విజయం, బంధువుల తాకిడి.

వృషభం: (కృత్తిక 2 పా. రోహిణి, మృగశిర 1, 2, 3. పా.)

ఈ వారం డబ్బు ఇబ్బందులు ఎక్కువ. బంధువర్గంలోని వారితో వ్యవహారపు పేచీలు తలయెత్తుతవి. ఎంతగా ప్రయత్నించినా పరిష్కారానికి రావు. ఈ చికాకులు ఇలా ఉండున్నా ఖరీదుగల స్థిరాస్తి సంపాదించుకొనగలుగుతారు. కుటుంబంలోని ఆప్తుల ఆరోగ్యం కొంత ఆశాంతి కలిగిస్తుంది. నౌకర్ల వంటివారితో వివాదాలు వస్తవి. బిందులు వస్తవి, 19 20 తేదీలలో వ్యవహారాలను గురించి దూరపు ప్రయాణాలు, దుష్టుల సహవాసం.

మిథునం : [మృగశిర 3, 4 పా, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

ఈ రాశివారికి ఈ వారం అనుకూలంగా ఉంటుంది. హోదా, గౌరవాలు పెరుగుతవి. వ్యవహారరంగంలో బాధ్యతలు ఎక్కువ అవుతవి. సాంఘిక కార్యాల బాధ్యతలు పైనవేసుకొనవలసి వస్తుంది. రాగస్తులతో కలిసిచేసే వ్యాపారాలలో లాభదాయకంగా ఉంటుంది. ఉద్యోగంలో పై అడుదరం ఎక్కువ. డబ్బు రాబడి పెరగదు, ఆరోగ్యం విషయంలో బాగా జాగ్రత్తగా వుండాలి. 20, 21 తేదీలలో రావలసిన డబ్బును గురించి తగాదాలు, అనారోగ్యం.

కర్కాటకం : (పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

డబ్బును గురించి ఇబ్బందివడరు. వ్యవహారాలలో ప్రోత్సాహకరంగానే ఉంటుంది. మీరు మీ స్వంత వ్యాపార, ఉద్యోగ విషయాలలో చేసే ప్రయత్నాలలో విస్తృతి ఎక్కువ అవుతవి. ఈ వారం ప్రారం

శ్రీ రాజ్ ఆర్ట్ ఫిలిమ్స్ వారు మొదటి షెడ్యూలు పూర్తిచేసిన సందర్భంలో నిర్మాత శ్రీ సుంకవల్లి తమ స్వగృహంలో చేసిన విందులో శ్రీ త్రివిక్రమరావు, శ్రీ ఎన్ టి. రామారావు, సావిత్రి, సుంకవల్లి

చిత్రజ్యోతి

తెలుగు చిత్రవార్తలు

చంద్రుడుగా శోభన్‌బాబు

రామకృష్ణ పిక్చర్స్‌వారి "తారాశశాంకం" చాలవరకు పూర్తి అయింది, ఇప్పుడు ఎడిటింగ్ జరుగుతున్నది. ఇందులో చంద్రుడుగా శోభన్‌బాబు చాలా అందంగా కనిపిస్తాడు. శోభన్‌బాబు మీద, దేవిక ఒక డ్రీమ్ సాంగ్‌ను రామకృష్ణవారు కలరులో చిత్రీకరణ జరపబోతున్నారు. ఈ చిత్రానికి ఈ సాంగ్ ఒక హైలెట్ అనిఅన్నారు నిర్మాత శ్రీ కె సత్యనారాయణ,

"ఉ. అంది అందాలతార, ఏమంది నా ప్రేమతార" అన పాటను నముదాల వ్రాయగా సుశీల, ఘంటసాల ఆలపించగా శోభన్‌బాబు, దేవికలపై చిత్రీకరణ కలర్‌లో జరుగుతుంది. శోభన్ బాబు "ఈ చంద్రుని పాత్రను చాలా కష్టపడి పోషించి పేరు తెచ్చుకుంటాను"అని అన్నారు.

ఇందులో శోభన్‌బాబు గుమ్మడి, కాంతారావు, ధూళిపాళ, నాగయ్య, బాలకృష్ణ, అల్లు రామలింగయ్య, మిక్కిలినేని, దేవిక సుకన్య, వాణిశ్రీ తదితరులు నటిస్తున్నారు. దర్శకత్వం: మానాపురం అప్పారావు. సంభాషణలు: నముదాల. కెమెరా: కె. సత్యనారాయణ, మ్యూజిక్: టి. వి. రాజు, కూర్పు: హరినారాయణ. ఆర్ట్: రాజేంద్రకుమార్. నిర్మాత కె, సత్యనారాయణ.

శ్రీ రామకథ

రేఖ అండ్ మురళీ ప్రొడక్షన్సువారి "శ్రీరామకథ" సెప్టెంబర్ నెలఖరులో గాని, లేక అక్టోబర్ నెలలో గాని ఆంధ్రదేశమంతటా విడుదల చేయాలని సంకల్పించారు.

ఇందులో హరనాథ్, జయలలిత లిరువురిపై "మధురా-మధురమైన నను పాలించరా నీ లీలా కళితేలించరా" అనే యుగళ గీతాన్ని స్వప్న దృశ్యంగా ఈస్ట్‌మన్ కలరీలో ప్రత్యేక ఆకర్షణీయంగా చిత్రీకరించబడింది.

ఈ చిత్రానికి రామాయణ గానాన్ని స్వకీయ నముదాల రాఘవాచార్యులు చక్కని సాహిత్యంతో వీనులవిందుగా రచించారు. రచన: వీటూరి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీ పద్మనాభం, సంగీతం: కోదండపాణి. కళ: గోఖలే ఛాయాగ్రహణం: సత్యనారాయణ, కూర్పు: హరినారాయణ.

వాణి డిస్ట్రిబ్యూటర్స్ వారు ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తారు.

"ఎవరు మొనగాడు?"

రసవత్తరమైన ఘట్టాలతో రమణీయంగా రూపొందుతున్న మోడరన్ థియేటర్స్ వారి "ఎవరు మొనగాడు"లో కాంతారావు, కృష్ణకుమారి, రాజశ్రీ, రామ్మోహన్, త్యాగరాజు, సత్యనారాయణ, చలం, రామదాసు, మీనాకుమారి, బేబీశాంతికళ, రాజేశ్వరి, జ్యోతి మున్నగువారు ముఖ్యభూమికలు పోషిస్తున్నారు. చిత్రం పగటికైగా తయారయింది.

మాటలు: రాజశ్రీ. పాటలు: వి నారాయణరెడ్డి, కొసరాజు, సంగీతం: పేదా, నిర్మాత, దర్శకుడు: ఆర్. సుందరం, విశాలాంధ్రలో ఈ సస్పెన్స్ సాంఘికం అవిల్ ఫిలిమ్స్ ఎంటర్ ప్రైజెస్ ద్వారా విడుదల కాగలదు.

"కథానాయకుడు"

శ్రీ ఎన్. టి. రామారావు, జయలలిత, నాగభూషణం, పద్మనాభం, రాజబాబు, రావి కొండలరావు మిక్కిలినేని, ముక్కామల, అల్లు రామలింగయ్య, మున్నగువారితో గోపాల కృష్ణ ప్రొడక్షన్స్‌వారు శ్రీ కె హేమాంబరధరరావు. దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రానికి "కథానాయకుడు" అని పేరు పెట్టారు. ఈ చిత్రానికి శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ మాటలు. కథ: ముళ్ళపూడి వెంకటరమణ, శ్రీ దాశరథి కొసరాజులు. పాటలు, శ్రీ టి వి రాజు సంగీతం సమకూర్చారు. ఈ చిత్రాన్ని పూర్ణవాణి రిలీజ్ చేస్తారు.

"పెళ్ళిరోజు"లో జమున, రేలంగి

శ్రీ రాజ్‌ఆర్ట్ ప్రొడక్షన్ నెం.1

నిర్మాత సుంకవల్లి తమ మొదటి షెడ్యూలు పూర్తి అయిన తరువాత తిరిగి అక్టోబరు 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు విజన్ నాగభూషణం ఇంట్లో ఏడు రోజులు వరసగా షూటింగ్ జరుగుతుంది. దానితో సగానికిపైగా చిత్రం పూర్తి అవుతుంది. తరువాత నవంబర్‌లో 30 రోజులు ఏకధాటిగా రోజు షూటింగ్‌తో మొత్తంచిత్రాన్ని పూర్తి చేసుకుంటారు.

ఇందులో రామారావు, కృష్ణ అన్నదమ్ములుగా, సావిత్రి, విజయనిర్మల అక్కచెల్లెళ్లుగా, నాగభూషణం, శోభన్‌బాబు, తండ్రి కొడుకులుగా, రాజబాబు, మీనాకుమారి. హాస్యపాత్రలు ధరిస్తున్నారు. ఇంకా వి. కృష్ణ, పుష్పకుమారి. గణేశ్, కుమ్మరి మాస్టరు. మాలతి, మొదలయిన వారు నటిస్తున్నారు.

కథ: దర్శకత్వం: కె. ఎస్, గోపాలకృష్ణ. కెమెరా: సంఖ్ సంగీతం: టి. వి. రాజు, సంభాషణలు: రాధాకృష్ణ, పల్లినిటి భరద్వాజ.

"షాగిర్ద్"లో నైరాబాను

చిత్రసమీక్ష:

"కహీదిన్ కహీరాత్"

సూరజ్ దేశభక్తుడైన పోలీసుఆఫీసర్, దొంగ బంగారం రవాణా చేస్తున్న ముఠాను పట్టుకోవాలికి మారువేషంతో ఆ ముఠాలో చేరుతాడు. అక్కడ వున్న ఒక నర్తకి అతడిని ప్రేమిస్తుంది. దొంగల రహస్యాలు తెలుసుకొనడానికి సూరజ్ కూడా ఆమెను ప్రేమిస్తున్నట్టు నటిస్తాడు. ఈమె కాక అతడిని ప్రేమించిన పూనం కూడా వుంది.

ఒకరోజున దొంగల గుహలో పూనంను చూచి సూరజ్, అతడిని చూచి పూనం విభ్రాంతి పొందుతారు. తామిద్దరు అక్కడికి ఎందుకు వచ్చిందీ ఎవ్వరూ చెప్పరు.

ఒక విమానంలో వస్తున్న దొంగ బంగారాన్ని తీసుకురావలసిందిగా ఒక రోజున దొంగల ముఠా నాయకురాలు ఇంద్రాణి సూరజ్‌ను ఆదేశిస్తుంది. ఈ విషయాన్ని సూరజ్ పోలీసులకు తెలియచేసి, విమానం వద్దకు వెడతాడు. పోలీసులు ఇంద్రాణిని అరెస్టు చేస్తారు. ఆమె తన సవతి తల్లి అని పూనం చెబుతుంది. దొంగల నాయకుడు వేరే ఉన్నాడని కూడా వెల్లడిస్తుంది.

ఇదంతా గందరగోళంగా వుంది. సూరజ్ న్యాయవాది సలహా కోరుతాడు. అతడు జెయిలులో ఇంద్రాణిని కలుసుకుంటాడు. ఆమె విచిత్ర పరిస్థితులలో మరణిస్తుంది. న్యాయవాదిపై అనుమానం కలిగి సూరజ్ అతనిని వెంబడించి, దొంగల ముఠా కార్యాలయాన్ని కనుక్కుంటాడు.

అపరిష్కృత ప్రశ్నలు ఇక్కడే ప్రారంభమవుతాయి. దొంగ ఆ స్థిరగారేనా? ఇద్దరు ప్రేయసుల ప్రియుడు సూరజ్ ఎవరిని చేసుకుంటాడు? మొదలైన ప్రశ్నలకు సినిమా చివరి భాగంలో ఆశ్చర్యకరమైన జవాబులు లభిస్తాయి.

సూరజ్‌గా విశ్వజిత్ మంచి బలంగా నటించాడు. పూనంగా నటించిన నన్నకు మంచి భవిష్యత్తు వుంది. నర్తకిగా హెలన్, న్యాయవాదిగా ప్రాణ్ల నటనను గురించి వేరే చెప్పనక్కరలేదు. కమ్మని సంగీతం, కన్నులపండువైన రంగులు; కమనీయమైన ప్రకృతిదృశ్యాలు, సస్పెన్స్‌వున్న ఈ క్రైమ్ చిత్రం అటు క్లాసును, ఇటు మాస్‌ను కూడా సమానంగా ఆకర్షిస్తుంది. దీని డిస్ట్రిబ్యూటర్స్ వెరైటీవారు.

—తుర్లపాటి

"నీల్ కమల్"లో వహీదారెహమాన్

రాజ్ ప్రొడక్షన్స్‌వారి చిత్రంలో విజయనిర్మల, కృష్ణ

"కుంకుమ భరణి"లో శోభన్‌బాబు

చిన్ని ప్రకాశ్, "కుంకుమ భరణి"లో హీరో శోభన్‌బాబు ఒక టిపికల్ పాత్రను హూందాగా నటించాడు. "లోగుట్టు పెరుమాళ్ళకెరుక" "కాంధోజురాజు కథ" "రక్త సింధూరం" "సత్యమే జయం" యిత్యాది చిత్రాలలో చక్కగా నటించి, అందాల స్టంటు హీరోగా ప్రేక్షకులచే కీహభాష్ అని పించుకున్న శోభన్‌బాబు ఒక జేమ్స్‌బాండ్ పాత్రలో నూతనత్వాన్ని సృష్టిస్తాడు.

శోభన్‌బాబు, రంగారావు, కాంతారావు, పద్మనాభం, గుమ్మడి, (గెస్టు) రాజనాల, అనంతమోహన్, అంజలి, రాజశ్రీ, గీతాంజలి, మొదలైన వారు నటిస్తున్న చిత్రానికి అదినారాయణరావు వీనుల విందైన సంగీతాన్ని కూర్చారు, రచన: జూపిటర్ నముదాల; దర్శకత్వం వేదాంతంరాఘవయ్య. నిర్మాత అక్టోబరులో లక్ష్మీ ఫిలిమ్స్ ద్వారా చిత్రాన్ని విడుదల చేస్తారు.



"ఉండమ్మా బొట్టుపెడతా"లో జమున, కృష్ణ

విజయవాడలో సినిమాలు

విజయా	బంగారుగాజులు
విజయా	శ్రీకృష్ణార్జున యుద్ధం
లక్ష్మి	భాగ్యచక్రం
జైహింద్	కలసొచ్చిన అదృష్టం
దుర్గాకళామందిరం	రాము
అలంకార్	షాగిర్ద్
రామా	బాంధవ్యాలు
ఈశ్వర్	జయంమనదే
మారుతి	నేనంటే నేనే
శేషమహాల్	బంగారు పిచిక
సరస్వతి	ఐస్టీలో భూతం
రాజమహల్	నిన్నే పెళ్ళాడుతా
శ్రీనివాస్	కహీదిన్ కహీరాత్
నవరంగ్	కాసనోవా 70
లీలామహల్	మోస్టిక్లైన్
దుర్గామహల్	లక్ష్మీనివాసం

"బంగారు సంకెళ్ళు"

రామినీడు దర్శకత్వంలో పూర్తి అయి విడుదలకు సిద్ధంగావుంది.

ఇందులో జమున, హరనాథ్ గుమ్మడి జి. వరలక్ష్మి, ప్రభాకరరెడ్డి, రాజబాబు, రమ్యాప్రభ, రావి కొండలరావు, అలు రామలింగయ్య, టి జి. కమలాబాయి, కాకరాల జ్యోతి, రాధిక, ముఖ్యభూమికల పోషించారు. బాలయ్య, రామకృష్ణ అతిథులుగా నటించారు.

"బంగారు పిచిక"లో విజయనిర్మల, చంద్రమోహన్

"ప్రార్థన" ఫిలిమ్స్ ప్రారంభం

"తల్లిప్రేమ" చిత్ర నిర్మాణ సారథుల్లో ఒకరైన శ్రీ ఎన్. నాథం ప్రార్థన ఫిలిమ్స్ తొలి సమర్పణగా ఒక సాంఘిక చిత్రాన్ని తెలుగు, మళయాళ భాషలలో ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వర సినీటోన్ స్టూడియోస్‌లో ప్రారంభిం చబడిన ఈ చిత్రానికి జి. విశ్వనాథం దర్శకత్వం నెరవుతున్నారు, అవార్డు అర్హతగల మాటలు, అర్థవంతమైన పాటలు, విజయా కృష్ణమూర్తి సంగీతం; భాస్కర్ రావు, బాబు, రాజు కళ, కత్తుల గోపాలకృష్ణ సహదర్శకత్వం నెరపుతున్న ఈ చిత్రాన్ని హడావుడిగా పూర్తి చేయాలని సంకల్పిస్తున్నారు కృష్ణ, రాజశ్రీ విజయలలిత, సత్యనారాయణ, రాజబాబు ఎం. అప్పారావు ప్రభృతులు నటిస్తున్నారు.

"నెఫ్టా" నాటక కళాపరిషత్తు పంచమ వార్షికోత్సవం

నెల్లూరు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యాన. 1961 జనవరి 15 నుంచి 22 వరకు "నెఫ్టా" నాటక కళాపరిషత్తు పంచమ వార్షికోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంలో నెల్లూరు టౌన్‌హాలులో భారీఎత్తున నాటక నాటిక, ఏకపాత్ర,బహుపాత్రాభినయ పోటీలు రాష్ట్రస్థాయిలో జరుపబడును. ప్రవాసాంధ్రులు సైతం ఈ పోటీలలో పాల్గొనవచ్చు. సినిమా నిర్మాతలు, దర్శకులు, నటీనటులు. ఇతర సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పోటీలు నిర్వహించబడును. దరఖాస్తులు పంపడానికి ఆఖరు తేదీ అక్టోబర్ 31.

వివరాలకు: కార్యదర్శి, "నెఫ్టా" నాటక కళాపరిషత్తు ప్రెస్‌క్లబ్, వియస్ డిస్ట్రిక్టు కోర్టు, నెల్లూరు-3

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 37

Applications are invited for undermentioned posts. Age as on 1.1.68 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. *Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified.* Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms., indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 14th October, 1968 (28th October, 1968 for applicants from abroad and for those in the Andamans and Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 12, 14 and 24 permanent. Posts at S. Nos. 6, 10, 11, 13, 15, 17, 18, 19, 20, 23 and 25 temporary but likely to become permanent. Posts at S. Nos. 2, 4, 16 and 22 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 1, 3, 5, 7, 8 and 9 temporary but likely to continue. Post at S. No. 21 temporary.

One post at (a) and post at (b) in S. No. 5, one post each at S. Nos. 8, 15 and 16, two posts at S. No. 25 and posts at S. Nos. 9, 13 and 17 reserved for Scheduled Castes candidates. Post at S. No. 24 and four posts at S. No. 25 reserved for Scheduled Tribes candidates. If no suitable candidates from these communities are available, all the above posts are to be treated as unreserved.

1. One Controller of Stores, Geological Survey of India, Ministry of Steel, Mines & Metals (Department of Mines & Metals). Pay Rs. 1300—60—1600. Age 45 years and below. Qualifications essential (i) Degree or diploma in Mechanical/Civil/Electrical/Mining Engineering of a recognised university/institute or equivalent. (ii) About eight years' experience (in case of degree holders)/fifteen years' experience (in case of diploma holders), in a responsible supervisory capacity, in a Government department or in a public body or in a private concern of repute in the control of engineering and scientific stores in all its aspects, viz., procurement, provision of stores and spares, receipt, issue, maintenance, disposal of unserviceable stores, damages, accidents, losses, thefts and all other aspects pertaining to stores and stores administration.

2. One Assistant Registrar General, India, Ministry of Home Affairs. Pay Rs. 1100—50—1400. Age 45 years and below. Qualifications essential (i) At least Master's degree in Statistics or Mathematics or Economics/Commerce (with Statistics of a recognised university or equivalent. (ii) Training in Demography of a recognised institution. (iii) About five years' experience in a responsible capacity in the field of Demography.

3. One Reader in Economics, Indian Cooperation Mission, Nepal, Ministry of External Affairs. Pay Rs. 700—40—1100 plus special allowances as admissible in Nepal. Age 45 years and below. Qualifications essential (i) At least second class Master's degree in Economics of a recognised university. (ii) About eight years' experience of teaching Economics including *at least three years' experience of teaching* post-graduate classes.

4. One Assistant Legal Adviser, Legal & Treaties Division, Ministry of External Affairs. Pay Rs. 900—50—1250. Age 45 years and below. Qualifications essential (i) Master's degree of a recognised university or equivalent in field of study regarding International Law and/or International Organisation. (ii) About ten years' experience in legal affairs, viz. legal practitioner, training or conducting/guiding research in International Law and/or in the Law of International Organisations.

5. (a) Three Programme Assistants, and (b) One Senior Programmer, Directorate of Equipment, Air Headquarters, Ministry of Defence. Pay for posts at (a) Rs. 325—15—475—EB—20—575, and for post at (b) Rs. 700—40—1100—50/2—1250. Age 30 years and below for posts at (a), and 40 years and below for post at (b). Qualifications essential: *For posts at (a)*: (i) Degree of a recognised university, with Statistics or Mathematics as a subject. (ii) Training in Programming on Electronic Computer, preferably Honey Well-400. *For post at (b)*: (i) Master's degree in Statistics or Mathematics (with Statistics) of a recognised university or equivalent. (ii) Training in Programming on Electronic Computer, preferably Honey Well-400. (iii) About five years' experience of operating mechanical tabulation equipment and of planning and supervising work on such equipment in a Government office, recognised institute or a business concern of repute.

6. Two Programmers, Central Water & Power Commission (Power Wing), Ministry of Irrigation & Power. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Mathematics or Statistics of a recognised university or equivalent. (ii) Two years' experience in actual programming on the Electronic Digital Computer and in the application of matrix theory, iterative procedures, numerical analysis, statistical methods, theory of probability etc. to engineering problems.

7. One Chief Chemist (Senior), Department of Airborne Mineral Surveys & Exploration, Ministry of Steel, Mines & Metals. Pay Rs. 700—50—1250. Age 40 years and below. Qualifications essential (i) M.Sc. degree in Inorganic Chemistry/Analytical Chemistry of a recognised university or equivalent. (ii) About seven years' experience in modern methods of chemical analyses of ores and minerals including about three years' experience in trace element geochemistry.

8. Two Geochemists, Department of Airborne Mineral Surveys & Exploration, Ministry of Steel, Mines & Metals. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential (i) Same as (i) in item 7 above. (ii) About two years' experience in modern methods of chemical analyses of ores and minerals including experience in trace element geochemistry.

9. One Senior Research Officer (Science), Education Division, Planning Commission. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) M.Sc. degree in Physics or Chemistry or Botany or Zoology of a recognised university or equivalent. (ii) About five years' experience of scientific and industrial research.

10. Six Senior Scientific Officers Grade II, Vehicle Research & Development Establishment, Ahmednagar, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) Second class degree in Mechanical or Automobile Engineering of a recognised university or equivalent. (ii) Two years' experience in research/design and development in the field of mechanical and/or automobile *engineering.*

11. One Junior Scientific Officer, Agriculture Research Unit (Detachment), Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age preferably below 30 years. Qualifications essential (i) Second class Master's degree in Botany or Horticulture or Agriculture with specialisation in Horticulture of a recognised university or equivalent. (ii) About two years' experience of research in production, maintenance and breeding of vegetable crops as evidenced by published work.

12. One Automobile Engineer, Transport Department, Himachal Pradesh Government, Simla. Pay Rs. 500—30—800. Age 40 years and below. Qualifications essential (i) Degree or diploma in Automobile Engineering of a recognised university or equivalent *or* Degree in Mechanical Engineering. (ii) About five years' experience in supervisory capacity in automobile firm of repute, preferably in nationalised undertakings.

13. One Lecturer in Commerce, Ghanapriya Women's College, Imphal, Government of Manipur. Pay Rs. 350—30—500—EB—30—680—EB—35—925. Age 30 years and below. Qualifications essential (i) At least second class Master's degree in Commerce of a recognised university or equivalent. (ii) About three years' teaching experience.

14. One Assistant Director, Chemical Section, Forensic Science Laboratory, Chandigarh Administration. Pay Rs. 500—25—600—40—800—50—1000. Age 35 years and below. Qualifications essential (i) M.Sc. in Chemistry or Forensic Science of a recognised university or equivalent. (ii) About five years' research experience in analytical methods as evidenced by published papers.

15. Four Assistant Inspecting Officers (Timber), Directorate General of Supplies & Disposals. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i) B.Sc. degree with Botany of a recognised university *or* Diploma in Forestry (Ranger's Course). (ii) About five years' practical experience in inspection of bulk timber, such as *logs*, squares, *beams*, sleepers and other sawn timbers.

16. Two Assistant Engineers (Civil), Department of Lighthouses & Lightships, Ministry of Transport & Shipping. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential: A degree in Civil Engineering of a recognised university, preferably with about one year's experience as Civil Engineer. *OR A diploma* in Civil Engineering of a recognised institution with about seven years' experience as Civil Engineer.

17. One Scientific Assistant (Physical), National Test House, Calcutta, Ministry of Works, Housing & Supply. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential: M.Sc. or M.Sc. (Tech.) degree in Applied Physics *or* A degree in Electrical Engineering *or* M.Sc. degree in Physics with specialised knowledge of Advanced Electrical Measurements or equivalent.

18. One Professor in Forensic Medicine, Goa Medical College, Panjim. Pay Rs. 1100—50—1400 plus non-practising allowance @ 25% of pay subject to a maximum of Rs. 400 p.m. Age 50 years and below. Qualifications *essential (i) A recognised* medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should *fulfil the condition stipulated in sub-section* (3) of Section 13 of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate qualifications such as M.D.(Path.), M.D./M.R.C.P./F.R.C.P. with diploma of D.F.M., M.D./M.R.C.P. with Forensic Medicine as a special subject, or equivalent. (iii) About *twelve years' standing in the profession with* at least five years' teaching experience in the subject in a medical college/teaching institution as Associate Professor/Assistant Professor/Reader or equivalent, after the requisite post-graduate qualifications.

19. One Professor of Medicine, Goa Medical College, Panjim. Pay Rs. 1100—50—1400 plus non-practising allowance @ 25% of pay subject to a maximum of Rs. 400 p.m. Age 50 years and below. Qualifications *essential (i) Same as (i) in item 18* above. (ii) Post-graduate qualifications in Medicine, such as M.D., M.R.C.P., F.R.C.P., F.R.F.P.S.(P) (Glasgow), or equivalent. (iii) Same as (iii) in item 18 above.

20. One Lecturer in Physiology, Goa Medical College, Panaji, Government of Goa, Daman & Diu. Pay Rs. 530—30—650 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p.m. Age 30 years and below. Qualifications essential: Same as (i) in item 18 above.

21. *One Pathologist In G.D.O.* Grade I of Central Health Service Class I, Ministry of Health, Family Planning & Urban Development. Pay Rs. 450—30—660—EB—40—1100—50—1250 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 p.m. (Two advance increments in case the candidate possesses post-graduate diploma and four advance increments if he possesses post-graduate degree will be given over and above the pay that may be fixed under the specified scale). Age 35 years and below. Qualifications essential (i) Same as (i) in item 18 above. (ii) Post-graduate qualifications in Pathology and Bacteriology, e.g., M.D. (Path.), M.D. (Path. & Bact.), M.Sc. (Path.), M.Sc. (Path. & Bact.), Ph.D. (Path. & Bact.), D.Sc. (Path. & Bact.), D.C.P., D.P.B., D.(Bact.). (iii) Five years' experience after registration as a medical graduate.

22. (i) One Gynaecologist, and (ii) One Staff Surgeon (Obstetrics & Gynaecology), Ministry of Health, Family Planning & Urban Development, Specialists' Grade of Central Health Service Class I. Pay Rs. 600—40—1000—EB—30—1300 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 p.m. Age 45 years and below. Qualifications essential (i) Same as (i) in item 18 above. (ii) Post-graduate qualifications, e.g. M.D., M.O., M.R.C.O.G., F.R.C.S. or M.S. (Gynaecology), D.G.O. or equivalent. (iii) At least three years' (for post-graduate degree holders) and five years' (for post-graduate diploma holders) work in a responsible position connected with the speciality.

23. One Assistant Surgeon, Grade I (Dentist), Andamans & Nicobar Islands, Ministry of Health, Family Planning & Urban Development. Pay Rs. 325—25—500—30—590—EB—30—800 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p.m. Age 30 years and below. Qualifications essential (i) A qualification included in Part I and Part II of the Schedule to the Dentist Act, 1948. (ii) About one year's post-graduate training in a recognised dental institution. (iii) About three years' experience of dental work in a hospital or in private practice.

24. One Master in Physics, Rashtriya Indian Military College, Dehra Dun. Pay Rs. 325—15—475—EB—25—500—30—680. Age 35 years and below. Qualifications essential (i) At least second class M.Sc. degree in Physics of a recognised university or equivalent. (ii) Degree or diploma in teaching or about three years' teaching experience in a recognised school/college.

25. Thirteen Sub-Deputy Collectors, Government of Tripura. Pay Rs. 275—15—350—20—390—EB—20—550—EB—20—650. Age 25 years and below. Qualifications essential: Degree of a recognised university.

CORRIGENDA

1. One Medical Officer (Physician) in the Specialists' Grade of Central Health Service Class I, Ministry of Health, Family Planning & Urban Development. Reference item 17 of Commission's Advertisement No. 22 published on 1-6-68. It is notified for general information that the number of posts has since increased from one to eight. One out of the eight posts is reserved for Scheduled Castes candidates, if such a suitable candidate is available otherwise to be treated as unreserved. Other conditions remain unchanged. Closing date for receipt of applications extended to 7-10-68. Candidates who have already applied need not apply again.

2. One Research Assistant (Literary Criticism), Commission for Scientific & Technical Terminology, Ministry of Education. Reference item 10 of Commission's Advertisement No. 32 published on 10-8-68. It is notified for general information that recruitment to this post has since been cancelled. Application fee paid by the candidates who applied in response to the advertisement will be refunded in due course.

560(24)/68

మాస్కో ఒడంబడిక పూర్తి అమలుకు ప్రాగ్ నిర్ణయం

వార్సా దేశాలతో స్నేహసంబంధాల అభివృద్ధికి

అభిలషిస్తున్నట్టు ప్రధాని సెర్నిక్ ప్రకటన

పత్రికలపై తిరిగి కంట్రోలు విధింపుకు చెకొస్లొవాక్ నేషనల్ అసెంబ్లీ సమ్మతి

ప్రాగ్, సెప్టెంబరు 14—

మాస్కో ఒప్పందాన్ని అక్షరాలా పాటించడానికి చెకొస్లొవాకియా ప్రభుత్వం నిర్ణయించింది వార్సా సంధి రాజ్యాలతో స్నేహ సంబంధాలను పటిష్టం చేసుకొనాలన్న అభిమతాన్ని కూడా ప్రాగ్ ప్రభుత్వం వ్యక్తం చేసింది

పత్రికలపై ఆంక్షలను తిరిగి విధించాలన్న నిర్ణయాన్ని చెకొస్లొవాకియా నేషనల్ అసెంబ్లీ ఆమోదించింది.

పశ్చిమ జర్మనీలో వున్న దేశ సరిహద్దుల భద్రతకు హామీ నివ్వాలని కూడా చెకొస్లొవాకియా ప్రభుత్వం నిర్ణయించినట్టు ప్రధాని అల్బ్రిచ్ట్ సెర్నిక్ విన్న పునరుద్ఘాటించారు.

ఇతర వార్సా సంధి దేశాలతో స్నేహ సంబంధాలను పటిష్టం చేసుకొనాలని తమ భద్రతకు హామీ నివ్వాలని కూడా చెకొస్లొవాకియా ప్రభుత్వం అభిలషిస్తున్నట్టు నేషనల్ అసెంబ్లీలో ప్రధాని సెర్నిక్ వివరించారు.

చెకొస్లొవాకియా రివిజిక్ సార్వభౌమాధికారం కలదనన్న వాదనను ప్రధాని సెర్నిక్ విన్న త్రోసిపుచ్చారు.

పార్లమెంటులో ప్రధాని సెర్నిక్ ప్రసంగిస్తూ, చెకొస్లొవాకియాలోని ధోరణులు సోషలిజం ప్రయోజనాలకు ప్రమాదకరమని "కొన్ని దేశాలు" నిర్ణయించినట్టు వివరించారు. ఈ నిర్ణయం ఫలితంగానే వార్సా సంధి దేశాల సేనలు చెకొస్లొవాకియాను ఆక్రమించినట్టు ఆయన చెప్పారు.

అయితే "సామ్రాజ్యవాద" శక్తుల విద్రోహ కార్యకలాపాల ప్రమాదాన్ని ప్రభుత్వం ఎన్నడూ తప్పుగా అంచనా వేయలేదని. ఆ శక్తులపై తగు చర్యలను తీసుకొనడానికి ప్రభుత్వం సన్నద్ధం అవుతున్న సమయంలో వార్సా సంధి దేశాల సేనలు దేశంలోకి ప్రవేశించాయని ఆయన వివరించారు.

సోవియెట్ సేనల ఉపసంహరణ

దేశం నుంచి సోవియెట్ క్రమేపీ సేనల ఉపసంహరణ విషయమై మాస్కోలో చర్చలు జరుగుతున్నవని ప్రధాని ప్రకటించారు.

దేశంలో మామూలు పరిస్థితి పునరుద్ధరించబడడానికి ముందుగానే సేనల ఉపసంహరణ జరగాలన్న వాదనను శ్రీ సెర్నిక్ త్రోసిపుచ్చారు.

మాస్కో ఒడంబడికను అక్షరాలా పాటించడం జరగగలదని ఆయన స్పష్టం చేశారు.

నూతన జాతీయ రక్షణమండలి

నూతన జాతీయ రక్షణమండలి త్వరలో ఏర్పాటు చేయడం జరగగలదని ప్రధాని సెర్నిక్ ప్రకటించారు.

తమ దేశ వ్యవహారం గురించి భ్రదతా సంఘం ప్రమేయాన్ని చెకొస్లొవాకియా కోరడం లేదని, తమ దేశాన్ని ఆక్రమించిన దేశాలతో స్వయంగా సంప్రతింపులు జరిపి సమస్యను పరిష్కరించుకొనడమే కూడా ప్రభుత్వం నిర్ణయించినట్టు సెర్నిక్ చెప్పారు.

ప్రభుత్వం విధానానికి నేషనల్ అసెంబ్లీ ఆమోదం

ప్రధాని అల్బ్రిచ్ట్ సెర్నిక్ పెక్కు గంటల పాటు వివరించిన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెకొస్లొవాకియా నేషనల్ అసెంబ్లీ విన్న రాత్రి ఏకగ్రీవంగా ఆమోదించింది.

పత్రికలపై కంట్రోలుతిరిగి విధింపుకు జారీచేసిన చట్టాన్ని కూడా అసెంబ్లీ ఆమోదించింది.

ప్రధాని సెర్నిక్ ప్రకటన

వార్సా సంధి దేశాల సేనలు చెకొస్లొవాకియాలోకి ప్రవేశించడానికి కొంచెం ముందుగా దేశంలోని "విద్రోహ కార్యకలాపాలను" గురించి చెకొస్లొవాకియా నాయకత్వం తప్పుగా అంచనా వేసినదన్న వాదనను ప్రధాని సెర్నిక్ విన్న త్రోసిపుచ్చారు.

అయితే "సామ్రాజ్యవాద" శక్తుల విద్రోహ కార్యకలాపాల ప్రమాదాన్ని ప్రభుత్వం ఎన్నడూ తప్పుగా అంచనా వేయలేదని. ఆ శక్తులపై తగు చర్యలను తీసుకొనడానికి ప్రభుత్వం సన్నద్ధం అవుతున్న సమయంలో వార్సా సంధి దేశాల సేనలు దేశంలోకి ప్రవేశించాయని ఆయన వివరించారు.

సోవియెట్ సేనల ఉపసంహరణ

దేశం నుంచి సోవియెట్ క్రమేపీ సేనల ఉపసంహరణ విషయమై మాస్కోలో చర్చలు జరుగుతున్నవని ప్రధాని ప్రకటించారు.

దేశంలో మామూలు పరిస్థితి పునరుద్ధరించబడడానికి ముందుగానే సేనల ఉపసంహరణ జరగాలన్న వాదనను శ్రీ సెర్నిక్ త్రోసిపుచ్చారు.

మాస్కో ఒడంబడికను అక్షరాలా పాటించడం జరగగలదని ఆయన స్పష్టం చేశారు.

నూతన జాతీయ రక్షణమండలి

నూతన జాతీయ రక్షణమండలి త్వరలో ఏర్పాటు చేయడం జరగగలదని ప్రధాని సెర్నిక్ ప్రకటించారు.

తమ దేశ వ్యవహారం గురించి భ్రదతా సంఘం ప్రమేయాన్ని చెకొస్లొవాకియా కోరడం లేదని, తమ దేశాన్ని ఆక్రమించిన దేశాలతో స్వయంగా సంప్రతింపులు జరిపి సమస్యను పరిష్కరించుకొనడమే చెకొస్లొవాకియా అభిమతమని ప్రధాని సెర్నిక్ స్పష్టం చేశారు.

సోవియెట్ యూనియన్‌తోను, ఇతర వార్సాసంధి రాజ్యాలతోను సేనల ఉపసంహరణ విషయమై త్వరలో సంప్రతింపులు ప్రభుత్వం స్థాయిలో ప్రారంభం కాగలవని ఆయన చెప్పారు.

ప్రెసిడెంట్ స్వొబోడా వివరణ

ప్రధాని సెర్నిక్ తరువాత, ప్రెసిడెంట్ స్వొబోడా ప్రసంగిస్తూ, దేశ భద్రతకు ప్రమాదం ఏర్పడిన అతిక్లిష్టమైన తరుణంలో తమను నిలవరచినందుకు చెకొస్లొవాకియా ప్రజలకు, అసెంబ్లీకి కృతజ్ఞతలు తెలిపారు.

మాస్కో ఒడంబడిక అన్నివిధాలా అనుకూలమైన పరిష్కారమని, దానిని ప్రజలు గౌరవించాలని ప్రెసిడెంట్ స్వొబోడా విజ్ఞప్తిచేశారు.

ప్రపంచ పార్లమెంటరీ సంఘం నుంచి రష్యా ప్రతినిధి వాకౌట్

లిమా, (పెరూ) సెప్టెంబర్ 14—చెకొస్లొవాకియాపై వార్సా సంధి రాజ్యాల సేనల ముట్టడిని ఖండిస్తూ, ఒక తీర్మానాన్ని ఆమోదించినందుకు నిరసనగా సోవియెట్ యూనియన్, మరి నాలుగు ఇతర కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు నిన్న రాత్రి ఇక్కడ జరిగిన ప్రపంచ పార్లమెంటరీ సంఘం సమావేశంనుంచి వాకౌట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు, నాగార్జునసాగర్ కుడి కాలువ

టెండరు నోటీసు

నెంబర్లు : 10/65–66 (లింగంగుంట్ల సర్కిలు) మరియు 2/68–69 (కారెంపూడి సర్కిలు) లేటీలు పొడిగింపు

1. ఈ దిగువ సుదహరించిన పనులకుగాను టెండర్లు తీసుకొనుటకు మరియు తెరుచుటకు, తేదీ 28.9.68 సాయంత్రము 4.00 గం॥వరకు పొడిగింపబడినది.

1. నాగార్జునసాగర్ కుడికాలువ (ఉడిజర్ల డిస్ట్ కట్) మై 67/6 + 00 నుండి 69/3 + 427 వరకు త్రవ్వుట
2. —దిటో— మై 64/2 + 588 నుండి 65/2 + 588 వరకు త్రవ్వుట
3. —దిటో— మై 65/2 + 588 నుండి 66/3 + 330 వరకు త్రవ్వుట
4. —దిటో— మై 66/3 + 330 నుండి 67/6 + 00 వరకు త్రవ్వుట
5. —దిటో— మై 69/3 + 427 నుండి 70/1 + 399 వరకు త్రవ్వుట
6. —దిటో— మై 70/1 + 399 నుండి 70/7 + 399 వరకు త్రవ్వుట

2. టెండరు ఫారములు, తేదీ 21.9.68 నుండి 27.9.68 వరకు ఆఫీసు పని వేయు దినములలో ఉదయం 10.30 గం॥ నుండి సాయంత్రము 5 గం॥ వరకు యివ్వబడును.

3. పై పనుల టెండరు ఫారములకొరకు దరఖాస్తులను తేదీ 20.9.68 వరకు తీసుకొనబడును.

4. పై సుదహరించిన టెండరు నోటీసులకు యీ దిగువ సవరణ చేయబడినది.

(1) నాగార్జునసాగర్ కుడి కాలువ మై 67/6 నుండి మై 69/3 + 427 వరకు త్రవ్వవలసిన పనికొరకు. లింగంగుంట్ల సర్కిలు టెండరు నోటీసు నెం. 10/65–66 లో నిర్ణయించిన ధరావతు సొమ్ము రు. 1,07,500 నుండి రు. 70,000 వరకు మార్పు చేయబడినది.

(2) రీచి మై 67/6 నుండి మై 69/3 + 399 కు బదులు మై 67/6 నుండి 69/3 + 427 గాను, మరియు రీచి మై 69/3 + 399 నుండి మై 70/1 + 399 కు బదులు మై 69/3 + 427 నుండి మై 70/1 + 399 గాను సవరింపబడినది.

సి. కె. లోగనాథన్,
సూపరింటెండెంగు ఇంజనీరు,
నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిలు,
కారంపూడి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

తొన్నకు పొడుపుటిగల బెడదనుంచి అదర్శమైన నివారణ మార్గం!

థైమేట్ ఫారేట్ 10-జి
సిస్టెమిక్ క్రిమిసంహారిణి.

థైమేట్ ఫారేట్ 10-జి వలన మీకు కలుగు ప్రయోజనాలు

● 8 మొదలు 8 వారాలవరకు మీ మొక్కలను పొడుపుటీగలు, తదితర క్రిముల బారినుండి రక్షిస్తుంది.
● క్షమైన పెరుగుదల దశలలో కాబ్రిడ్ రకం తొన్న పంటను కాపాడుతుంది— తూసారానికి గ్రాన్యూల్సును ఒక్కసారి వాడితేచాలు.
● దృఢమైన పంటనిచ్చి, ఎకరా దిగుబడులు ఎక్కువ చేస్తుందని దేశంలో పలు చోట్ల జరిపిన పరీక్షలవలన ఋజువైంది
● కంటికి అగుపడని కీటకాలు గూళ్లనుంచి గూడ రక్షిస్తుంది.
● మొక్కలలో అంతర్గతంగా ఇది పనిచేస్తుంది కనుక, వాతావరణంనుంచి సంరక్షణ కల్పిస్తుంది.
● వాడుట అతిసులభం... వాగబెట్టాక్షలో విత్తనాలన్న 2.5 మొదలు 5 సెం.మీ. (అంగుళంనుంచి రెండు అంగుళాలవరకు) తూసారంలోవలె ఈ గ్రాన్యూల్సును వేయాలి. ఈమందుకు సరాసరి విత్తనాలు తగలకుండా తగు శ్రద్ధ తీసుకొనుట అవసరం.
● ప్రత్యేక పాదనాలలో కలపవలె, పల్లుట ప్రమేయంలేదు. వాడకమునకు అయ్యే ఖర్చు చాలా తక్కువ.
● వాడుట క్షేమకరం. ఏ ప్రమాదాలు వాటిల్లవు.

రానున్న విత్తులు చల్లు సమయంలో థైమేట్ ఫారేట్ 10-జి వాడండి పొడుపుటీగల బాధను మొదలే తుదిముట్టించండి.

వాడకం మోతాదు : ఎకరానికి 7 కి.గ్రా. (దున్నినవరుసలో మీటరుకు 1.5 గ్రా.)

థైమేట్ ఫారేట్ 10-జి సూచిత మే ఆధునాతనాలకు వీరిని సంప్రదించండి., ఎగ్రికల్చరల్ ఆఫీసర్ :

CYANAMID

ఎగ్రికల్చరల్ డివిజను
సైనమిడ్ ఇండియా లిమిటెడ్
పో. బా. 6577, బొంబాయి-18.

ప్రపంచమంతా వ్యవసాయరంగానికి కృషి చేస్తోంది

ఆకాశవాణి

సోమవారం సెప్టెంబర్ 16

విజయవాడ

357 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తి రంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తి ముక్తావళి, 6.50 పాలం వనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ వలె, 7.45 సంగీత శిక్షణ, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 చిత్ర తరంగిణి ఫిల్మ్‌సంగీతం, 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 రూపకం, 6.30 ఉభయకుశలోపరి-శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 6.45 గాంధీజీ ఆత్మకథ పఠనము, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటనీమలు, 7.45 వికాసతరంగిణి, 8.40లలితసంగీతం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే 9.30 జానపదగేయాలు, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (7.40 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తి రంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్షితదాస్, 7.45 వాద్యసంగీతం, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లములో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ఆత్మకథ, 7.45 వికాస తరంగిణి, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచిరిలే, 9.30 జానపదగేయాలు, 10.30ఆంగ్లంలోవార్తలు, 10.40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

238 మీ (1260 కిలోసై)

మ॥ 2.00 శాస్త్రీయసంగీత్, 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంసంగీత్, 8.00 కన్నడ కార్యక్రమం, 8.00 చిత్రపథ్‌సే, 9.15 ఉర్దూలోవార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.00 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.30 నేటికార్యక్రమవివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు, 8.45 చిత్రగానం, 9.45 సంగీత మంజరి, 10.00 నాదస్వరం, 10.30 మధురగీతం, 10.45 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 5.30 సంగీతపాఠం 5.45 మెల్లిశై, 6.00 విరామ సంగీతం, 6.15 కార్యక్రమ వివరణ, వాణిజ్యవార్తలు 6.30 వాద్యసంగీతం, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.30సంస్కృత కార్యక్రమం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.30 గాంధీజీ ఆత్మకథ పఠనం 9.45 రాగం, తానం, పల్లవి, 10.30 ప్రసంగం, 11.00 జనగణ మన ప్రసారసమాప్తి.

మద్రాసు—బి

211.3 (మీ 1420 కిలోసై)

ఉ 6.57 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ఇశైక్కోలం, 7.30 మద్రాసు ఎవలె, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాస్ ఎవలె 6.30 చివరివుటలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15గీతమాలిక, 7.30చిత్రగానం 8.40 విరామసంగీతం, 8.45 మద్రాసు ఎవలె, 9.00 ఆంగ్లంలోవార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 9.30 ఉపన్యాసం, 10.00 హిందూస్థానీ సంగీతం, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన ప్రసారసమాప్తి.

"నైజీరియా సంక్షోభానికి పరిష్కారం కనుగొనండి"

ఆఫ్రికన్ రాజ్యాల శిఖరాగ్రసభలో సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తి

అడ్డిస్, సెప్టెంబర్ 14—

నైజీరియా సంక్షోభం కొనసాగితే, అది ఆఫ్రికన్ సమైక్యానికి ప్రమాదకారి కాగలదని హెచ్చరిస్తూ, ఆ సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆఫ్రికన్ రాజ్యాల శిఖరాగ్ర సభకు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తి చేశారు

ఆఫ్రికన్ రాజ్యాల సమైక్య సాధన సంఘం అయిదవ శిఖరాగ్ర సభ ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ, నైజీరియా సంక్షోభం ఈవరకే ఆఫ్రికన్ దేశాలమధ్య సంబంధాలలో కొన్ని చిక్కులను కల్పించినదని, అది కొనసాగితే ఆఫ్రికన్ దేశాల మధ్య సహకారం దెబ్బతినగలదని ఆయన హెచ్చరించారు.

కడచిన ఏడాది జరిగిన శిఖరాగ్ర సభలో నైజీరియా ఫెడరల్ ప్రభుత్వాన్ని గుర్తించారని దాన్ని ప్రాతివదికగా చేసుకొని ఆ సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆయన కోరారు.

నైజీరియా శాంతిస్థాపనకు ఆఫ్రికన్ రాజ్యాల సంస్థ కృషి చేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ శిఖరాగ్ర సభకు కాంగో ప్రెసిడెంట్ జోసఫ్ మొబుటో ప్రారంభోత్సవం జరిపారు. ఈ మహాసభకు దాదాపు 40 దేశాల ప్రతినిధులు హాజరైనారు. వారిలో 20 దేశాల అధినేతలు హాజరయినారు.

వేదికపై సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఆసీనులైనారు. సమావేశ భవనం ప్రతినిధులతోను, ఆఫ్రికన్ విమోచన సంస్థల ప్రతినిధులతోను, జర్నలిస్టులతోను కిక్కిరిసిపోయింది.

ఉథాంట్ తన ప్రసంగంలో నైజీరియా ప్రజల భద్రతకు హామీనివ్వగల సంతృప్తికరమైన పరిష్కారాన్ని ఈ మహాసభ సాధించగలదన్న ఆశాభావాన్ని ఉథాంట్ వ్యక్తం చేశారు.

జాన్సన్ సందేశం

వాషింగ్టన్, సెప్టెంబర్ 14—ఆఫ్రికన్ రాజ్యాల శిఖరాగ్రసభకు ప్రెసిడెంట్ జాన్సన్ ఒక సందేశం పంపుతూ, ఆఫ్రికన్ సమస్యలకు ఆఫ్రికన్‌లే పరిష్కారం కనుగొనాలని సూచించారు.

ఆ సమస్యలకు ఆఫ్రికన్‌లు యిచ్చే ప్రాధాన్యత తనకు తెలుసునని జాన్సన్ పేర్కొన్నారు.

గుంటూరు మెడికల్ కాలేజి అడ్మిషన్లు

విద్యార్థిచే రిట్: హైకోర్టు అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14—ఎన్.సి.సి. "బి" సర్టిఫికెట్లుకంటే ఎ. సి. సి. "ఎ 2" సర్టిఫికెట్లు కలిగివున్న హెచ్.ఎస్.సి. విద్యార్థులకు ప్రాధాన్యత నిచ్చి, వారికి గుంటూరు మెడికల్ కాలేజీలో ప్రవేశం కల్పిస్తూ ప్రిన్సిపాల్ చేసిన సెలెక్షన్‌ను ప్రశ్నిస్తూ ఎన్. సి. సి. "బి" సర్టిఫికెట్ కలిగిన ఒక పి. యు. సి. విద్యార్థి శ్రీ కె. సుధీర్ దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అవులసాంబశివరావు నిన్న అనుమతించారు.

ఇంటెగ్రేటెడ్ ఎం.బి.బి.ఎస్. కోర్సులో ప్రవేశానికి సంబంధించిన నిబంధనలలో చేసిన వర్గీకరణ సహేతుకం కాదని, పిటిషనర్‌వల్ల వివక్షత చూపడం జరిగిందని పిటిషనర్ వాదించారు.

ఎన్.సి.సి. "బి" సర్టిఫికెట్ ఎ. సి. సి. "ఎ 2" సర్టిఫికెట్ కంటె అధిక్యంకలదని, అందువల్ల మెడికల్ కాలేజీలోకి ప్రవేశం విషయంలో ఎ.సి.సి. "ఎ 2" సర్టిఫికెట్ కలిగినవారి కంటె తనకు ప్రాధాన్యతనివ్వాలని పిటిషనర్ పేర్కొన్నారు.

పిటిషన్‌పై విచారణను వాయిదావేస్తూ పిటిషనర్‌కు ఒక నోటు ప్రత్యేకించి వుంచవలసిందిగా గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను జడ్జి ఆదేశించారు.

పిటిషనర్ తరపున న్యాయవాది శ్రీ ఎ. వి. కోటేశ్వరరావు హాజరయారు.

ఉత్తర ప్రదేశ్ దుర్భిక్ష ప్రాంతాలలో భారీ వర్షాలు

లక్నో, సెప్టెంబర్ 14— మూడు వారాలుగా వర్షాలేక తీవ్రదుర్భిక్ష పరిస్థితు లెర్పడిన ఉత్తరప్రదేశ్‌లో నిన్న 24 గంటలపాటు కుండపోతగా వర్షం కురిసింది.

నేడిక్కడకు అందిన వార్తలప్రకారం లక్నో, బారాబంకీ జిల్లాలలో 25 నుంచి 31 మిల్లీమీటర్ల వర్షం పడింది. గోరక్‌పూర్, వారణాసి, అలహాబాద్, బిల్లియా జిల్లాలలో కూడా బాగానే వర్షం పడింది.

కుండపోతగా వర్షం కొనసాగగలదని వాతావరణ పరిశోధన కార్యాలయం ప్రకటించింది.

భూమిశిస్తు బకాయిల వసూలు నిలిపివేత

వారణాసి డివిజన్‌లో దుర్భిక్షానికి గురైన ప్రాంతాలలో భూమిశిస్తు బకాయిలు రక్కాపీ ఋణాల వసూళ్ళను నిలిపివేస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

'మధ్యప్రదేశ్ విద్యామంత్రిని వెంటనే తొలగించాలి'

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

భోపాల్, సెప్టెంబర్ 14— జాబువాపల కొనుగోలు కుంభకోణంలో విద్యా మంత్రి దార్వత కూడా కొంత వున్నందున విద్యా మంత్రి శ్రీ డి. ఎస్. గుప్తాను వెంటనే తొలగించాలని సంయుక్త సోషలిస్టు పార్టీ తోపాటు నిన్న కమ్యూనిస్టు పార్టీ కూడా కోరింది.

మితవాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిన్న రాత్రి ఒక పత్రికా ప్రకటన చేస్తూ, జాబువాపల కొనుగోలు కుంభకోణానికి బాధ్యులైన విద్యామంత్రిని తొలగించి, అధికారులను సస్పెండ్ చేసే విషయంలో ప్రభుత్వం విఫలం కావడానికి, సంయుక్త విధాయక్ దళ్‌లోని భాగిస్వామ్య పార్టీలన్నీ బాధ్యత వహించవలసి రాగలదని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ నిధుల దుబారా

నిర్దిష్ట వ్యయం కంటే అదనంగా వ్యయం జరిగిన అనేక కేసులను మధ్యప్రదేశ్ అసెంబ్లీకి చెందిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నిన్న సభకు సమర్పించిన తన 13 వ నివేదికలో వెల్లడించింది.

షెడ్యూల్డు కులాలు, గిరిజన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయలేదని కూడా కమిటీ వెల్లడించింది.

ఇరిగేషన్ పనులను సక్రమంగా వినియోగించలేదని, ఇరిగేషన్ పథకాలలో పెక్కు లోపాలున్నవని, అసలు సర్వే జరపకుండానే పథకాలను చేపట్టడం జరిగిందని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

గ్వాలియర్‌లోని జె. ఏ. గ్రూపు ఆసుపత్రులకు వంట్ల సరఫరాలో కూడా పెక్కు అవకతవకలు జరిగినట్టు సంశయాన్ని నివేదికలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ వ్యక్తం చేసింది.

నేడే హైదరాబాద్‌లో బూర్గుల రామకృష్ణరావు వర్ధంతి సభ

హైదరాబాద్, సెప్టెంబరు 14— కీర్తిశేషులు బూర్గుల రామకృష్ణరావు ప్రథమ వర్ధంతి సభ రేపు కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో జరుగుతుంది.

ముఖ్యమంత్రి అధ్యక్షత వహిస్తారు.

స్వామి రామానందతీర్థ, శ్రీ ముండుముల నరసింగరావు, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ ముగ్దుం మొహియుద్దీన్ గారలు పాల్గొంటారు.

వర్గీకృత ప్రకటన

పొందండి

జపాన్ మోడల్ అల్‌వరల్డు 3 బ్యాండ్ ట్రాన్సిస్టరు రు. 10 లకు నెలవారీ వాయిదాలపై పొందండి. ధర రు. 265/—లు.

CAPITAL TRADERS (AJV)
P.B. 1477 Delhi-6

కావలెను

ఒక ప్రముఖ మోటారుబండ్ల హైరు పర్చేజింగు వ్యాపారము చేయుచున్న సైనాన్సు కంపెనీకి, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ముఖ్య పట్టణములందును వ్యాపారాభివృద్ధి చేయుటకు అనుకూల షరతులపైని కేన్వాసింగు ఏజెంట్లు కావలెను. ఆసక్తిగల వ్యక్తులు పూర్తి వివరములతో బాక్సు నెం. 1058, C/o ఆంధ్రజ్యోతి, విజయవాడకు వ్రాయవలెను.

పాఠకులకు శుభవార్త — ప్రకటనదారులకు లాభవార్త

తెలుగు పాఠకలోకానికి తెలుగు దీపిక

ఆంధ్రజనత రాజకీయ సచిత్ర వార పత్రిక

అక్టోబరు 2వ తేదీ గాంధి జయంతినాడు వెలువడనున్నది.

ప్రతి సంచిక 16 పేజీలు, వెల 30 పైసలు.

సంవత్సర చందా : పోస్టు ద్వారా : రు. 15–00
6 మాసాలకు రు. 7–50
3 మాసాలకు రు. 3–75

తెలుగునాట ప్రతిచోట ఏజెంట్లు కావలెను.

6 కాపీలకు తక్కువకాకుండా ఏజన్సీ ఇవ్వబడదు. ఏజన్సీ కమీషను 10%. వివరములకు వెంటనే వ్రాయండి.

మేనేజింగు ఎడిటర్, "ఆంధ్ర జనత" గాంధి భవన్, హైదరాబాదు–1.



ఇష్టం వచ్చినట్టు ఉపయోగించండి.

అందుకు అది గట్టిది.

ఈ "ఆర్మీ బైసికిలు విజయంగా ఆధారపడ తగినదే. పైన్యమంత గట్టిది. ఇష్టంవచ్చినట్టు ఉపయోగించడానికి నాటు రోడ్లమీద "ఆర్మీ" అర్హమైనదే. ఎందుకంటే ఇది ఎన్నికచేసిన పరకుచేత తయారుచేయబడింది. నిజంగా చాలాకాలం మన్నుతుంది.



ఆర్మీ

ఉత్తమ లక్షణాలు గల బైసికిల్

ముఖ్య లక్షణాలు :

* సెంటర్ పుల్ బ్రేక్స్
* ప్రెస్డ్ స్టీల్ ట్యూబులర్ లగ్‌ఫోర్క్

అట్లాస్ ఉత్పత్తి

ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, (సోనేపట్, ఢిల్లీవద్ద)

ఇలపకుర్రు - మట్లపాలెం గ్రామ పంచాయితీ

ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం తాలూకా ఇలపకుర్రు–మట్లపాలెం గ్రామ పంచాయితీ పరియాలోని ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకు ఈ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని లేదా వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని సదరు పంచాయితీ ఆఫీసువద్ద ది. 23.9.68 మధ్యాహ్నం 2 గంటలకు సీలువేసిన టెండరులు తీసుకొని అదేరోజు తిరిగి 2.30 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షమున తెరువబడును.

ఇతర వివరములు ఈ పంచాయితీ వేళలందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన ధరావత్తు
1.	మట్లపాలెం విలేజి రోడ్డు రిపేరుచేయుట 0/0 మైలు నుండి 1/0 మైలు వర్కు	రు. 5,000/-	రు. 250/-
2.	మట్లపాలెం విలేజి రోడ్డు రిపేరు 1/0 మైలు నుండి 1/6 మైలు వర్కు	.. 5,000/-	.. 250/-
3.	పంచాయితీ ఆఫీసు బిల్డింగు మరమ్మత్తు	.. 600/-	.. 30/-

(సం) కె. కృష్ణమూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు ప్రకటన

పబ్లిక్ వర్క్సు కార్యాలయము

తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్, రెడ్ హిల్స్, హైదరాబాదు–4 ఆం ప్ర.

సీలువేసిన టెండర్లు రిజిష్టరు చేయబడిన కంట్రాక్టర్ల నుండి మరియు (పసిద్ధిగాంచిన సంస్థల (Firms of Repute) నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు, టి. ఐ. పి, సర్కిల్‌చే సాయంత్రము 3–00 గంటలలోపు ఈ క్రింద యివ్వబడిన తేదీన చేరేటందుకు ఆహ్వానింపబడినది

టెండరు అదే దినము సాయంత్రము 3.30 గంటలకు తెరువబడును. కంట్రాక్టర్లచే నియమింపబడిన ఏజెంట్లు రావచ్చును.

వరుస నెంబరు	పని పేరు	కాంట్రాక్టు పద్ధతి	పని పూర్తి చేయు కాలం	ధరావత్తు రొక్కం	టెండరు పత్రముల విలువ	టెండరు స్వీకరించే తేదీ	టెండరు పత్రముల అమ్మకపు తేదీలు	టెండరు పత్రముల విలువతో దరఖాస్తు స్వీకరించే తేదీ	టెండరు రిమార్క్సు

రాష్ట్రంలో బలమైన వ్యవసాయప్రతిపదిక

దుర్భిక్ష నివారణ చర్యల అమలు ద్వారా స్పష్టంచాలని రెవిన్యూ మంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 13—

రాష్ట్రంలో గట్టి వ్యవసాయ ప్రాతిపదికను ఏర్పాటు చేసేందుకు రాష్ట్రంలోని దుర్భిక్ష నివారణ చర్యలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రజలను, స్థానిక నాయకులను కోరారు.

హైదరాబాద్‌లోని చివెళ్ళ సమితిలో ఔమావికి గురైన ప్రజల నుద్దేశించి నేడు ప్రసంగిస్తూ, కడపు నివారణ రూపంలో ప్రస్తుతం ఖర్చుపెడుతున్న 42 కోట్ల రూపాయలను రాష్ట్రంలో గట్టి వ్యవసాయ ప్రాతిపదికను ఏర్పాటు చేయడానికి ఉపయోగించుకోవాలని కోరారు.

మురుగు నిరోధక కట్టల నిర్మాణానికి, బావుల త్రవ్వకానికి, భూసార రక్షణ పథకాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంద్వారా స్థానికంగా ప్రణాళిక అభివృద్ధి చేయాలని ఆయనచెప్పారు.

ఇటీవల కురిసిన వర్షాలతో సంతృప్తి చెందరాదని ఆయన ప్రజలను హెచ్చరించారు. కొంతవరకు మంచినీటి సమస్యను, పశుగ్రాసం సమస్యను పరిష్కరించినమాట వాస్తవమేనని అయినప్పటికీ, దీర్ఘకాల వర్షాభావం మూలంగా రైతాంగానికి జరిగిన గొప్ప నష్టాన్ని మరచిపోకూడదన్నారు. వివిధ కోణాలలో అది గ్రామీణప్రాంత ఆర్థిక వికాసానికి, కార్యక్రమాలకు తీవ్రంగా అంతరాయం కలిగించిందని ఆయన చెప్పారు.

ఔమ నివారణకై విజ్ఞప్తులు, ప్రదర్శనలవలన ప్రయోజనం లేదని, దీర్ఘకాల పథకాలను తయారు చేయడానికి స్థానిక నాయకులు పూనుకునేటట్టు ప్రజలు చూడాలని ఆయన చెప్పారు.

అసాధారణ ఔమ పరిస్థితి అనేక గుణపాఠాలు నేర్పిందని, "ఏదో జరిపోతున్నప్పుడు అపరాధదారవెళ్ళి గొంతులో నీళ్ళుపొయ్యడంకాదు మనం చెయ్యాల్సింది, శాశ్వత కరవువివారణకు గట్టి పథకాలు తయారు చేసుకోవాలి"ని ఆయనచెప్పారు.

రాయలసీమ ప్రాంతంలో వెంటనే తగిన భూసార రక్షణ చర్యలు తీసుకొనకపోయినట్లయితే, అనంతపురం జిల్లా మొత్తం, రాయలసీమలో కొన్ని భాగాలు వచ్చే 25 సంవత్సరాలలో ఎడారిగా మారిపోతాయని ఆయన హెచ్చరించారు. అందువలన తెలంగాణావారు రాయలసీమ నుంచి గుణపాఠాలు నేర్చుకొని, ముందుగానే భూసార రక్షణ పథకాలను తయారు చేసుకోవాలని చెప్పారు.

మైలో కిలో 56 పైసలకు సరఫరాచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు.

చెడిపోయిన బావులకు ఇచ్చినఋణాన్ని తిరిగి వసూలు చేయకూడదనే ప్రతిపాదనను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

రెవిన్యూ మంత్రితోపాటు, జాయింట్ కలెక్టర్ శ్రీ చక్రవర్తి, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ భోజ్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు శ్రీ డి. సత్యనారాయణ వున్నారు.

శ్రీ రాజు నేడు రాజేంద్రనగర్, వికారాబాద్, చివెళ్ళ సమితుల ప్రాంతాలలో పర్యటించారు.

రాజేంద్రనగర్ సమితి అధ్యక్షులు శ్రీ చరమయ్య, చివెళ్ళ సమితి అధ్యక్షులు శ్రీ నరసి హారెడ్డి, వికారాబాద్ సమితి అధ్యక్షులు శ్రీ లాల్‌రెడ్డి కూడా మంత్రి వెంట వున్నారు.

అసమానతల తొలగింపుకు చర్యలు

జాతీయ అభివృద్ధిమండలి ఉపసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13—

రాష్ట్రాలకు కేంద్రం సహాయం వంపిణీ చేసే విషయంలో మారిన సూత్రాన్ని ఆమోదించడంతోపాటు, అభివృద్ధిలో ప్రాంతీయ అసమానతలను తగ్గించడానికి ప్రత్యేక దర్యలు తీసుకోవడానికి జాతీయ అభివృద్ధి మండలి ఉపసంఘం తన సుముఖతను వెల్లడించింది.

ఆరు గంటలపాటు జరిగిన కమిటీ సమావేశం అనంతరం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ డి. ఆర్. గాడ్గిల్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, వెనుకబడిన ప్రాంతాలలో ఆర్థిక కార్యక్రమాలు కొనసాగించడానికి ఏ రకమైన ఆర్థిక రాయితీలు ఇవ్వవచ్చో పరిశీలించడానికి విపణుల కమిటీని ప్రణాళికా సంఘం నియమిస్తుందని చెప్పారు.

అధికారుల కమిటీ విన్న సమావేశమై చర్చించి చేసిన సిఫార్సుల ననుసరించి అనేక కేంద్రాలలో ప్రారంభించే పథకాలలో కోత పెట్టడానికి కూడా ఉపసంఘం నిర్ణయించింది.

తలసరి ఆదాయాన్ని, పరుసగా మూడు సంవత్సరాల సగటు ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకొన్న తరువాత నిర్ణయిస్తారు. అయినప్పటికీ. 1964-65 సంవత్సరం పై తలసరిఆదాయపు లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవడానికి కమిషన్ తలపెట్టింది.

పరిహద్దు రాష్ట్రాలైన జమ్మూ, కాశ్మీర్, నాగాలాండ్, అస్సాం రాష్ట్రాల అవసరాలకు కొంత మొత్తాన్ని గ్రాంటుగా ఇచ్చి, మిగిలిన ధనాన్ని మాత్రమే నూతన సూత్రం ప్రకారం రాష్ట్రాలకు పంచవలసుంటుందని శ్రీ గాడ్గిల్ అన్నారు.

వాస్తవ ప్రణాళికలో రాష్ట్రాలకు కేంద్రంచేసే సహాయం ముసాయిదా ప్రణాళికలో సూచించిన సుమారు మూడువేల అయిదు వందల కోట్ల రూపాయలకు మించి వుండదని సమావేశంలో స్పష్టంచేయబడింది.

కేంద్ర ప్రభుత్వ పథకాలను 89 నుంచి 63 కు తగ్గించారు. 34 కేంద్రం పథకాలను రాష్ట్రాలకు బదిలీ చేశారు. ఎనిమిది కొత్త పథకాలను కేంద్ర ప్రభుత్వ పథకాలలో చేర్చారు.

శాశ్వత సంస్థగా జాతీయ అభివృద్ధిమండలి ఉపసంఘం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13— జాతీయ అభివృద్ధిమండలి ఉపసంఘాన్ని శాశ్వత సంఘంగా చేయాలని నిర్ణయించబడింది.

రాష్ట్రాలకు కేంద్రసహాయం ప్రాతిపదికను గురించి ఉపసంఘం నేడు చర్చించిన సందర్భంలో వచ్చిన సూచన ననుసరించి ఈ నిర్ణయం చేయబడింది.

అధికారుల కమిటీ విన్న సమావేశమై చర్చించి చేసిన సిఫార్సుల ననుసరించి అనేక కేంద్రాలలో ప్రారంభించే పథకాలలో కోత పెట్టడానికి కూడా ఉపసంఘం నిర్ణయించింది.

పుదుచ్చేరి మంత్రివర్గం సమస్య

లెఫ్టినెంట్ గవర్నరు ఎదుట 15 మంది ఫ్రంట్ సభ్యుల హాజరు

పుదుచ్చేరి, సెప్టెంబరు 13— పుదుచ్చేరి శాసనసభకు చెందిన యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ సభ్యులు పదిహేనుమంది, శాసనసభలో తమకు మెజారిటీవుందని తెలియజేయడానికి నేడు లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. శీలం ముందు హాజరయ్యారు. శాసనసభను వాయిదావేసినందుకు విరసన తెలియజేస్తూ మెమొరాండంను సమర్పించారు.

ముప్పైమంది సభ్యులుగల శాసనసభలో తమ్మ ఫ్రంట్‌లో 15 మంది ఉన్నందున శాసనసభలో తమ్మ ఫ్రంట్‌కు మెజారిటీ వున్నదని, అందువలన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమ ఫ్రంట్‌ను పిలవాలని వారు గవర్నరుకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ వి. వెంకటసుబ్బారెడ్డియార్ రాజీనామా పత్రాన్ని కేంద్రానికి లగడే పంపించానని, కేంద్రం సూచనకోసం ఎదురు చూస్తున్నానని, పై విషయం పరిశీలిస్తానని లెఫ్టినెంట్ గవర్నరు వారికి తెలియజేశారు.

శాసన సభను వాయిదా వేయడం, పోయిన మెజారిటీని సంపాదించుకోడానికి కాంగ్రెస్ వేసిన ఎత్తుగడ అని ఫ్రంట్ సభ్యులు సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో వర్ణించారు.

ఓటుకు రాకపోతే జరిమానా

ఎలెక్షన్ కమిషనర్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13— ఎన్నికల సమయంలో ఓటుచేయనివారికి 50 రూపాయలకుమించని జరిమానా విధించాలని ఎలెక్షన్ కమిషనర్ శ్రీ ఎస్. పి. సేన్ వర్మ నేడు తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

నిర్లక్ష్యం మూలంగానే అనేక మంది ఓటింగుకు రావడంలేదని. ఓటు చేయడం అంటే వారికి లెక్కలేకుండా వుందని ఆయన చెప్పారు.

ఓటు చేయనందుకు క్రిమినల్ కోర్టుకు హాజరు కావలసి వుంటుందని. ఏది రూపాయలు జరిమానా చెల్లించవలసి వుంటుందని తెలిసినప్పుడు. ప్రతి ఓటరు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకొని నిర్లక్ష్యం విడిచిపెట్టడానికి వీలుంటుందని ఆయన వారించారు.

ఈ సందర్భంగా ఇతరదేశాలను ఉదహరిస్తూ, నెదరాండ్సులో 2.40 రూపాయలు, ఆస్ట్రేలియాలో 33.50 రూపాయలు జరిమానా ఇందుకు విధిస్తారని శ్రీ సేన్‌వర్మ చెప్పారు.

పశ్చిమ ఆసియా సంక్షోభం

యుద్ధం అనివార్యమని కయిరో పత్రిక వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13— పశ్చిమ ఆసియా సంక్షోభానికి రాజకీయ పరిష్కారం కనుగొనే అవకాశాలు సన్నగిల్లినట్టు "అల్ అహరమ్" పత్రిక వెల్లడించింది.

అందుచేత యుద్ధం మినహా మరొక ప్రత్యామ్నాయ మార్గం లేదని ఆ పత్రిక పేర్కొన్నది. యుద్ధానికి దేశాన్ని సర్వసన్నద్ధం చేయాలని కోరింది.

ఇండో-సోవియెట్ ఉన్నతస్థాయిచర్చలు

సోమవారంవరకు పొడిగింపు

పెక్కు అంతర్జాతీయ సమస్యలపై సంప్రతింపులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13—

ఇండో-సోవియెట్ ఉన్నతస్థాయి సంప్రతింపులను వచ్చే సోమవారం వరకు పొడిగించడం జరిగింది. ఈ చర్చలు నేటితో ముగియవలసివుంది.

నేడు జరిగిన ఆరుగంటల చర్చల సందర్భంలో వివిధ అంతర్జాతీయ సమస్యలపై ఇండియాపై భారిని వివరించడం జరిగింది.

వచ్చే సమితి జనరల్ అసెంబ్లీ చర్చించే సమస్యలపై ఇండియా వైఖరిని నేటి సమావేశంలో ముఖ్యంగా వివరించారు.

చైనా. పాకిస్తాన్‌లతో ఇండియా సంబంధాలనుగురించి విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. ఆర్. భగత్ వివరించారు.

వియత్నాం ఆసియా సమస్యను గురించి ఇండియా వైఖరిని ఆయన వివరించారు.

ఉభయదేశాల ప్రతినిధివర్గాలు తిరిగి సోమవారంనాడు సమావేశమవుతారు.

రష్యా ప్రతినిధివర్గం వచ్చే బుధవారం నాడు స్వదేశం వెళ్ళవచ్చు.

5 గురు ఎస్. ఎస్. పి. నాయకుల అరెస్టు

అల్లాబాద్ జిల్లా మెజిస్ట్రేట్‌ను "ఘెరావ్" చేసిన ఫలితం

అల్లాబాద్, సెప్టెంబరు 13— అల్లాబాద్ జిల్లామెజిస్ట్రేట్‌ను నేటిఉదయం ఆరుగంటల పాటు "ఘెరావ్" చేశారనే ఆరోపణపై ఉత్తరప్రదేశ్ సంయుక్త సోషలిస్టుపార్టీ మాజీ అధ్యక్షులు శ్రీసాలిగ్రాం జైస్వాల్‌ను, మరి నలుగురు సోషలిస్టుపార్టీ నాయకులను నేడు అరెస్టు చేశారు.

జిల్లాలో ఔమ పరిస్థితి గురించి చర్చించడానికి నేటి ఉదయం తనను కలుసుకొనడానికి వారు అనుమతి కోరారని కొద్ది నిమిషాలపాటు చర్చలు జరిపిన తరువాత, ఔమ పరిస్థితి దృష్ట్యా జిల్లాను కరువుప్రాంతంగా ప్రకటించమని కోరుతూ విజ్ఞప్తి పత్రం సమర్పించారని జిల్లా మెజిస్ట్రేట్ తెలియజేశారు.

విజ్ఞప్తి పత్రం సమర్పించిన తరువాత, తమ కోర్కెలు అంగీకరించే వరకు కదలనీయబోమని ఆ నాయకులు తనను చుట్టుముట్టారని ఆయన చెప్పారు. తనకు అధికారం ఉన్నంతవరకు చేస్తానని హామీ యిచ్చినా విడిచిపెట్టలేదని చెప్పారు.

ఫరాకా బరాజ్ సమస్య

పాక్ ప్రతిపాదనపై పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13— ఫరాకా బరాజ్ సమస్యను గురించి చర్చించడానికి పాకిస్తాన్ చేసిన మంత్రుల సమావేశం ప్రతిపాదన గురించి చర్చించేందుకు కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం నేడు సమావేశమయింది.

కొద్దివేపు చర్చ జరిగిన తరువాత తిరిగి సమావేశం కావాలని ఉపసంఘం నిర్ణయించింది.

పారిశ్రామిక ఉత్పత్తి అభివృద్ధికి చర్యలు

ముడిపదార్థాలు, విడిభాగాల దిగుమతికి సహకార సంఘాలకు ప్రత్యేక సౌకర్యాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14—

పారిశ్రామిక ఉత్పత్తి, కార్యక్రమంలో నిమగ్నమైన సహకార సంఘాలకు ముడి సామగ్రి, పరికరాలు, విడిభాగాలు దిగుమతిచేసుకొనే సౌకర్యం సమకూర్చడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం కొన్ని చర్యలను గైకొన్నది.

ఈ పథకం ప్రకారం స్వంతంగా పారిశ్రామిక ఉత్పత్తి కార్యక్రమం చేపట్టిన తన సభ్యులకు ఒక సహకార సంఘం అన్ని సౌకర్యాలను సమకూర్చవచ్చు. లేదా స్వంత వర్క్‌షాపులో తనంతతానే సహకారసంఘాలు పారిశ్రామిక ఉత్పత్తి పనిని చేపట్టవచ్చు.

తన సభ్యులకు వర్క్‌షాపు సౌకర్యాన్ని కూడా సహకారసంఘం సమకూర్చవచ్చు. అయితే ఈ సౌకర్యం కొన్నిరకాల పరికరాల ఉత్పత్తికి మాత్రమే కల్పించడం జరుగుతుంది. తక్కిన రకాల పనిముట్లను సభ్యులు తమ స్వంత వర్క్‌షాపులలో తయారుచేసుకొనవలసి వుంటుంది.

ఆగ్నేయ రైల్వేలో రైళ్ళ రాకపోకలు

శనివారంనుంచి యథాప్రకారం: అధికారుల ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 13— ఆగ్నేయ రైల్వే తీరప్రాంతం మార్గంలో గండ్లు ఏడడం మూలంగా నిన్న రద్దుచేసిన నరసరి రైళ్ళు రేపటి నుంచి మామూలుగా నడుస్తాయని నేడు రైల్వే అధికారులు విడుదలచేసిన పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

మద్రాస్—హౌరా మెయిల్, ఎక్స్‌ప్రెస్, జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్ళు మామూలు మార్గంలో నడుస్తాయి.

అస్సాం పునర్వ్యవస్థీకరణ

వచ్చే 17 వ తేదీన పర్వత ప్రాంతాల నాయకుల పరిశీలన

గౌహతి, సెప్టెంబరు 13— అస్సాం పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలనుగురించి పరిశీలించడానికి అఖిలపక్ష పర్వతప్రాంత నాయకుల సంస్థ వచ్చే 17 వ తేదీన గారో హిల్స్‌జిల్లా ముఖ్య పట్టణమైన తురాలో సమావేశం కానున్నది.

పార్టీ చైర్మన్ ఢిల్లీనుంచి తిరిగివచ్చిన అనంతరం ఉన్నతస్థాయి సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నది.

ప్రపంచంలోకల్లా ఎత్తయిన రోడు

లే ప్రాంతంలో నిర్మాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13— ప్రపంచంలో కల్లా ఎత్తయిన ప్రాంతంలో 119 మైళ్ళ నిడివిగల ఉప్షి-పర్వా రోడ్డు నిర్మాణాన్ని నిర్ణయించిన గడువుకంటే మూడు నెలలు ముందుగానే పూర్తిచేశారు.

ఈ రోడ్డు పదిహేడు వేల అయిదు వందల ఎనభై రెండు అడుగుల ఎత్తున కొండలపై నిర్మించారు. లే ప్రాంతంలోని సరిహద్దు రోడ్డు నిర్మాణ సంస్థకు చెందిన దళం ఈ రోడ్డును నిర్మించింది. ఇది లేహ్-మనాలి రోడ్డులో భాగంగావుంటుంది.

ఇజ్రాయెల్ విమానాలు

సూయెజ్ ప్రాంతంపై గస్తీ చర్యలు

కయిరో, సెప్టెంబర్ 13— రెండు ఇజ్రాయెల్ విమానాలు నేడు సూయెజ్ ప్రాంతంలో ఈజిప్టు గగన పరిధిని ఉల్లంఘించినవని, అయితే విమాన విధ్వంసక శక్తుల కాల్పులు దృష్ట్యా తిరిగి వెళ్ళిపోయినవని అధికార ప్రతినిధి నేడు వెల్లడించారు.

ఇజ్రాయెల్ విమానాలు గస్తీవర్యలు జరిపినట్టు అధికార ప్రతినిధి ఆరోపించారు.

"నిబంధనల మేరకే పని"

కడప, సెప్టెంబర్ 14 — జిల్లాలోని విద్యుచ్ఛక్తి (రెవిన్యూ) డిపార్టుమెంట్ నాన్‌గెజెటెడ్ ఉద్యోగులు రాష్ట్ర సంఘం పిలుపు ననుసరించి "నిబంధనల మేరకు పని" ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఏ పరిస్థితులలో ఈ ఉద్యమం ఆరంభించవలసి వచ్చిందో, జిల్లా నాన్‌గెజెటెడ్ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. రాఘవులు డిప్యూటీ చీఫ్‌ఎక్జిక్యూటివ్‌కు (రెవిన్యూ) వివరించారు. వాస్తవిక. పాసుభూతితో కూడిన ధోరణి అవలంబించవలసిందిగా కోరుతూ అనంతపూర్‌లోని సూపరింటెండింగ్ ఇంజనీర్‌కు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్, సెప్టెంబరు 13— నిర్మల్‌లోని నటరాజ మిల్స్‌వారు ఈ నెల ఎనిమిది నుంచి లాకౌటును ప్రకటించారు.

కెప్టెన్ సంగ్మా గౌహతి తిరిగి రాక

అస్సాం పునర్వ్యవస్థీకరణపై గిరిజన నాయకుల చర్చలు

గౌహతి, సెప్టెంబర్ 14— అఖిల పక్ష గిరిజన నాయకుల సభ చైర్మన్ కెప్టెన్ విలియంసన్ సంగ్మా నిన్న ఢిల్లీ నుంచి ఇక్కడకు తిరిగి వచ్చారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ స్టాన్లీ నికోలస్‌రాయ్, ఇతర నాయకులు విమానాశ్రయంలో కెప్టెన్ సంగ్మాకు స్వాగతం చెప్పారు.

తరువాత వి.ఐ.పి. లాంజ్ వద్ద గిరిజన నాయకులు కొద్ది సేపు చర్చలు జరిపారు. అస్సాంలో కొండ జిల్లాల రాష్ట్రం ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పథకాన్ని వారు పరిశీలించారు.

మందు చల్లుతూ ఇద్దరు మృతి

విశాఖ జిల్లాలో విషాద సంఘటన

హైదరాబాద్, సెప్టెంబరు 14— క్రిమిసంహారక మందులుచల్లుతూ చుట్టుతాగడం మూలంగా విశాఖపట్నం జిల్లాకు చెందిన ఒక గ్రామంలో ఇద్దరువ్యక్తులు పొలములో చనిపోయినట్టు ఇక్కడకు అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

గార్లో మీమవరం గ్రామానికి చెందిన ఇద్దరు తమ పొలంలో బలమైన క్రిమిసంహారకమందు చల్లుతూ చుట్టుతాగడం ప్రారంభించారు. చుట్ట పొగతోబాటు మందువాసన కలవడంతో హఠాత్తుగా వారు స్పృహతప్పి పడిపోయారు. ప్రథమ చికిత్స చేయక ముందే ఆ యిద్దరూ చనిపోయారు.

సింహళం ప్రభుత్వంలో చీలికలు

మంత్రివర్గం నుంచి ఫెడరల్ పార్టీ నిష్క్రమణ

కొలంబో, సెప్టెంబర్ 14— డడ్లీ సేనానాయకా మంత్రివర్గంలోని ప్రధాన ఎజెండాలో ఒకటైన తమిళ ఫెడరల్ పార్టీ ప్రభుత్వం నుంచి వైదొలగడానికి నిర్ణయించింది.

ఆ పార్టీ ఏకైక ప్రతినిధి శ్రీ త్రివెల్వం తన మంత్రి పదవికి రేపు రాజీనామా సమర్పిస్తారు.

ఈమేరకు జఫ్నాలో జరుగుతున్న ఫెడరల్ పార్టీ జనరల్ కౌన్సిల్ నేడొక నిర్ణయం గైకొన్నది.

వేతన నిర్ణయ సంఘం

శ్రీ వాసవడాకు కేంద్ర హోమ్ మంత్రి ఆహ్వానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13— కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతన నిర్ణయ సంఘాన్ని నియమించాలనే కోర్కెను గురించి చర్చించడానికి ఇండియన్ రైల్వేమెన్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్. ఆర్. వాసవడా, రక్షణ శాఖ జాతీయ సంఘం ప్రతినిధులను కేంద్రహోం మంత్రి సంప్రతింపులకు ఆహ్వానించారు.

రేపు సంప్రతింపులు జరగగలవు.

(1 వ పేజీ తరువాయి)

వివాదం బయలుదేరింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకొచ్చి, నిర్మాణ కార్యక్రమం కొనసాగించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయం పెరుగుదలను గురించి వచ్చిన వార్తలను ప్రస్తావించి, అది సక్రమమైన అంచనా కాదని, వ్యవసాయ ఉత్పత్తి ఎక్కువగా ఉన్న 1964-65 సంవత్సరపు ఆదాయం ప్రాతిపదికగా ఆ అంచనా వేయబడిందని ఆయన చెప్పారు. అప్పటి నుంచి వ్యవసాయంలో అనేక ఇబ్బందులు వచ్చాయని, ఆదాయం పడిపోయిందని ఆయన చెప్పారు.

కోటియా గ్రామం వివాదం గురించి చెబుతూ, ఒరిస్సా ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్ళాలని ఆలోచిస్తున్నప్పటికీ, ఆంధ్ర, కేంద్రప్రభుత్వాలకు సంబంధించి సంతవరకు అది పరిష్కారమైందని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

సమ్మె నిర్ణయం

మార్పు వుండదని ఉద్యోగుల ప్రతినిధుల ప్రకటన

19న సమ్మెను నిషేధించేందుకు ప్రభుత్వం చర్యలు కొనడానికి అనుగుణంగా ఆర్డినెన్స్ జారీఅయిన అనంతరం కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులు తమ ఆందోళనను కొనసాగించాలని నిర్ణయించారు.

నేటి సాయంత్రం ఇక్కడజరిగిన బహిరంగసభలో ఆర్డినెన్స్‌ను జారీచేయడాన్ని వారు ఖండించారు.

ఉద్యోగుల నైతికస్థాయిని దెబ్బతీసే చర్యగా వారు ఆర్డినెన్స్‌ను విరసించారు.

కేంద్రప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణసంఘం సభ్యుడు శ్రీ ఎస్. మధుసూదన్ ఒక ప్రకటన చేస్తూ సమ్మెను నిషేధించే ప్రతిపాదన దృష్ట్యా మా కార్యాచరణను విరమించే ప్రసక్తి లేదు" అని అన్నారు.

వేలాది ప్రభుత్వోద్యోగులు నేటి ప్రదర్శనలో పాల్గొన్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ఎం. పి; రైల్వేమెన్స్ ఫెడరల్ సెక్రటరీ ఏటర్ అల్వారీస్, సంయుక్త కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ ప్రియగుప్త, తంతి తపాలా శాఖ విభాగపు సమాఖ్య ప్రెసిడెంట్ శ్రీ ఒ. పి. గుప్త ప్రసంగించారు.

సమైక్యంగా నిలబడితే ప్రభుత్వం వారి కోర్కెలను పరిశీలించగలదని శ్రీ ఎస్. ఎం. బెనర్జి అన్నారు.

కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం చర్చ

ఉద్యోగుల సమ్మె ప్రతిపాదన గురించి కేంద్రమంత్రివర్గం ఉపసంఘం చర్చించే సమయంలో రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ అయినది.

ఉద్యోగుల ప్రతినిధులతో శ్రీ చవాన్ జరిపిన సంప్రతింపులనుగురించి మంత్రివర్గం ఉపసంఘం పరిశీలించింది.

తంతితపాలాశాఖ బోర్డు చైర్మన్ విజ్ఞప్తి

తంతితపాలాశాఖ బోర్డుచైర్మన్ శ్రీ ఎల్. సి. జైన్ సమ్మెలో పాల్గొనరాదని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

సమ్మె ప్రతిపాదన అనుచితమైనదని ఆయన విమర్శించారు.

సమ్మెవలన దేశంలో వార్తా సంబంధాలు దెబ్బతినగలవని ప్రభుత్వ యంత్రాంగం స్తంభించగలదని, ఇది దేశానికి హానికరమని ఆయన అన్నారు.

ఉద్యోగులకు హెచ్చరిక

సమ్మెలో ఉద్యోగులెవరైన పాల్గొన్నపక్షంలో తీవ్రమైన క్రమశిక్షణ చర్యలకు గురికావలసివుంటుందని ఆయన హెచ్చరించారు.

సమ్మె రోజున చట్టాన్ని ఉల్లంఘించినందుకు అరెస్టుకాబడిన ఉద్యోగివిషయంలో ఉద్యమం జరగగలదని, సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు తమ సర్వీసును కోల్పోగలరని. మెడికల్ సర్టిఫికెట్లను సమర్పించే పద్ధతి సమ్మె కాలానికి వర్తింపచేయబడదని అన్నారు.

సమ్మె నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసిందిగా డైరెక్టర్ జనరల్ కూడ తంతి తపాలా శాఖ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

నేటి సాయంత్రం ఢిల్లీలో జరిగిన ఉద్యోగుల సభకు 50,000 మంది హాజరయారు.

సమ్మె నిర్ణయాన్ని ఆమోదిస్తూ సభలో తీర్మానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ సిబ్బంది నిర్ణయం

సమ్మెను నిషేధించే ఆర్డినెన్సును ఉల్లంఘించి తమ కార్యక్రమాన్ని కొనసాగించడానికి ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులు నిర్ణయం గైకొన్నారు.

ఆర్డినెన్స్‌ను "ఆటవికం, చట్ట విరుద్ధం" అని రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి నేటిసాయంత్రం జరిగిన బహిరంగసభలో విరసించారు.

ఆర్డినెన్సు పూర్తి పాఠాన్ని ఆయన చదివారు. ఆర్డినెన్సును తగులబెట్టాలని సభలో కొందరు సూచించారు.

"ఆర్డినెన్సు చెత్త బుట్టలో వేయదగింది" అని శ్రీ సత్యనారాయణరెడ్డి వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలోని 1,50,000 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు నేడు విరసన ప్రదర్శనలు జరిపారు. నేడు హైదరాబాద్‌లో జరిగిన ప్రదర్శనలో వేలాదిమంది పాల్గొన్నారు.

ఆర్డినెన్స్ కింద నేరం చేసినట్టు నిశ్చయించిన పక్షంలో వారంటు లేకుండా అరెస్టు చేసే అధికారం పోలీసులకు లభిస్తుంది.

జీతాలు కనీసవేతనంతోసహా పెక్కు కోర్కెల సాధనకు కేంద్రప్రభుత్వోద్యోగులు వచ్చే 19వ తేదీన సమ్మెజరపాలని నిర్ణయించడంద్వారా ఈ ఆర్డినెన్సును జారీచేయడం జరిగింది.

విన్న కేంద్ర హోమ్‌మంత్రి ప్రభుత్వోద్యోగులతో జరిపిన సంప్రతింపులు విఫలమయ్యాయి.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కార్యాచరణ మండలి నిరసన

ఆర్డినెన్స్ జారీచేసిన వెంటనే కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి సమావేశం జరిగింది.

ఈ సమావేశం ప్రభుత్వ చర్యను ఖండించింది.

సమ్మెను అయ్యవదం చేయవలసిందిగా మండలి విజ్ఞప్తి చేసింది.

ప్రాథమిక సభ్యత్వం హక్కుల పరిరక్షణకు రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్‌లు తోడ్పడాలని విజ్ఞప్తి చేసింది.

మే నెల మధ్య నుంచి పాఠ్య పుస్తకాల అమ్మకం

రాష్ట్ర జిల్లా విద్యాశాఖాధికారుల సమావేశం నిర్ణయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 14—

జాతీయం చేయబడిన పాఠ్యపుస్తకాలు వచ్చే సంవత్సరం నుంచి ప్రస్తుతం మాదిరిగా జూన్ మొదటివారంలోగాక మే నెల మధ్యనుంచే అమ్మకం ప్రారంభిస్తారు

ఈ నిర్ణయాన్ని ఈ వారం ప్రారంభంలో యిక్కడ జరిగిన జిల్లా విద్యాశాఖాధికారుల సమావేశంలో చేశారు.

తప్పుడువిధానం అరికట్టేందుకు తమపాఠశాలలకు కావలసిన పాఠ్య పుస్తకాల సరఫరాబాధ్యత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలనికూడా ఆ సమావేశంలో నిర్ణయించారు. వచ్చే సంవత్సరం మార్పుచేసే కొన్ని పాఠ్య పుస్తకాల విషయం కూడా సమావేశంలో పరిశీలించారు, వాటిని జాగ్రత్తగా పరిశీలించాలని మంత్రి కోరారు.

మానసిక బలహీనతలుగల పిల్లల కొరకు ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. ఈ సంవత్సరం డిసెంబరు నెలలోపల అటువంటి పిల్లల సమాచార సేకరణ పూర్తి అవుతుంది. రాష్ట్రంలో అటువంటి సంస్థలను ఏర్పాటు చేయకముందు మహారాష్ట్ర, టీహార్ రాష్ట్రాలలో అమలు జరిపిన పథకాలను అధ్యయనం చేయాలని తలపెట్టబడింది.

దశలవారీగా అదనపు ఉపాధ్యాయులను నియమించడంద్వారా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్యను తగ్గించడానికికూడా సమావేశంలో నిర్ణయించారు, మిగిలిన ఏకోపాధ్యాయ పాఠశాలల విషయంలో, వాటి స్థాయిని పెంచడానికి తగిన తీవ్ర చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 18 వేలు వుంటాయని అంచనా వేశారు.

భాషా మైనారిటీల పిల్లలకు తగిన విద్యా సౌకర్యాలను కల్పించేందుకు తగిన చర్యలు తీసుకో

నిస్సైనిక మండలం దక్షిణ ప్రాంతంపై అమెరికా సేనల దాడి

– 158 మంది హానోయ్ సైనికుల మృతి

సైగన్, సెప్టెంబర్ 13—

అమెరికా సైనిక దళాలు నేడు టాంకులు, యుద్ధనౌకల మద్దతుతో నిస్సైనిక మండలం దక్షిణ ప్రాంతంపై దాడి చేసినట్టు, ఈ దాడిలో 158 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించినట్టు సైనిక వర్గాలవారు చెప్పారు.

ఈ దాడి ఇవాళ ఉదయం జరిగినట్టు సైగన్‌లోని అమెరికా సైనిక ప్రతినిధి చెప్పాడు.

అమెరికా సైనికాధికారి మృతి

అమెరికా సైనికాధికారి మేజర్ జనరల్ కిల్ కంబోడియా సరిహద్దు సమీపంలోని అడవిలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో నిన్న మరణించాడు.

నిస్సైనిక మండలం దక్షిణ భాగంపై అమెరికా, దాని మిత్రరాజ్యాల సేనలు దాడి చేయడం ఇది నాల్గవ సారి.

12 గంటలపాటు జరిగిన సుదీర్ఘ పోరాటంలో 158 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించారు.

కంబోడియా సరిహద్దువద్ద పోరాటం

కంబోడియాసరిహద్దు సమీపంలో నిన్న కమ్యూనిస్టు సైనికులను అమెరికా, దాని మిత్రరాజ్యాల సైనికులకు మధ్య తీవ్ర పోరాటం జరిగినదని, ఈ సందర్భంలో 260 మంది కమ్యూనిస్టులు మరణించారని సైనిక ప్రతినిధి చెప్పాడు.

అమెరికన్ స్థావరంపై గెరిల్లాల దాడి

కంబోడియా సరిహద్దు సమీపంలో వున్న అమెరికన్ సైనిక స్థావరాలపై గెరిల్లాలు నిన్న మోర్టార్లతోను, రాకెట్లతోను పెద్దఎత్తున దాడి జరిపట్టు అమెరికన్ ప్రతినిధి తెలియజేశాడు. నిన్న తెల్లవాఝామున జరిగిన పోరాటంలో 58 మంది గెరిల్లాలు మరణించారని, అమెరికాకు స్వల్పనష్టాలు జరిగినవని అయన తెలియజేశారు.

సంతకాల సేకరణ ఉద్యమం

హైదరాబాద్ కమ్యూనిస్టు పార్టీ నగర శాఖచే నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14—మురక రకం బియ్యాన్ని 87 పైసలకు సన్నబియ్యం రూపాయిఅయిదు పైసలకు కావలసినంతగా సప్లయిచేసే హామీ ప్రభుత్వం ఇవ్వాలని కోరుతూ సమర్పించబోయే విజ్ఞాపనపత్రం మీద సంతకాల సేకరణ ఇరవడానికి ఒక ఉద్యమం ప్రారంభించడానికి కమ్యూనిస్టు నగర శాఖ నిశ్చయించింది.

మొన్న పార్టీ సభ్యత్వ సమావేశం జరిగింది. ఉద్యమం ముగిసేనాటికి లక్ష సంతకాలను సేకరించాలని, ఈ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ఢిల్లీలోనుగా కొనివెళ్ళి ప్రభుత్వానికి సమర్పించాలని నిశ్చయించబడింది.

ఈ ఉద్యమంలో పాలొనవలసిందిగా ప్రజలందరిని శ్రీ కె. ఎల్. మహేంద్ర కోరారు.

సాహితీ సదస్సు

గుంటూరు, సెప్టెంబరు 14 – ఇక్కడి సాహితీ సదస్సు సమావేశం 15వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు శ్రీ వడాల కోటయ్యనాయుడు గృహంలో డాక్టరు కె. సచ్చిదానందమూర్తి అధ్యక్షతన జరుగుతుంది. శ్రీ ఎస్. సంజీవదేవ్ "మనోవిశ్లేషణ" గురించి ప్రసంగిస్తారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె

పాల్గొనుటకు రైల్వే నేషనల్ ఫెడరేషన్ విముఖత

విజయవాడ, సెప్టెంబరు 14— కేంద్ర ప్రభుత్వ సిబ్బంది ఈ నెల 19 వ తేదీన నిర్వహించే సమ్మెలో పాల్గొనడానికి దక్షిణ మధ్య రైల్వేకుచెందిన నాలుగు డివిజన్లలోని సిబ్బంది తమ అసమ్మతిని తెలియజేశారని ఇండియన్ రైల్వేమెన్ నేషనల్ ఫెడరేషన్ అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ ఒక ప్రకటనలో తెలియజేశారు.

నాలుగు డివిజన్లలోని సిబ్బందిని కలుసుకుని విషయాలను చర్చించామని అన్నారు. అవసర ప్రాతిపదికగా కనీస వేతనం అనేది దూరదృష్టిలేని విషయంగా అభివర్ణించి అది అవసరాలకు సరిపోదని అన్నారు.

మూడవ వేతన కమిషన్‌ను నియమించడం దాని ముఖ్యమని అది దాని సమస్యలను పరిష్కరించగలదని తమ సంఘం భావిస్తోందని అయన అన్నారు.

అసంతపురం జిల్లాకు ప్రభుత్వం సరఫరా చేసిన పాలపొడి

పనికిరాని స్థితిలో వున్నట్టు పరిషత్తు చైర్మన్ వెల్లడి

అనంతపురం, సెప్టెంబర్ 14 — జిల్లాలోని దుర్భిక్షప్రాంతాలలో పంచిపెట్టేందుకు ఉచితంగా సప్లయి అయిన 1,757 డబ్బాల పాలపొడి ఉపయోగానికి పనికిరాకుండా వున్నట్లు తెలుస్తున్నది.

వైద్యాధికారులు, ఇతరులు పాలపొడిని తనిఖీచేసి చెడిపోయినట్లుగా నిర్ణయించారని జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ టి. రామచంద్రారెడ్డి పత్రికలవారితో చెప్పారు.

ఈ పాలపొడి కలకత్తా గోడౌన్స్‌నుంచి ఇక్కడికి పంపించారు.

ఉచితంగా పంపిణీచేసే నిమిత్తం ప్రభుత్వం అనంతపురంజిల్లాకు రెండు వందల టన్నుల పాలపొడిని కేటాయించింది.

రాష్ట్రమంత్రులు జీతాలు, భత్యాల సవరణ బిలును గురించి మైసూర్ శాసనసభ 13 వ తేదీన అసంపూర్తిగా చర్చించినట్టు బెంగుళూరు వార్త.

అధికారులకు శాస్త్రజ్ఞుల సహాయ సహకారాలు

నల్లగొండ పరిషత్ సమావేశంలో రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 14—

వాతావరణపు అవకతవకల వలన ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించడానికి శాస్త్రీయ పరిజ్ఞానంతో సాంకేతిక విజ్ఞులు అధికారులకు బాసటగా వుండాలని సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ వి. బి. రాజు మొన్న నల్లగొండ జిల్లాపరిషత్ సభ్యుల సమావేశంలో అన్నారు

ఈ నెల మొదటి వారంలో కురిసిన వర్షాల దృష్ట్యా విత్తనాలు రైతులకు సత్వరావసరమని ఆయన పేర్కొన్నారు.

చెరువులు, చిన్న మడుగులలో నీరు వున్నా కావలసినంత మాత్రం ఏర్పడలేదని. నీరు లభించగలదన్న హామీ లేనందువల్లవారి విత్తనాలు నాటే అవకాశం ఆగుపించడంలేదని ఆయన వివరించారు.

సహాయక చర్యలను ప్రస్తావిస్తూ, ఏ తాత్కాలిక చర్యఅయినా శాశ్వత సహాయక చర్యలకు సరిపోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

కలెక్టరు శ్రీ చంద్రమౌళిరెడ్డి ప్రసంగిస్తూ, ఇంతవరకు సహాయంగా 45లక్షలు మంజూరు అయిందని, 508 చౌక ధరల దుకాణాలు తెరువబడినాయని తెలియజేశారు.

సహాయక చర్యలను కలెక్టర్ మంత్రికి వివరించి చెప్పారు.

జిల్లాకు సహాయక చర్యలకై కోటియాభై లక్షలు కావలసిన స్తుందని ప్రభుత్వానికి వివేదిక పంపామని కలెక్టర్ శ్రీ రెడ్డి మంత్రికి తెలియజెప్పారు.

జిల్లాలోని దుర్భిక్ష పరిస్థితులను పరిషత్ అధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డి వివరించి చెప్పారు.

ఈ సమావేశానికి కేంద్ర న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ యూనస్ సలీం కూడా హాజరైనారు.

తొలుత జిల్లాపరిషత్ కోదాడు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ కె. జితేందర్ రెడ్డిని నల్లగొండ జిల్లా సెలెక్షన్ కమిటీకి పద్నుగిగా ఎన్నుకున్నది.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొని శ్రీ కామరాజ్ 13 వ తేదీన ఢిల్లీ నుంచి మద్రాసు తిరిగి వచ్చారు.

ఖరీఫ్ కాలంలో రెండు పంటలు

చిత్తూరు జిల్లాలో పథకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14—వ్యవసాయ శాఖ డైరెక్టరు ఇటీవల కడప జిల్లాలోని పెక్కు గ్రామాలలోని పరిస్థితులను పరిశీలించారు.

సామాన్యంగా ఈ ప్రాంతాలలో ఖరీఫ్ పంట కాలంలో ఒక పంటే పండిస్తారు. ఇప్పుడు వ్యవసాయశాఖ రెండు పంటలు పండించడానికి ఒక పథకాన్ని చేపట్టింది.

ఈ ప్రాంతానికి నీరు కె. సి. కాలువ నుంచి ప్రతి సంవత్సరం జూన్ 20 నుంచి మాగాణి భూములకు మాత్రమే ఫిబ్రవరి చివర వరకు లభిస్తుంది.

ఈ కాలంలో ఎక్కువ పంటకాలం పట్టే బిసిసి 1 లేక బిసిసి 2 (నెల్లూరు మొలకొలుకులు)ను పండిస్తారు.

ఎక్కువ వ్యవధిపట్టే ఈ పంటకంటె అదే కాలంలో తక్కువ వ్యవధిపట్టే రెండు పంటలు సాగు చేయడానికి వ్యవసాయ శాఖ సంకల్పించింది.

ఎడిటి 27, ఐఆర్ 8 రకాలను ఉపయోగిస్తారు, ఈ ప్రయోగంలో ఎడిటి 27 నారు మళ్ళు పోసి నీళ్ళు రాగానే జులై 15 నాటికి నాట్లు వేస్తారు. ఇది అక్టోబరు మొదటి వారానికే కోతకు వస్తుంది. రెండవ పంట – ఐ. ఆర్. 8 అక్టోబరు మూడవ వారంలో వేస్తే ఫిబ్రవరి చివరి వారానికి కోతకు వస్తుంది.

ఈ ప్రయోగాలు 1966-67 లో రెండు వందల ఎకరాలలో జయప్రదంగా నిర్వహించబడినాయి. ఈ సంవత్సరం రెండు వేల నాలుగువందల ఎకరాలలో ఈ పద్ధతినే ఉపయోగిస్తున్నది.

రైతులకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకమందులు మొదలైనవాటిని కొనేందుకు ఎకరానికి మూడు వందలు చొప్పున స్వల్పకాలిక పంట ఋణాలను ప్రభుత్వం జిల్లా కేంద్ర సహకార బ్యాంకిద్వారా ఇస్తున్నది. ఇంతవరకు 78 వేల రూపాయల వరకు అప్పులు ఇచ్చింది. 11 వందల మంది రైతులకు అప్పులు లభించాయి.

ఈ రెండు పంటల పద్ధతి వలన ఎకరానికి 20 బస్తాలు మొదటి పంటలోను 30 బస్తాలు రెండవ పంటలోను దిగుబడి వుంటుంది.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబర్ 14—

వెండి 1 కిలోగ్రాము	590.00
10 గ్రాములు	6.00

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	380.00
పాలకొల్లులో	330.00
అమలాపురంలో	300.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 14—

శ్రీ కె. జయప్రకాష్ రావ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్ : నెం. (43989)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	90.00 105.00
దప్పి జొన్నలు	85.00 95.00
పచ్చ జొన్నలు	90.00 93.00
పసుపు	450.00 500.00
కందులు	126.00 127.00
ఎర్ర కందులు	122 00 123.00
పెసలు	119.00 120.00
మినుములు	133.0 134.00
శనగలు	98.00 103.00
ఉలవలు (నల్లవి)	103.50 104.00
బెల్లం	155.00 200.00
తైదులు	— —
మొక్క జొన్నలు	75.00 80.00
మిరపకాయలు	180.00 260.00
చింతపండు	150.00 210.00
ఉల్లిగడ్డలు	66.00 88.50
గోధుమలు (షర్బతి)	130.00 135.00
మక్క గోధుమలు	— —
కుసుమలు	95.00 100.00
నువ్వులు	195.00 210.00
ఇలాతిపలుకులు (పెద్దవి)	195.00 200.00
ఆముదాలు	116.75 117.50

వ్రత్తి గింజలు	6500 180.00
పెద్ద కందిపప్పు	178.00 180.00
చిన్న కందిపప్పు	168 00 170.00
మినప్పప్పు	180.00 181.00
పెసరపప్పు	162.00 165.00
శనగపప్పు	120.00 122.00
పిరిశనగ పప్పు	140.00 145.00
ధనియాలు	105.00 135.00
ఇలాతికాయ	80.00 90.00

ధాన్యం (కొత్తవి)

అక్కుల్లు	51.50
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్కుల్లు	108.00
నెంబర్లు	120.00

అపరాలు

కందులు	120.00
మినుములు	138.00
పెసలు	116.00
శనగలు	102.00
వేడుశనగ నూనె	398.80





Printed and Published by K. L. N. Prasad at Andhra Printesr Ltd., Vijayawada-2. Editor : Narla Venkateswara Rao.